

ఆంధ్రసచిత్రవారపత్రిక




దీప సాగరం
ఒక దీపం వెలిగింది
వేల వేల రైతుల గాదెల్లో
ధాన్యలక్ష్మి నిండింది
నాగార్జున సాగర్ కింద 10 లక్షల ఎకరాలు సాగవుతున్నాయి.
ADVT


25622

మీరు, మీ జీవితంలో బాధ్యతలు లేక, సంతోషముగా గడపవలసిన కాలాన్ని, మొటిమలు, మచ్చల మందు కొరకు వెదకుతూ గడిపి వేస్తారా....లేక వాటిని తక్షణం వదిలించుకుంటారా?



రక్త దోషాంతక్,

మొటిమలు, మచ్చలకు మూలకారణములను తొలగించే సాటిలేని లోపలికి తీసుకునే మందు



మైన, ఆరోగ్యమైన రక్తము మీకు అయిన, దోషములేని, తెల్లటి శరీరపు కాంతిని ఇస్తుంది. ఇందుకు విరుద్ధంగా, కలుషిత రక్తమువలన మొటిమలు, మచ్చలు కలుగుతాయి.

కలుషిత రక్తమునకు కారణములు ఏమిటి?

1. విష పదార్థములు : మీ పొట్ట సరిగా లేకపోతే, హాని చేసే విష పదార్థములు రక్తములోనికి పంపబడతాయి, ఫలితము : కలుషిత రక్తము.

రక్త దోషాంతక్, మీ పొట్టను శుభ్రము చేసి, విష పదార్థములను నాశనము చేసి, మీ రక్తమును స్వచ్ఛముగా ఉంచి అనేక రకాల మూలికల సారములను కలిగి ఉంటుంది.

2. ఎక్కువ పైత్యరసము : మీ లివర్ సరిగా పని చేస్తూండకపోతే, మీ రక్త ప్రసరణ ఎక్కువ ఎసిడిక్ పరిపరా, పనికిరాని పైత్యరసములను పొందుతుంది. ఫలితము : కలుషిత రక్తము.

రక్త దోషాంతక్, మీ లివర్‌ను శుభ్రము చేసి, మీ రక్తమును స్వచ్ఛముగా ఉంచుతుంది.

3. ప్రాణవాయువు కొరత : ప్రాణవాయువు మీ ఊపిరి తిత్తులలోని రక్తమును శుభ్రపరుస్తుంది. ఊపిరి తిత్తులు సరిగా లేకపోతే, తగినంత ప్రాణవాయువు ఉండదు. ఫలితము : కలుషిత రక్తము.

రక్త దోషాంతక్ ఊపిరి తిత్తులపైన పనిచేస్తుంది. దీనివల్ల, మీ శరీరములో శుభ్రమైన రక్తము ప్రసరిస్తూంటుంది.

రక్త దోషాంతక్ మాత్రమే, మొటిమలను, మచ్చలను నాశనము చేయటానికి లోపలనే 3 విధములుగా పని చేస్తుందిమరియు మీ ముఖమునకు ఆరోగ్యమైన, అందమైన వెలుగును ఇస్తుంది.

రక్త దోషాంతక్‌ను ఒక 20 రోజులు మాత్రమే ఉపయోగించి, మీ మొటిమలు, మచ్చలపైన కలిగే అసాధారణమైన అభివృద్ధిని గమనించండి.

"మచ్చలు, మొటిమలు, నా జీవితంలో బాధ్యతలు లేక ఎంతో సంతోషముగా గడపవలసిన కాలాన్ని ఒక పీడకలగా మార్చాయి" అని బెడ్‌ఫోర్డ్‌షైర్, ఇంగ్లండుకు చెందిన శ్రీమతి క్రిస్ పటేల్ చెప్తున్నారు.



"దాదాపు అవసరమయ్యే వస్తువుల నన్నిటినీ ప్రయత్నించాను...లోషన్లు, క్రీములు, సబ్బులు, పాలు మొ॥గునవి కాని ఏదీ పనిచేయలేదు. వివాహము అయి భారతదేశం వచ్చేక, తెలిసిన వారొకరు రక్త దోషాంతక్ ప్రయత్నించమని సలహా ఇచ్చేరు. నాకు ఈ ఓరియంటల్ పద్ధతులలో ఏ మాత్రమూ నమ్మకము లేదు. కానీ ఎందుకు ప్రయత్నించకూడదని అనుకున్నాను. ఇప్పుడు నా ముఖమునకు ఏమైందీ మీరే చూడండి. గత 6 నెలలుగా ఒక్క మొటిమ కూడా లేదు".

అఫాలి ఫార్మాసెటికల్స్ లిమిటెడ్

రక్త దోషాంతక్

ఆప్తే గ్రూపువారి ఎంటర్‌ప్రైజ్
స్టేషన్ రోడ్, అహమద్‌నగర్



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
…గేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 3–1–'75
ఆనందనామ సం. మార్గశిరమాస శు. షష్ఠి
సంపుటము : 68 సంచిక : 16
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
★
సంవత్సర చందా – రు. 31–20 పై.
అరుమాసాల చందా – రు. 15–60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు
ఆం పత్రిక కార్యాలయము
… నగరం, విజయవాడ-520003.

…నుక్రమణిక

పైవారమే
రానిక సఖీ నీకోసం...

భవబంధాలు

చెళ్లూరి సీతారామేశ్వర రావు

మనోరమ పెళ్లి నుంచి రాగానే బట్టలు సర్దుకోసాగింది. హడావిడిగా వాచీ చూసుకున్నది. ఏడుంపావు అయింది. 'ఫర్వాలేదు, బండి అందుతుందని' సమాధానం చెప్పుకున్నది. ఇంతలో మాధవి లోపలికి వచ్చింది.

"ఆడపడుచు అలకపానుపు ఎక్కిందేమిటి? వెంటనే ప్రయాణ మవుతోంది."

"మరే వదినగారి మీద వచ్చింది."

"ప్రత్యర్థులం. రావడం సహజమే."

మనోరమ సూట్‌కేస్ సర్ది ప్రక్కనున్న స్టూలుమీద పెట్టింది. వదినగార్ని నవ్వుతూ చూస్తూ! "మరో పావుగంట టైం యిచ్చాను. నీ యిష్ట మొచ్చినట్లు పోట్లాడు. నాకేం అభ్యంతరం లేదు." సవాల్ చేసింది.

మాధవి దగ్గరకి వచ్చి గంభీర స్వరంతో అడిగింది. "ప్రయాణం నిజమే నన్నమాట?"

"ఏమిటి పిచ్చి ప్రశ్న వదినా. బట్టలు సర్దుకున్నా నీ సంశయం తీరలేదు మాట ...

"అదికాదు మనో. రాక రాక వచ్చా[illegible] మంగళ పెళ్లి సందర్భంగా. రె[illegible] రోజ[illegible] అక్కడే వున్నావ్. మాతో గడిపి[illegible]? నిష్ఠురంగా అడిగింది మాధవి.

మనోరమ వ[illegible] [illegible]రి చేతులు [illegible] [illegible], ప్రతివ[illegible] స్వ[illegible] [illegible] [illegible]డం


సెవు: [illegible]రి వా[illegible] [illegible] ప్రో[illegible] వస్తాను. [illegible] నీ పని పడ్తాను. వదిలెయ్. [illegible]న్నది.

"నీ మాటలు నమ్మాల్సిందే. ఎప్పుడూ 'హాస్పటల్' అంటూ కదిలిరావు. ఉత్తరాలు రాయడానికైనా నీకు తీరికుండదు."

మాధవి ఆమె ప్రయాణానికి ఏమీ సుముఖంగాలేదు. ఎట్లైనా ప్రయాణ లేకుండ గుర్తించిందీ విషయం మనోరమ. మాధవి మనస్సుని నొప్పించేలా మూర్ఖ పద్ధతి ఆమె అవలంబించ దలుచుకోలేదు. ఇంతలో మెరపులాంటి ఆలోచన వచ్చింది. ఫర్వాలేదు, వదిన నమ్మేస్తుంది అనుకుంది.

"అదికాదు వదినా. ఈ పెళ్లికే రాక పోదును. మంగళ పెళ్లిగాంలు కురిపించింది. ప్రెస్నన్సీ కేసులను నర్సులకి, కాంపౌండర్లకి

ప్రారంభం!



వదిలేసి వచ్చాను. ఈ సరికే వాళ్లు నా కోసం చూస్తూ వుంటారు. నీ దగ్గర గడపలేక పోయినందుకు నాకూ బాధగానే వుందనుకో. కాని ఏంచేస్తాం చెప్పు.'' తగ్గు స్వరంతో సీరియస్‌గా అన్నది.

''ఏమమ్మా డాక్టరుగారూ...మీ వూర్లో నీ దొక్కటే హాస్పిటలా? ఇంకెవరూ డాక్టర్లు లేరా ?'' ఎదురు ప్రశ్నించింది.

''ఎందుకులేరు? ఇంటికో ఆర్. ఎం. పీ వున్నాడు. వీధికో యం బి బి. యస్సు న్నాడు. రోగులు కోసం చూ సే వా ళ్లూ వున్నారు. రద్దీవల్ల రోగుల్ని చూడలేని డాక్టర్లు వున్నారు.''

''అయితే యింకేం, నీ అర్జంటు కేసులు ఎవరో ఒకరు చూస్తార్లే. రేపు మార్నింగ్ బయలుదేరి వెళ్లిపోదువుగాని ... ప్లీజ్.''

''అదికాదు వదినా. తాతయ్య ఈ పాటికే కంగారుపడుతూ వుంటాడు. బయలుదేరి వచ్చేస్తాడేమో కూడ.''

మనోరమకి వెళ్లిపోదామనివుంది. మాధ వికి వుంచెయ్యాలని వుంది. ఎవరి వాదనలు వారికున్నాయి. ఒకరికొకరు లొంగడంలేదు. సమస్య పరిష్కరింపబడేదెలా. ఆ ప్రయత్నం తనకి చేతకాక మాధవి భర్త దగ్గరకి వెళ్లింది.

కృష్ణమూర్తి సిగరెట్ కాలుస్తూ న్యూస్ పేపరు చూస్తున్నాడు. కుర్చీదగ్గర శ్రీను ఆడుకుంటున్నాడు.

''మీ చెల్లెలు ప్రయాణం అవుతోంది ?''

అతడు పేపరులోంచి తల ఎత్తలేదు. ''ఎక్కడికీ ?''

భ వ బం ధా లు

''మీవూరు.''

''వెళ్లనీ''

మాధవికి ఉక్రోషం ముంచుకొచ్చింది. పేపరు లాగేస్తూ, ''నేను చెబితే వినడం లేదు. ఆ పేపరు తర్వాత చదువుదురుగాని లెండి. మీరయినా చెప్పండి'' అంది.

కృష్ణమూర్తికి అప్పటికి అర్థమయింది. కుర్చీలోంచి లేస్తూ, ''మనో పెళ్లినుంచి రానీ చెప్తాను'' అన్నాడు.

''మీ పరధ్యాన్నంమీదే. మనోరమ రావడం, బట్టలు సర్దడం, అన్నీ అయ్యాయి. ఆ పేపరులోపడితే మీకేదీ గుర్తుండదు.'' పిల్లాడ్ని ఎత్తుకుంటూ భర్తని ఎత్తిపొడి చింది.

మనోరమ గుమ్మందగ్గరికి అప్పుడే వచ్చింది.

''వదినగారు సిఫార్సుకి బయలుదేరారన్న మాట.'' కవ్విస్తూ అడిగింది. కోపంలో మాధవిని చూడటం ఆమెకి భలే యిష్టం.

''ఇది రికమండేషన్ల కాలంకదూ! మరి!''

కృష్ణమూ[illegible] రంగంలోకి వచ్చాడు. ''అమ్మా [illegible] నట్లు మీ [illegible] చెప్పి [illegible] రద్దుచేస్తున్నా [illegible] కార [illegible]

''ఎలాగన్నాం [illegible] క్లయింట్లబాధ [illegible] కాస్త నవ్వు [illegible] కోసం కాచ [illegible] ఇప్పు [illegible] లేటయిపోయి [illegible]

రోషంగా అన్నది మాధవి. ''ఉద్యోగాలు మీ అన్నా చెల్లెల్లే చేస్తున్నారు మహా ఆ బాధలు నాలాంటివానికేం తెలుస్తాయ్?''

మనోరమ పకపకా నవ్వింది. ''వేశావ్ బాణం''.

మాధవి జవాబియ్యలేదు.

ఖరారుగా అన్నాడు కృష్ణమూర్తి. ''మనో... మీ వదినకి బాగా కోపం వచ్చే సింది. ఇప్పుడు నువ్వు వెళితివా నా భరతం పడుతుంది. రేపు పదిగంటల బండికి వెళ్లి పోదువుగానిలే. హాయిగా రెస్టు తీసుకో. ఈ రెండు రోజులు పెళ్లంటూ ఒకటే హయి రాను పడ్డావ్.''

''సరే'' అనక తప్పలేదు మనోరమకి!

మాధవి ముఖం వికసించింది. కొడుకుని ముద్దాడుతూ ''ఏరా శ్రీనూ... అత్తయ్య వుంటానంటోంది. ఉండమందామా ? వద్దా ?'' అనడిగింది.

''ఎదురుతిరిగింది మాట'' శ్రీను గాడ్ని లాక్కుంది మనోరమ.

[illegible] కేసు కోర్టుకి రాకుండ అవదుకదా!'' [illegible] కుని కృష్ణమూర్తి కుర్చీలో [illegible]

[illegible] కపోతే మీ లాగుర్లకి పనేం [illegible]?''

[illegible]

''నామతిమండా!'' మాధవి వంటిట్లోకి

3-1-1975 శుక్రవారం మొదలు 9-1-1975 గురువారం వరకు

వారఫలాలు

మేషం:— వృత్తిలో సాటివారి పోటీ పెరుగు తుంది. ఆడంబరంకోసం వ్యయంచేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచ యాలు ఏర్పడతాయి. వారం ఆఖరులో మీ ప్రయ త్నాలకు ఆటంకాలు రాగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెర వేరతాయి.

వృషభం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహ సిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహా రాల్లో శ్రమకలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

మిథునం:— [illegible] కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో ఇత రుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. స్త్రీలకు—బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోద కాల క్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం:— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటలు తగవు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. భవిష్యత్తులో లాభించగల వ్యవ హారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతో షాలు లభిస్తాయి.

సింహం:— రావలసిన డబ్బు అందుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహా రాల్లోను ఫలితం సామాన్యంగా వుంటుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలను వింటారు.

కన్య :— మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ముఖ్య మైన వ్యక్తులను కల్సుకుంటారు. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. అధికారులవలన జరగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—

పరుగులు తీసింది.

మనోరమ శ్రీనుని ముద్దులాడుతూ కూర్చుంది.

"చెల్లాయ్...బట్టలు వేసుకో... హాయిగా ఎలాగయిన పోదాం." అంటూ క్రానికల్ అందుకుని, "రవీంద్రభారతిలో క్లాసికల్ డాన్సు వుంది. వై. యం. సి. ఏ లో ..." చెబుతున్నాడు.

"వద్దన్నయ్యా. హాయిగా డాబా మీద కూర్చుని కబుర్లు చెప్పుకుందాం. నాకు ఎక్కడికీ తిరిగే ఓపికలేదు."

ఇంతలో మాధవి టీలు తీసుకువచ్చి అన్నా చెల్లెళ్ళ కిచ్చింది. "ముందర టీ తీసుకో అల్లుడ్ని తర్వాత ముద్దాడుదువుగానిలే !"

"మరినీకు ..."

"చెల్లాయ్...తను తాగే మనకి తెస్తుంది. తీసుకో."

"ఆ చమత్కారం వుందిమాట."

మాధవి భర్తని అడిగింది. "మనోని కొత్త ఎటయినా తీసుకువెళ్లండి. ఇంతట్లో నేను వంట పూర్తి చేస్తాను."

"రానన్నది." కృష్ణమూర్తి జవాబి[illegible]ను.

మనోరమ స్నానంచేసి,మి[illegible]చు[illegible] బొట్టు పెట్టుకుంటోంది. మ[illegible] ప్రయత్నం లో వుంది. ఏదో అ[illegible]డికి వచ్చిం[illegible]

"[illegible]ఏవమ్మా [illegible]

"ఇప్ప[illegible]

అంటు [illegible] తీసి[illegible]

"అదికాదులేవమ్మా ... తెలియనట్లు నాటకం."

కృష్ణమూర్తి కొడుకుని ఎత్తుకువచ్చాడు. "ఏమిటి మళ్లా పోట్లాటలో వున్నారు. కోర్టు వారు జోక్యం కలిగించుకోవాలా ?"

"వద్దులెండి—అయినా మీ చెల్లెలు ఎంత నంగనాచో చూశారా, పెళ్లెప్పుడమ్మా? అంటే వగలు పోతున్నది." మనోరమపై ఫిర్యాదు చేసింది.

"మా మనూ పెళ్లంటే మాటలా ?... ఎన్ని చూడాలి ... అందం, డబ్బు, తెలివి, మంచితనం, చదువు, అంతస్థు అన్నీ వుండాలి. అందుకే తాతయ్యా, నేను తెగ వెతుకుతున్నాం."

"మీరలాగే వెతుకుతూ వుండండి, ఎప్పుడోరోజున మా తమ్ముడ్ని ఈవిడే బయట పెడుతుంది" మాధవి వంటింట్లోకి వెళ్లి పోయింది.

కృష్ణమూర్తి వీధిలోకి వెళ్లడానికి ఉద్యుక్తుడవుతూ, "చెల్లాయ్ ... పదినిముషాల్లో వచ్చేస్తాను నేను. ఒక ఫ్రెండును కల్సుకోవాలి." అని చెప్పాడు.

మాధవి వంటింటిలో నుంచి కేక వేసింది. "పేకాటకేనా[illegible]రి సామీ !"

"నీ దెప[illegible] శ్లా[illegible]

[illegible] నో[illegible]ను [illegible] ఎక్లి తీసుకుని [illegible]వమ్మా వదినా... [illegible]. ఆనక నేపం [illegible]త్రాల [illegible]ంది. "నువ్వు వంట చెయ్యడమా ... బాగుంది. వెళ్లి తాతయ్యగారితో వదిన వంట చేయించిందని దండోరా వెయ్యగలవు."

మాధవి ఆ యింటి కోడలు అయిన రోజునే మనోరమ స్థానమేమిటో గుర్తించింది. తాతయ్య కేశవయ్య సంరక్షణలో, అన్నగారి నీడలో ముద్దుగా పెరిగే ముద్దు మనోరమ. తండ్రి లేని లోటు అన్న, తాతయ్య తీరుస్తున్న, తల్లి లేని లోటు మాధవి తీర్చగలిగింది. ఒక విధంగా చెప్పాలంటే వారిరువురి కంటే మాధవే అమితంగా అనురాగాన్ని కురిపించింది.

కేశవయ్య తృప్తిగా నిట్టూర్చాడు. మాధవి రాకతో ఎన్నో సమస్యలు బయలుదేరతాయని, మనోరమకి అన్యాయాలు జరుగుతాయని అతడు తలపోశాడు. కాని మంచి స్నేహితుల్లా యిద్దరూ కల్సిపోయారు. అక్కా, చెల్లెళ్లలో అయినా మద మాత్సర్యాలు వుంటాయేమో కాని, వారిలో మాత్రం లేశమయినా లేవు. జీవిత విధానాలవల్ల ఎడ ఎడంగా వుంటున్నా, ఎప్పుడూ కల్సే ఒకేచోట వుండాలన్న తాపత్రయం వారికుంది. ఆ స్నేహభావం వారిలో వుంది.

వదిన వచ్చినప్పట్నుంచి, మనో[illegible]లన్నీ మాధవి ద్వారానే తీరేవి. మెడిసన్ చ[illegible]తానని మనోరమ అన్నప్పుడు కేశవయ్య ఒప్పుకోలేదు. హాయిగా పెళ్లిచేసి పంపెయ్యా[illegible]లని ఆయన ఉద్దేశ్యం. కృష్ణమూర్తి కూ[illegible] 'అంత పెద్ద కోర్సు నువ్వు చదవలేవమ్మా' అంటూ అభ్యంతరం పెట్టాడు. మనోరమ బిక్కముఖం వేసింది. మాధవి రంగంలోకి

ఫలం

మహేష్

ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

తుల :— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

వృశ్చికం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం [illegible]కలుగుత[illegible] [illegible]క వ్యవహారాల్లో [illegible]రాగలదు. వారం [illegible] మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. [illegible]లకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు —అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. పాటివారిలో గౌరవం బాగుంటుంది.

మకరం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు. ప్రయాణాలు అనుకూలంగా వుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకుంటారు.

కుంభం :— మీ కార్యక్రమాల్లో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం :— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో శ్రమకలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా వుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వచ్చి కేశవయ్యని, భర్తని ఒప్పించింది. ఇద్దరి పట్టుదలవల్ల వాళ్ళు కాదనలేక పోయారు.

"నేను డాక్టర్నయానంటే నువ్వే కారణం వదినా!"

మనోరమకి వదినమీద అపారమైన కృతజ్ఞత వుంది. అందుకే క్లినిక్ ఓపెనింగు మాధవిచేత చేయించింది.

"అదేమిటి మనో... పెద్దవారు తాతయ్య వున్నారు. మీ అన్నయ్య వున్నారు. నేను చెయ్యడమేమిటి... బాగుండదు." మాధవి అభ్యంతరం పెట్టింది.

మనోరమ వదల్లేదు.

కేశవయ్య కూడా బలవంతం చేశాడు. మనవరాలి నిర్ణయమె అతడి నిర్ణయమూ. ఎందుకంటె కొడుకు కోడలు పోయాక, తిరిగి మాధవి రాకతోనే ఆ యింటికి వెలుగు వచ్చిందని ఆనందిస్తూంటాడు, ఇంతమంది చెబుతూంటే యింకేం చేస్తుంది?

గతాన్ని ఆలోచిస్తూ వీక్లీ తిరగవేస్తోంది మనోరమ. మాధవి చెబుతున్న కబుర్లకి పరధ్యాన్నంగా 'వూ' కొడుతోంది.

"మీ పాంచజన్యం కథకి బహుమతి ..., తెల్సా?"

"ఎందులో" విస్మయంగా అడిగింది.

"మరిందాకటి నుంచి ఏం తి...వేస్తున్నావు? ఇందులోనే వుంది. నువ్వు చూశావేమో అనుకున్నాను." మాధవి ఉల్లిపాయలు తరుగుతూ అన్నది.

పాంచజన్యం చిన్ననాటి స్నేహితుడు. హైస్కూలులో చదువుతున్నప్పుడే నాటకాలు కథలు రాసేవాడు. ఆతడి కథప్పుడు వస్తుం

భవబంధాలు

దాని మనోరమ ఆత్రంగా చూస్తూంటుంది. మాధవి చెప్పగానే విషయసూచిక చూసి, పేజీ తిరగవేసింది.

"నాకేం నచ్చలేదుస్మీ."

కోపంగా చూసింది మనోరమ. "ముందరే నువ్వు కామెంటు చెయ్యకు. నాకు ఇంప్రెషన్ ఏర్పడిపోతుంది."

మనోరమ కథ పూర్తయ్యేసరికి కృష్ణమూర్తి వచ్చేశాడు. అంతా ఏకంగా భోజనాలకి కూర్చున్నారు. నవ్వులతో, పరిహాసాలతో, వేళాకోళాలతో సుమారు గంట పట్టింది.

డాబా మీదికి చేరాకా మాధవి ప్రశ్నించింది.

"ఎలావుంది కథ?"

"ఇందాకట్నుంచి యిదే ఆలోచిస్తున్నావులా వుంది."

"దాటెయ్యకు. పాంచజన్యం ఏది రాసినా బాగుంటుందంటావ్. ఇప్పుడేమంటావ్?"

"అదే అంటాను."

"ఫేవరిటిజమ్."

"నువ్వు చెప్పన్నయ్యా!"

కృష్ణ ... ఎస్తూ చంద

...మని ...).

"ఆ క...

"మీ అన్న

లామాన్యాల్లు

ఆయనేం చె

"నువ్వు ... అన్నయ్య...

పాడవక్క...

తున్నావుగా. నీ దయవల్లే అన్ని పత్రికలు బతుకుతున్నాయి." కయ్యానికి దిగింది మనోరమ.

"తర్వాత పోట్లాడుదువుగానిలే. అసలు విషయం చెప్పు. ఆ కథ బాగుందా?"

"బాగుంది." రెట్టించింది.

"నువ్వు చెప్పాలి. జమిందారు కూతురు విశాల హృదయంతో హంతకుణ్ని పెళ్ళి చేసుకుంటుందా? ఆతణ్ని మార్చాలని చూస్తుందా? అంతా సినిమాటిక్‌గా వుంది. 'మోస్ట్ అన్నాచురల్' పేరున్నవాడు రాశాడు కనుక సరిపోయింది. ఇదే ఏ చిన్న రచయితో రాస్తే అంతా తూర్పారపడుదురు" ఆవేశంగా చెప్పుకు పోయింది.

చిన్నగా నవ్వుతూ లేచి కూర్చుంది మనోరమ. "సాహిత్యంలో వైవిధ్యం వుండాలి వదినా...మనం ఎరగనంత మాత్రాన అస్వాభావికం ఎలా అవుతుంది? మనచుట్టూ వున్న ప్రపంచాన్ని మనం ఏం చూడగల్గుతు...? అయినా మనుషులందరూ ఒకేలా ...కుండాలా? ఒకేలా ఎందుకు ఆలోచిం... తో...చింది ఆ జమీందార్ ... చేసింది. నినాదాల్లో నిజాల్ని చెప్పే ... నిర్ధారణపరచి ప్రయోగ పూర్వ ... రుజువుచేసి ...ఎంది. అ...

... భావితం ...యి ...చి కథలు కొంద... ప్రభావితం చేస్తాయి. మనం, అభిప్రాయాలకి, ఆలోచనలకి దూరంగా వున్నంత మాత్రాన, నిజం విలువలేకుండాపోదు. మార్పు సంఘం యొక్క ముఖ్య లక్షణం, కొత్తని పాత చేస్తూ, ముందుకు పోతూంటుంది సంఘం. పాంచజన్యం ఈ రోజు రాసినదే వదిమంది ఆచరిస్తే, అదే అలవాటయి కూర్చుంటుంది. పాతయిపోతుంది. ఆ రోజున నీ లాంటి వారు బాహాటంగా ఒప్పుకుంటారు. ఎట్టి వంకా చూపరు."

మాధవి సరిపెట్టుకోలేక పోయింది. మనోరమ వాదన సమంజసంగా వున్నా అందులో నిజాయితీని మాత్రం భరించలేక పోయింది మాధవి.

"ఉపన్యాసాలకి ఎన్నయినా చెప్పవచ్చు. నీకు పాంచజన్యం రాసింది వేదం కావచ్చు.



అంతా అలాగే ఆలోచించరు కదా ! పదిమం దికి విరుద్ధమైన నిజం కూడ కాలగర్భంలో కలిసిపోవల్సిందే !''

''నువ్వెలా చెప్పగలవ్ ? ఈ తరం వాళ్ళకి విహ్యాంగా కనిపించింది, ఎదుటి తరం వారికి విలువైనదిగా తోచవచ్చు. కొత్త కోసం ఎగబడేవాళ్ళు కొందరయినా వుంటారు. వాళ్ళే భవితవ్యానికి పునాదిరాళ్ళు. వారు చూపించిన ధైర్య సాహసాలే రేపటి తరానికి విజయ ధ్వజాలు.''

కృష్ణమూర్తి యిరువురి వాదనలు వింటూ, సిగరెట్లు మసి చేస్తున్నాడు. ఎవరూ ఓడిపోయినట్లు కనిపించడంలేదు. అతడికి హాయిగా కబుర్లు చెప్పకోవాలని వుంది. ఇంతలో ఎవరూ తగ్గేటట్లు గోచ రించక : ''ఆ కథ కోసం యింత పోరాటం ఎందుకే బాబూ. ఆగండి.'' యిద్దరికి చెప్పాడు.

''ఇద్దరి వాదనలు విన్నారు కదా, మీరే చెప్పండి?'' భర్త మధ్య వర్తిత్వాన్ని కోరింది.

''మళ్ళీ మా అన్నయ్యని లాగుతావె ...కు. ఏం తెలియదని వాడించావు ... మె... ఓడిపోయావని ఒప్పకో వదినా! ...న ... గేలి చేసింది.

''ఓడిపోయి... ఎవరో ... స్వ ...
...న్నానే వుం ...

ఇల...
పెడు...

'క... ... ...
రచయిత మీద అభిమానంతో ...పన్యాసం యిచ్చారు. రేపు వారం ఉత్తరాల శీర్షి... చూడు ఎంత మంది రాస్తారో — బహుమతి యివ్వడం అనుచితం అంటూ.'

''అంతా నీ లాంటి వాళ్ళే అయి వుం టారు. ఉత్తరాలు, ఉపన్యాసాలు మాట ఎలా వున్నా ఈ కథ గురించి ఆలోచించే వాళ్ళు కొందరయినా వుంటారు. జీవితంలో వైవిధ్యం కోరుకొనే వాళ్లకిది మంచి టానిక్.


అడ్వెంచర్స్ మీద యిష్టం వున్న వాళ్లకి మంచి సబ్జక్టు.'

''చూద్దాంగా.''

''అంతా నువ్వు చూస్తుండగానే జరుగు తుంది. జమీందారు కూతురు జమీందార్ని పెళ్లి చేసుకోవడం రివాజు. అందులో కిక్ ఏంలేదు. సమాజానికి హానికరమైన వ్యక్తి హంతకుడు. ఆతడి దౌష్ట్యం శిక్షలతో తగ్గదు. తన జీవితంలో చోటిచ్చి కనీసం ఒక వ్యక్తినయినా మార్చ గలిగింది. జమీం దారు కూతురు. ఆ సాహసానికి మన మెంతో మెచ్చుకోవాలి. ఎడ్వొంచురుడుగా నువ్వు ఆలో చించలేవు. కనుక నీకు చేదుగా వుంది కథ.'' ముగింపుగా అన్నది మనోరమ.

చాలరాత్రి వాదనతోను, కబుర్లతోను గడిచిపోయింది.

మర్నాడు పదిగంటలకి మనోరమ ప్రయాణమైనది. మాధవి చీర, రవిక తెప్పించింది.



బాలు ఒకళే
...ళ్ళి ఫీజు ఇచ్చి
ఫీజులో సగం

...ను వ...
...ది రివాజు—కా...

కృష్ణమూర్తి, మాధవి స్టేషనుకు వచ్చి రైలు ఎక్కించారు.

''వెళ్లగానే ఉత్తరం రాసి పడెయ్యి మనో. లేకపోతే ఆదుర్దాగా వుంటుంది.

''అలాగే వదినా. నువ్వోసారి రాకూడదూ!''

నవ్వింది మాధవి : ''మీ అన్నయ్య భోజనం ...''

సూటిగా చూసింది మందహాసం చేస్తూ. ''తప్పంతా మా వాడిమీద తోసెయ్యకు. నీకు రావాలంటే దారే దొరకదా'' అని అన్నగారి కేసి తిరిగి. ''వీలు చూసుకుని రండ్రా'' ఆహ్వానించింది.

''అలాగే నీ పెళ్లికి వస్తాం...''

రైలు కదిలింది.

* * *

''మీ పేపరు ఒకసారి యిస్తారా !''

ఎదుటి సీటులో కూర్చున్న వ్యక్తి మర్యాద పూర్వకంగా అడిగాడు. సెకండ్‌క్లాస్ కంపార్టు మెంటులో నలుగురు కంటె లేరు. అంతా ఎవరి గొడవలో వారున్నారు.

శబ్దం వచ్చిన దెస మనోరమ చూడలేదు. ఆమె హృదయం స్పందనగా వున్నది. యాంత్రికంగా పేపరు అందించింది.

శ్రీను ముద్దు మాటలు, అల్లరి, అన్నయ్య హాస్యం, వదిన చమత్కారాలు అన్నీ గుర్తుకు వస్తున్నాయి వదిన ఎప్పుడూ అంతే ... ఏదో వాదన వేసుకుంటుంది. డిఫెన్సు లేక పోయినా పట్టుదలకయినా గాలి పోజేసుకుని కలియబడుతుంది తను ఓడిపోయినా, గెలిచా నంటుంది. ఆమెతో కాలం యిట్టే గడచి పోయింది. రోజు నిముషంలా గడచిపోతుంది. సాహసించి మరో రోజు వుందామన్నా లేదు. హాస్పిటల్ కుంటు పడుతుంది. దానివల్లే తను బతాకాలని లేకపోయినా గుడ్‌విల్ పోతుంది.

రైలు ఆగి బయలుదేరింది.

''ఇదిగో మీ పేపరు.''

మనోరమ దృష్టి నిలపకుండా ... కున్నా...

''ఎక్కడిదాకా వెళుతున్నారు ?''

''... ... ...''

''మిమ్మల్నే ...''

''... ... ...''

''బెజవాడా ?''

మనోరమ ఉలిక్కిపడింది. ఎదుటి సీటులో పాతికేళ్ల యువకుడు తనకేసి నవ్వుతూ చూస్తున్నాడు మనోరమ మండి పడింది.

''ఏయ్ మిస్టర్. వేషం డాబుగానే వేశావ్. కనీసం సంస్కారం కూడ కనిపించడంలేదు నీలో. నా పర్సనల్ విషయాలు నీ కెందుకు ?''

నవ్వాడు అతడు.

''సిగ్గు లేకపోతేసరి'' అనుకుని పేపరు అడ్డు పెట్టుకుంది. ఆ యువకుడి హీనమైన ప్రవర్తనకు మనోరమకి అసహ్యం వేసింది. ''డర్టీ మాసెస్ ! మనం ఎంత ఎదిగినా ఈ వెకిలితనం మాత్రం పోలేదు.''

డోర్నకల్ వదిలేసింది రైలు. మనోరమ కిటికీలో నుంచి బయటకి చూస్తూ, క్షణ క్షణానికి వాచీ చూసుకుంటు ంది. ఆమెకీ

అరణ్య రోదనం

— 'రసరాజు'

ఓ పీడితుడా !
(వినబడలేదా ?)
ఓ తాడితుడా !
(అర్థంకాలేదా ?)
ఓ పేదవాడా !
(అమ్మయ్య !)
విను !
నేను నీమీద
బ్రహ్మాండమైన పాట రాశా !
మొన్న కవి సమ్మేళనంలో చదివా !
సాటికవులు సెబాసని
నన్ను కావిలించుకొని
కనకాభిషేకం చేశారు !
బిరుదుగూడ యిచ్చారు !
ఆ సభకు నువ్వురాలా !
ఆహ్వానం పంపుదామనుకున్నా !

నీ అడ్రసు దొరకలా !
నిన్ను నే నెప్పుడూ చూడలా !
కాని నీ బాధలు నాకు తెలుసు !
నేను రాసేది నీకోసమే
నీ పేదరికం వూహించి
నా మనసు కరిగి
గుండెలు పగిలి—అబ్బ!
ఆవేదన చల్లారడానికి
ఏర్ కండిషన్డ్ గదీ —
పక్కన మదవతీ —
పాట రాయడానికి
వేడి పుట్టడానికి
ఫారిన్ విస్కీ, సిగరెట్

పిలియితే బుహారీ తందూరీ.......
—నా పాట విని
నీవు ఉత్తేజితుడవై
తిరగబడి విప్లవం
తేవాలని నా ఆశ !
విప్లవం విఫలమైతే—
వెనకడుగు వెయ్యకు !
మళ్లీ పాట రాస్తా—నిన్ను
వుత్తేజితుణ్ణి చేస్తా !
ఓ నిరక్షరాస్యుడా !
(అర్థం కాలేదా ?)
ఓ చదువు రానివాడా !
నా పాటలు అన్ని పత్రికల్లో పడవు !
పడిన పత్రికలు వెతికి చదువుకో !
కాని—ఒక్క సలహా !
నేను చేసినట్టు చెయ్యకు చెడతావ్ !
నేను చెప్పినట్టు చెయ్ ! బాగుపడతావ్ !

ప్రయాణం చాల విసుగ్గా వుంది. రైలు ఎంత వేగంగా పోతున్న ఆమెకి తృప్తి లేకుండా వుంది.

"మీ దగ్గర ఎంత డబ్బు వున్నదో చెప్తారా ?"

"వాట్‌డుయు మీన్ రోగ్" బుసలు [illegible] లేచి నిలబడింది.

ఆ యువకుడు కూడ లేచి దగ్గరకి వచ్చాడు. "మీ కోపం చాల బా[illegible]ది. ఐలైకిట్."

మనోరమ హతాశురాలైనది. "ఏయ్ మిస్టర్. అనవసరంగా గొలుసులాగే ప్రయత్నాన్ని రెచ్చగొట్టి, మిగతావారి ప్రయాణాన్ని పాడుచేయవద్దు"

"అది మీ చేతిలో వుంది. మర్యాదగా డబ్బిచ్చేస్తే యిప్పుడే వెళ్లిపోతాను."

"ఎవరు నువ్వు" విస్మయంగా ప్రశ్నించింది.

"చెప్పాలా ?"

"... ... ..."

"దొం...గ"

మనోరమ అదిరిపడింది. కంపార్టుమెంటు అంతా కలియ చూసింది. తామిద్దరు తప్ప ఎవరూ లేరూ.

అందుకే యింత సాహసం చేశాడు. ఈ కాలంలో దొంగతనాలు విచిత్రంగానూ, తమాషాగాను జరుగుతున్నాయి. దొంగ ఎవరో దొర ఎవరో కనిపెట్టడం అసాధ్యమవుతున్నది

"ఏమిటాలోచిస్తున్నారు ... ఎంతివ్వనా

భ వ బం ధా లు

అనా ?" చిలిపిగా అడిగాడు.

"అదికాదు. ఎందుకివ్వాలా అని."

"నేను దొంగను కాబట్టి. మీా క్షేమం కోసమయినా యిచ్చితీరాలి."

"అలా "

అత [illegible] వెలిగించాడు.

[illegible]నోరమ [illegible] నా "[illegible]

నన్ను అస[illegible]

తనం నా వృ[illegible]

అంకితం చేశా[illegible]

అది యిద్ద[illegible]

మాత్రం

ఏమిటో [illegible] " అన

జారిపి [illegible] ర్యాన్ని

డాంబికంగా "ఏ మిస్టర్. [illegible] తనం నా వృత్తి అని గర్వంగా చెబుతున్నావ్. సిగ్గులేదూ".

"సిగ్గు ఎందుకూ ? వైద్యం మీ వృత్తి కదా ! అలాగే"

"నేను తెల్సా" ఆశ్చర్యంగా అడిగింది. అతడ్ని పరిశీలనగా చూసింది ఏమీ జ్ఞాపకం రావడంలేదు.

"తెల్సు" కరకుగా వచ్చింది జవాబు.

"ఎలా ?"

"మంగళ పెళ్లికి నువ్వు హైద్రాబాద్ వెళ్లావ్ మనోరమా !"

ఎంతో పరిచయమున్నట్లు అతడు చెబుతూవుంటే నివ్వెరపోయింది. మనస్సంతా సంశయాస్పదమైనది. ఎవరితడు ? తనకి చూసినట్లుకూడ జ్ఞాపకంలేదు. కాని అతను మాత్రం ఎంతో పరిచయమున్నట్లు మా[illegible]డుతున్నాడు. ఏమిటి మిస్టరీ ?

చక్రవర్తి, నీకు గుర్తుండడం కష్టం [illegible]రమ

మ[illegible]లా విడిపోయాయి ఆమె ఆలోచ

చక్రవర్తి...చక్రవర[illegible]. తెరలు తెరలుగా

[illegible]లు రేగుతునా[illegible] అన్ని ధ్యా[illegible]లు

[illegible]డుతు[illegible]

[illegible]రి"

"[illegible] దయ[illegible] యిల[illegible] న్నాను."

ఛళ్ళు[illegible] కొట్టినట్లయింది. "నా... దయా"

"ఆ... నీదయే" వెటకారంగా అన్నాడు.

ఆమె గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ, "నిన్ను నీవు మరచిపోవద్దు చక్రవర్తీ. జరిగినదేమిటో నాకు బాగా తెల్సు. నన్ను మధ్యన యిరికిస్తావెందుకు ? నువ్వు ఎన్నుకున్న జీవన విధానమే నిన్ను దెబ్బతీసింది" నెమ్మదిగా అన్నది.

రైలు ముందుకు పరుగులు తీస్తోంది.

మనోరమ ఆలోచనలు వెనక్కి పరుగులు తీస్తున్నాయి.

పి. యు. సి. చదివే రోజుల్లో... ...

ఆ రోజు బాటనీ ప్రాక్టికిల్స్ లేటయింది. ముందర చేసిన స్నేహితులందరూ వెళ్లిపోయారు. చివర్న మనోరమ మిగిలింది.

లెక్చరర్‌చేత 'యస్' అనిపించుకుని, బరువుగా నిట్టూర్చింది మనోరమ. కంగారుగా పుస్తకాలు తీసుకుని, నిశ్శబ్దంగా సుదూరమైన సైన్సుబ్లాక్ దాటి బయటకి వచ్చింది.

వాచీ ఏడు చూపిస్తోంది. నల్లటి చీకటి కురుస్తోంది. కాలేజీలో అక్కడక్కడ దీపాలు నామమాత్రంగా వెల్గుతున్నాయి. మనోరమ వేగంగా నడచి కాలేజీ ఆవరణదాటి బయటకి వచ్చింది.

రోడ్డు ప్రక్కన రిక్షాలు లేవు. అయిదు దాటితే అక్కడ రిక్షాలు కనిపించవు. ఊరికి దూరంగా వుండటంవల్ల ఎవరూ రారు. మనోరమ నిరాశగా దిక్కులు చూసింది. రోడ్డు ప్రక్కనవున్న కాకాహోటల్స్, కిళ్లీ బడ్డీలు కూడ మూసివేస్తున్నారు. తాను అక్కడ నిలబడటం నిష్ప్రయోజనం. అది మరింత ఆలస్యమవడానికే తోడ్పడుతుంది తప్ప, వేరే ఉపయోగంలేదు. ఇప్పటికే తాతయ్య కంగారు పడుతూంటాడు.

మనోరమ నడక ప్రారంభించింది.

నల్లటిరాత్రి. రోడ్డు సందడిగానే వుంది. లారీలు, మోటార్లు జిగేల్‌మంటూ దూసుకు పోతున్నాయి. మునిసిపాలిటీ దీపాలు నామ మాత్రంగా వెల్గుతున్నాయి. రోడ్డువారగా బెరకుగా నడుస్తోంది.

మనోరమ కాలేజీకి రోజూ రిక్షామీదే వస్తుంది. నడవడానికి కేశవయ్య ఒప్పుకోడు.

అలవాటు లేకపోవడంవల్ల కాళ్లు నెప్పి పుడుతున్నాయి. ఎంత లేదన్నా యిల్లు యింకా మైలున్నరలో వుంది. ఎప్పటికీ తరగని రోడ్డుని, తన నిస్సహాయతను తిట్టుకుంది.

"వెధవరోజు ఒక్క రిక్షా దొరకడంలేదు" మనోరమ కసిగా మూల్గింది. రిక్షా కనపడితే పది రూపాయిలయినా పడేసేలా వుంది.

గాంధీ సెంటరు చేరుకోగానే బలంగా నిట్టూర్చింది. ఫర్వాలేదు. ఇంక అరమైలు కష్టపడితే ఇల్లు చేరుకుంటుంది తను. వదిన ఈపాటికే గేటుదగ్గర తనకోసం తాతయ్యకి తెలియకుండా పచార్లు చేస్తూంటుంది.

తాతయ్యకి తెలిస్తే ఏమైనా వుందా? అయినా వదిన ఎన్ని అబద్ధాలు చెప్పినా తాతయ్య అడగక మానడు. మనోరమ ఆలోచిస్తూ వేగంగా నడుస్తోంది. ఆమె కళ్లఎదుట కన పడేది రోడ్డు పొడుగు ఒక్కటే.

"మ...నో"

వెనకాలనుంచి పిలుపు వినిపించింది. మనోరమ బెదురుతూ చూసింది. తన వెనక ఎవరో వున్నారు. రోడ్డు చీకటిగా వుండటంవల్ల స్పష్టంగా తెలియలేదు. ఆమె మనస్సులో ఏదో కంపరం బయలుదేరింది.

"మ...నో"మళ్లీ వినిపించింది.


మనోరమ వేగాన్ని తగ్గించి, క్షీణించి పోయిన స్వరంతో ప్రశ్నించింది "ఎవరు ?" వెనకనుంచి సమాధానం రాలేదు. సన్నటినవ్వు వచ్చింది.

మనోరమ వెనక్కి చూసింది.

"నేనే మనోరమా" ఓ యువకుడుదగ్గరకి వచ్చాడు.

(ఇంకా వుంది)

జీవితంలో ఆనందాన్ని ... కలిగించే అనేక మధుర క్షణాలుంటాయి



తలనొప్పి మూలం..
ము ఆనందాన్ని
పాడుచేసుకోవద్దు

2 ఆస్ప్రో
తీసుకోండి
మైక్రోఫైన్డ్ ఆస్ప్రో నొప్పిని
అతిశీఘ్రంగా తొలగించును

ASPRO
Nicholas

A.G.62.TL


"బొయ్"మని ఒక్కసారిగా వెనక నుంచి కారు హారన్ వినబడటంతో ప్రక్కకి దూకబోయిన అనూరాధ అటునుండి లారీ రావడం చూసి, ఆ ప్రయత్నం ఆఖరి క్షణంలో విరమించుకుని వెనక్కి అడుగువేయడంతో... అప్రయత్నంగా బ్రేక్ వేశాడు, శేఖర్. కానీ, అప్పటికే క్షణం ఆలస్యం అయింది.

తూలిపడిన అనూరాధ లేచి సర్దుకునే లోపునే డోర్ తీసుకుని క్రిందికి దిగి అర్జంటుగా ఆమె దగ్గరకు చేరాడు శేఖర్.

"ఐయామ్ సారీ... ఏమైనా దెబ్బ తగిలిందా ?" అని అడుగుతున్న శేఖర్ వేపు కోపంగా చూడబోయింది. పచ్చటి శరీరం... నుదుటిమీదకి పడిన జుట్టు... ఆరడుగుల ఎత్తు...బలమైన వక్షస్థలం... పొడవైన బాహువులు...వగైరా ధీరోదాత్త తెలుగు సినిమా నవల హీరో లక్షణాలన్నీ మరో పేజీ న్నర రాయగల్గినంత పుష్కలంగా వున్న అతని కళ్లల్లో, తనపట్ల కనబడుతున్న ఆదుర్దాని చూడగానే, అప్పటివరకు అతనిమీద వున్న కోపం మాయమైంది.

నెమ్మదిగా కళ్ళెత్తి అతని వైపు చూడబోయింది. తదేకదృష్టిగా తనవేపేచూస్తున్న అతని విశాలమైన కళ్లు చూడగానే, ఆమె కళ్లల్లో అప్రయత్నంగా సిగ్గు చోటు చేసుకుంది...(ఈ విధంగా 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' ఘట్టాన్ని పాఠకులు తమ ఊహకందినంత నిడివిలో ఇక్కడ వూహించుకోవచ్చు)

* * *



గమనిక : నేడు దేశంలో ఎక్కడ చూసినా బర్నింగ్ ప్రాబ్లమ్‌గా తయారైన న్యూస్ ప్రింట్ కొరతని దృష్టిలో వుంచుకుని తెలుగు నవలా సాహిత్యంలో సినీ ఇతివృత్తంతో నడిచే వో సగటు నవలని వీలైనన్ని మినహాయింపులతో వో మచ్చు కథగా కుదించడానికి ఇక్కడ నేను నా శాయశక్తులా ప్రయత్నం చేశాను. ఈ కథలో అక్కడక్కడ చేయబడిన సూచన ననుసరిస్తే పాఠకులు తమకు కావల్సినంత పెద్ద నవలని చదివిన అనుభవాన్ని సులభంగా పొందవచ్చు!

"హల్లో" అన్న పలకరింపుతో ప్రక్కకి తిరిగి చూసింది అనూరాధ "మనం మళ్లీ ఇంత తొందర్లో కలుసుకుంటాం అనుకోలేదు" అన్నాడు శేఖర్ బ్లూ టెర్లిన్ షర్ట్‌ని స్కై కలర్ పేంట్‌లో టక్ చేశాడు. అతను దగ్గరికి రాగానే వింతైన పరిమళం ఆమెను చుట్టుముట్టింది ... (అలా మరో పేజీన్నర రమ్యమైన వాతావరణం వారిద్దరి మధ్య ఆవరించింది.)

"మీరిక్కడున్నారేమిటి?" అన్న పలకరింపుతో యీ లోకంలోకి వచ్చింది అనూరాధ. నవ్వుతూ దగ్గరి కొచ్చాడు శేఖర్. అతన్ని చూడగానే రాధ బుగ్గలు ఎందుకో ఎర్రబడ్డాయి.

"మీరు ప్రతిరోజూ ఇలా పార్కుకి వస్తుంటారా?" మళ్లీ తనే ప్రశ్నించాడు. అనూరాధ తల వూపింది నాజూగ్గా!

"అయితే ఇకనుంచి ప్రతిరోజూ నేను కూడా రావాలన్నమాట!" అన్నా[illegible] నవ్వుతూ. అతని ధైర్యానికి, చ[illegible] అ[illegible] పోయినా ఎందుకో కోపం రాలేదు [illegible]

"ఏమిటండీ! గంటన్నర నుం[illegible] [illegible]డుతున్నా [illegible] గొరె నా [illegible]

అనా[illegible]

"[illegible]

కదా చా[illegible]

పిలుస్తూ ఈసారి బిగ్గరగా [illegible]సింది. అతని దగ్గర కొత్తదనం పోయినట్టు అనిపించింది. ఎంతో కాలం నుంచి పరిచయమున్న ఆత్మీయుడిలా అనిపించసాగేడు. "మీ పేరు?" అడిగాడు. చెప్పింది.

"ఏం చదువుతున్నారు?"

"ఇంటర్మీడియట్" అని క్షణం ఆగి, "మీరో" అంది.

"ఎమ్మే పాసై మా నాన్నగారి ఫ్యాక్టరీ, ఎస్టేటు వ్యవహారాలన్నీ స్వయంగా చూసుకుంటున్నాను!" అన్నాడు.

"... ... ..." అడిగింది.

"... ... ..." నవ్వుతూ సమాధానం యిచ్చి "... ..." అంటూ తిరిగి ప్రశ్నించాడు "... ..." సిగ్గుపడుతూ జవాబిచ్చింది...(ఈ విధంగా లోకాన్ని మరిచి సునాయాసంగా మరో పాతిక పేజీల బాటైనా ముచ్చటించుకోగల హక్కు సగటు తెలుగు నవలలో హీరో హీరోయిన్లకు గా వారికి వుందన్న సత్యాన్ని పాఠకులు గ్రహించగలరు) అంతలోనే...

"చీకటిపడింది. మరి పోదామా?" అన్నాడు శేఖర్. అనూరాధకూడా లేచింది. "గుడ్‌బై! మళ్లీ రేపు కలుసుకుందాం! ఓకే! ప్రశ్నార్థంగా అన్నాడతను. "ఓకే! గుడ్‌బై!" నవ్వుతూ టాటా చెప్పింది అనూరాధ.

* * *

(అలా నవలలో ముప్పాతిక భాగం దాకా వారిద్దరిమధ్యా రోజులు ఆనందంగా గడిచాయి. ఇలా వుంటుండగా రెండున్నర పేజీల ఉదాత్త వాతావరణం అలుముకున్న ఓ సాయంకాలం.)

నమ్ము నమ్మకపో!

అర్జెంటైనాలో యీ మధ్య నమ్మశక్యం గాని దొంగతనం ఒకటి జరిగింది. శాన్ ఆంటోనియో నదిమీద వున్న వంతెనను దొంగలు రా[illegible] [illegible] భ[illegible] [illegible] భాగం [illegible] [illegible]లా [illegible] అమ్మేసు[illegible]

[illegible]డబుట్టావే! [illegible] పబ్లిక్ [illegible] [illegible]మె [illegible] వాడితో [illegible] టూ [illegible] పేరాలు [illegible]రు [illegible] [illegible]గారు.

[illegible]రాధ మౌనం [illegible]రించి చివరికి తన నిర్ణయాన్ని తెలిపింది. "నేనూ, శేఖర్ ప్రేమించుకున్నాం నాన్నా! శేఖర్ లేందే నేను బతకలేను...(ఇలా మరో పేజీన్నరదాకా లాగు) ...కనుక నా తుది నిర్ణయం అదే!"

"రాధా!" గర్జించారు పరంధామయ్యగారు. "మన తాహతేమిటో ఆలోచించావా?"

"నాన్నా!" గంభీరంగా అంది అనూరాధ. "శేఖర్ లేందే నేను అన్నం నీళ్లూ ముట్టను! (మళ్లీ మామూలే)... అంతే!"

"సరే! ఆ పంతం ఏమిటో నేనూ చూస్తాను!" అని విసురుగా బైటికి వెళ్లిపోయారు ఆయన.

ఇదంతా దూరం నుంచి చూస్తున్న 'చిన్నా' (ఎందుకీ చిన్నా అని అడక్కుండా పాఠకులు ఈ పాత్ర గురించి ఎనభై శాతం తెలుగు నవలల్లో అసందర్భంగా ఆర్భాటం చేస్తూ కనబడే అనవసరమైన ఏ పాత్రతోనైనా పోల్చి తమ వూహా కందినంత నిడివిలో వూహించుకోవచ్చు.) అనూరాధ దగ్గరకొచ్చి 'అక్కయ్యా! ఈ వ్యవస్థ నిఖిలా సృష్టించిందీ, ప్రేమికులనిలా విడదీస్తున్నదీ డబ్బున్నవాళ్లే! ఈ సంఘాన్ని మార్చాలంటే, సమసమాజం రావాలంటే దానికి యువతరం నడుంకట్టి ముందుకి దూకాలి...!' ఆవేశంతో (ఇలా మరో రెండు పేజీలైనా) ఏకధాటీగా అన్నాడు.

అతని ఆవేశాన్ని చూస్తుండి పోయింది రాధ. ఈ మధ్యకాలంలో చిన్నాలో వస్తున్న మార్పును గమనిస్తూనే వుంది. అతన్లో వస్తున్న యీ మార్పు ఎటుదారి తీస్తుందో అనే భయంతో క్షణకాలం తన దురదృష్ట కరమైన స్థితిని మర్చిపోయింది ఆమె!

* * *

"నన్ను మర్చిపో శేఖర్! ఈ [illegible] కనీసం వచ్చేజన్మలోనైనా నీతో సహజీవన భాగ్యం కలిగించమని ఆ దేవుణ్ని వేడుకుంటాను." అంటూ బావురుమంది అనూరాధ.

"వద్దు రాధా! అంతమాటనకు! ఈ ప్రపంచం అంతా ఒక్కటై ఎదురొచ్చినా సరే నిన్నే చేసుకుంటాను!" అంటూ ఓదార్చాడు శేఖర్.

(...ఈ తరహాలో అసలుకథని అరంగుళం కూడా నడవనీయకుండా తమ యిష్టవొచ్చినంత సంభాషణ పాఠకులు తమ వూహాశక్తితో అల్లుకోవచ్చు ఇక్కడ!)

* * *

"అమ్మా" అంటూ తల్లి ఒడిలో తల దాచుకున్నాడు ఇరవై ఆరేళ్ల శేఖర్. ఆప్యాయంగా అతని తల నిమురుతూ "ఏంకావాలిబాబూ?" అందిశారదమ్మ.

"నేను... నేను..." అంటూ ఆగాడు. అతన్ని ప్రేమతో గుండెలకి హత్తుకుంటూ "చెప్పు బాబూ! నవమాసాలు మోసి నిన్ను

(42 వ పేజీ చూడండి)

ధర్మపథం

* గృహస్థుల అచంచల భక్తి *

బులుసు వెంకటరమణయ్య

లోక సంబంధమైన బంధాలను విడిచిపెట్టి వనములు మున్నగు ఏకాంత స్థలాలలో— మనస్సునకు నిశ్చలతను కలిగించే పరిసరాలున్న చోట్ల నివసించేవారికే అచంచలమైన భక్తి కుదరడం సాధ్యమవుతుంది. కాని కుటుంబ జంబాలంలో కూరుకునిపోయిన సంసారులకు స్థిరమైన భగవద్భక్తి కుదరడం సాధ్యమా ? అని కొందరికి సందేహం కలగవచ్చును. అట్టివారికి శ్రీ రామకృష్ణ పరమహంస చక్కని ఉదాహరణతో సమాధానం ఇచ్చారు.

ఆయన చెప్పినదిది— 'నేను బాగా ఎరిగిన సమాచారం ... నా జన్మస్థలం ప్రాంతాల్లో కొందరు స్త్రీలు అటుకులు దంచి అమ్ముకుని జీవిస్తూ ఉంటారు. ఒక ఆమె అటుకుల ధాన్యం దంచుతూ ఉండగా మరొకామె రోటి ... ప్పుని ఆ రోటిలోని గింజలను ఒక చేతితో కదుపుతూ ఉంటుంది. ఒకచేతితో చంటిబిడ్డను రొమ్ముకు చేర్చుకుని పాలిస్తూ ఉంటుంది. ఈ పనులు చేస్తూ, అటుకులు కొనడానికి వచ్చినవారితో బేరమాడుతూ, వెనకటి లెక్కలను బాకీలతో వివరంగా చెప్తూ ఉంటుంది. ఇలా బహువిధాల ఆమెబుద్ధి



పనిచేస్తున్నా, తన చేతిమీద రోకలి పడి చెయ్యి నలిగిపోకుండా చూచుకుంటూనే ఉంటుంది. ఆ విషయంలో ఎంతో జాగ్రత్త పడుతుంది."

ఈ విధంగానే జనులు సంసారంలో పడి కొట్టుమిట్టాడుతున్నా ఆసక్తి ఉంటే భగవంతునిపై మనస్సును స్థిరంగా నిల్పడం సాధ్యమవుతుంది.

సంసారులకు మనస్సు స్థిరంగా ఉండదని, సన్యాసులకే స్థిరంగా ఉంటుందని నియమం లేదు. మనస్సు ప్రధానంకాని, ఆశ్రమంకాదు. సన్యాసులయినవారికి కూడా మనస్సు స్థిరంగా ఉండక పోవచ్చును. సంసారులకు అయినా మనస్సు నిర్మలమై, అది భగ ...క్తికి ... లం కావచ్చును. అది ... ని బట్టియే ఉంటుంది.

... లకు భగవంతునిపై అచంచల ...క్తి కుదరడం ... సాధ్యమే కాని

...ట్లకొలది ఆస్తి

ఉల్లాస్‌కు చెందిన వో ఆసుపత్రిలో నవంబరు 29వ తేదీన హెరాల్డ్సన్ లషాయట్టి అనే 85 ఏళ్ళాయన చనిపోయారట. ఆయన పోయాక ఆయన ఆస్తి వివరాలు సేకరిస్తే మన మాటల్లో వెయ్యా అయిదొందలకోట్ల రూపాయలుందట. ఆయన జూదంవంటి వ్యాపారాలు చాలారకాలుచేసి కాస్త వయస్సొచ్చాక వాటితోపాటు త్రాగుడూ, (పొగ) త్రాగుడూ కూడా మాని వేశాడట.

కుక్కలనమ్మి కోట్లు ఆర్జించటమా!

తాయ్‌వానీస్ రాజధానికి చెందిన వో పోస్టుమాన్ 1964 లో వోపెకినీ జాతి కుక్కతో కుక్కపిల్లలమ్మే వ్యాపారం ఆరంభించి, యీ నాటికి కోటీశ్వరుడయ్యాడట. ఈతనిపేరు చియూకాగ్‌ట. ఈతనికి 38 ఏళ్ళు. తనకింత సంపదున్నాసరే తన వృత్తి మాత్రం వదలనన్నాడట. నెలకు హీనపక్షంగా నాలుగువందల కుక్కపిల్లలనయినా అమ్ముతాడట. యూరప్‌కు, యునైటెడ్‌స్టేట్స్‌కు, తదితర దేశాలకూ కూడా ఎగుమతి చేస్తాడట.

దొంగనోట్లు, మంచి వైర్లు

ఆదాయపు పన్నులశాఖవారు జరిపిన దాడులలో హైదరాబాద్‌లో ... సంచిలో ఆరులక్ష ... వో ట్లనట. ఆ ... విలువచేసే వై... యింత నిధిగల ... వరో ... విదేశాలకుపో ... ల్లా !

డాక్టరు ... లో ... మంది డిగ్రీపుచ్చుకు ... లకెంచక్కాపోయి, అక్క స్థిరపడు తున్నారట. తమకుకావలసిన కనీసపు గుర్తింపైనా లేనందున వారంతాపోయి యునైటెడ్ స్టేట్స్‌లో స్థిరపడు తున్నారట. మనదేశంలో వో వ్యక్తిని డాక్టరు చేసే సందర్భంలో ప్రభుత్వానికి మూడుంపావులక్షలు ఖర్చుఅవుతోందట. ఏటా, ఆరువేల మంది మనదేశం నుంచి పోతున్నారనీ, యీ రకంగా పోతూంటే మన దేశంలోని మేధస్సుయింకి పోవడమేగాక, ఆర్థిక, తదితర సంపదలుకూడా యింకి పోతాయని డాక్టర్ సాషిగారన్నారట. అయ్యా యిది ప్రెయిన్డ్రైయినని డాక్టర్‌శర్మగారన్నేదా మధ్య !

పట్టాల్లేకపోతేనేం...

యస్సెసెల్సీ ప్యాసయిన 32 ఏళ్ల ఎం. సి. ఇమాన్యువల్ అనే వో మేధావి కొచ్చిన్నుంచిరవై ... మీటర్ల దూరంలో ఉన్న "పూతేక్రజ్" అనే ...టో డాక్టరుగా చెలామణి అవడమే గాక రెండు బ్రహ్మాండమైన నర్సింగ్ హోములు నడుపుతున్నాడట. ఈతన్ని మొన్న పోలీసు పిల్చుకుపోయారుదట. అంతక్రితం అరూర్ అనే వూళ్లో మరో మేధావి డాక్టర్ అనిల్ యంబీబీయ్యస్ అండ్ ఎం. డి. అనే బోర్డెట్టుకుని రెండూళ్లలో రెండు నర్సింగు హోములు నడిపి ధనార్జన చేసుకుంటుండగా పోలీసులు పట్టుకున్నారట—కోరా !

గుండెపోటుక్కారణం

గండెపోటువంటి రోగాలకు ఎక్కువగా శరీరంలో విటమిన్ 'సి' కావలసినంత లేకపోడమే కారణమనీ, ప్రతిమానవుడూ కనీసం రోజుకు అరగ్రామయినా విటమిన్ 'సి' తీసుకోవాలనీ ఇంగ్లండ్ పిండర్‌ఫీల్డ్స్ జనరల్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ కాన్‌స్టాంట్‌స్పిటిల్ ప్రకటించారట. శరీరంలో కావాల్సినంత విటమిను 'ఏ, బి, సి, డి, యి, యఫ్‌ల్లాటివి

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. ఎల్. ఆర్— కొణిదెల.

ఆంధ్రపత్రికలో శ్రీనివాస్‌గారు రాసే సినిమా ప్రసంగాలలో చాలాపొగడ్తలుంటాయి. అవి కేవలం పొగడ్తలా? నిజంగా జరిగేవా!

సినిమాకి మొదటి ప్రాణం— చివరి ప్రాణం కూడా పబ్లిసిటీయే. అర్ధ రూపాయి ఖర్చు చేశాడంటే సినిమావాడు రూపాయి పబ్లిసిటీ ఎదురు చూస్తాడు! అలాంటి రంగంలో వార్తలు సేకరించే శ్రీనివాస్‌గారి ప్రసంగాలలో పొగడ్త లేకపోతే ఆశ్చర్యపడాలిగాని ఉంటే ఎందుకు వింత ?!

వి. కె. ఉడిపి.

మన విద్యావిధానం మారదంటారా... అదే కాపీ కొట్టడం లాంటివి....

కాపీ కొట్టడం ఒక్క ఆంధ్ర విద్యార్థుల స్పెషాలిటీ కాదే! అది దేశ వ్యాప్తమైన రోగం.

కె. ఎల్. పి. బెంగుళూరు.

భగవంతుని అనుమతి లేనిదే ఏపని జరగదంటారు. మరి మన చేతులతో ఎంతటి నీచమైన పనులనైనా చేయించే ఆ భగవంతుని నమ్మి ఎలా ఆరాధించటం ?

భగవంతుడే తమచేత యిలాంటి కూడని పనులు చేయిస్తున్నాడనే పెద్ద మనుషులు—భగవంతునికే లంచాలిచ్చి పాప పరిహారం కావించుకో కలరు!

ఎస్. ఎ ఏ పెనుమూరు.

నీతికి, నిజాయితీకి యీ విశాల ప్రపంచంలో చోటు ఎక్కడుంది ?

నీ పిడికెడు హృదయంలో వుంటే—యీ విశాల ప్రపంచం అంతటా వున్నట్టే కన్పిస్తుంది.

వి. ఎమ్ కె. ఆర్. బొబ్బిలి.

నేను ఒక అమ్మాయిని ప్రే ాను. వాళ్లకు ఆ అమ్మాయి నన్ను అన్నయ్యా అని పిలిచింది. ఇప్పుడు నేే ె ి ?

ఏదో అయిపోవడం ఎందుకు—ప్రేు ంగుకుని సినిమాల్లో లాగా చెల్లమ్మా! ఓ ా కవుగిలించుకొం

వై. ఎమ్ ఎస్. ఎస్. ఆర్— శ్రీకాళహస్తి.


పరీక్షలయందు విద్యార్థులు కాపీ కొట్టకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి ?

ముందు బోధనా పద్ధతులు మార్చాలి. తరువాత పాఠ్య పుస్తకాలు మార్చాలి! మా నాన్న చదువుకున్న నాటి పుస్తకాలేనా-ఈనాటికీ అర్థంకాని బొమ్మలు— మేపులు . . . అవి చూస్తూ చూస్తూ ఎవరు చదవకలరు ? అందుకే రెండో క్లాసు పుస్తకానికి కూడా గైడ్లు రాసి డబ్బు చేసుకుంటున్నారు!

ఎస్. ఎస్. ఎస్. వీరవాసం.

నీతులు చెప్పేవాళ్లు గోతుల్లో పడుతున్నారు. కారణం ?

చెప్పే హడావిడిలో ముందుచూపు లేకుండ నడవడం — చెప్పేవాళ్లకీ చేసేవాళ్లకీ కూడా—ప్రమాదమే !



కారణం

16 శ

మన వేశ

పైగా అ లున్నారనీ, పిల్లలకు దేళ్లల వు వయస్సులో కావాల్సిన పోషక పదార్థాలు పడక పోడమే దీనికి కారణమని ఇండియన్‌కవున్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ ప్రకటించిందట. వెయ్యిమందిలో సుమారు నూటరనై మంది గుడ్డివారున్నారని కూడా ఆ రిసెర్చి అన్నదట దీన్నిబట్టి దేశంలోని జనాభాఎంతో లెక్కవెయ్యొచ్చు —అంతకింతైతే యింతకెంత !!

శరీరం వెలుపల గుండెగల శిశువు

కువైట్‌లో ఒకామెకు పుట్టిన శిశువు గుండె ఆ శిశువు శరీరం వెలుపల వుండట. ఆపిల్లాడికి ఎనిమిదోరోజట. ఆక్సిజను గదిలో పెట్టి వైద్య నిపుణులాతన్ని క్షేమంగా వుంచారట. ఆపరేషను జరిపి ఆ హృదయాన్ని శరీరంలో అదుండేస్థానంలో అమర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారట. ఈ శస్త్రచికిత్సను, శిశువును చూడడానికి ప్రపంచంలో అన్నిదేశాలలోని పెద్దడాక్టర్లనూ రమ్మని కువైట్ ఆహ్వానించిందట.

ల దొంగనోట్లు

ి సంబంధ

ట్ట ఇంత పెద్ద

న్లను యిటీవలె

19 ో రిజర్వు

00 వి నోట్లు చేరా

1973—'74 ు లక్షల దొంగ నోట్లు చేరాయట. గుడ్డింప్రూమెంట్! ఇలా దేశం దేంట్లోనో వోదాంట్లో పురోగమిస్తూంటే చాలిహ!

సినిమాహాలా, మెటర్నిటీ హోమా !

జునగడ్‌కు 150 కిలో మీటర్ల దూరంలోవున్న ఉవాలనేవూరిలో ఒహనిండుచూలాలు సినిమా చూడడానికి వెళ్ళి, హాలులోనే ప్రసవించిందట. తల్లీపిల్లా క్షేమంగా చేరయ్యారట.

బ్యాంకుల మధ్యలో లక్ష మాయం

రిజర్వుబ్యాంకు నుంచి నిజామాబాదు స్టేట్ బ్యాంకాఫ్ హైదరాబాదు తెచ్చుకున్న డబ్బులో లక్ష రూపాయల వందరూపాయల నోట్లకట్ట ఒకటి అగుపించుటలేదట. ఇది ఆరోతేదీన జరిగిందట. ఇంతకూ ఆ రూపాయల కట్ట ఎలా మటుమాయమయ్యిందో అధికారులు ఆరాలు తీస్తున్నారట. అలనాడు గుండ్రాయిలాగ "డబ్బుకట్టకు కాళ్ళు వచ్చి గునగునగున నడిచెన్. . .చెనా! ఏమో!"

ఎన్నికల్లో నిలబడతారా? అయితే ఇది చదవండి!

సరియైన సమాధానాలు :

1) ఇ 2) ఈ 3) ఈ 4) ఇ 5) ఈ
6) ఈ 7) ఆ 8) ఆ 9) అ 10) అ

సూచనలు :

అన్నీ సరైనవైతే: మీకు మంత్రయ్యే లక్షణాలున్నాయ్! బెస్టాఫ్ లక్ !!

9 సరైనవయితే : నామినేషన్ పడేయ్యండి!

8 సరైనవయితే: సరళ స్వభావులు, మీకెందుకండీ ఎలక్షన్లు ?

మిగిలిన వారికి : ఎలక్షన్ల జోలికి పోకండి, ఓటు వెయ్యడానికి తప్ప!

— వి. వి. బి

ప్రశ్నావళి

ఆర్. టి— మిర్యాలగూడ.

రాజకీయాలగూర్చి మాట్లాడితె మిరియాలు నూరుతారెందుకు?రాజకీయాలంటే మీ దృష్టిలో?

ప్లేన్‌ఫర్ గుడ్‌ఫర్ నథింగ్స్! రాజకీయాల్లోకి దిగిన వారికి—ఏదారంటైనా సరే—పైకి రావడం' అధికారంలోకి చొరపడ్డం—ఒక్కటే ధ్యేయంగా కన్పిస్తూంది. నినాదాలు జనాలకి ఖజానాలు స్వంతానికి అని వారి మోటో!

ఆర్. వి. యల్— తెనాలి.

ఇంటగెలిచి రచ్చగెలవమనిన అర్థం ఏమిటి?

'ఇంట్లో నీ మాటకి లేని విలువ—సంఘంలో రాదురా నాయినా' అని

ఎస్. ఆర్. కె-నల్లచెర్లి.

కాస్త చదవగానే ఆడవాళ్ళు గర్వంగా మాట్లాడుతారెందుకు?

అక్షరాలురాని ఎంతో మందికంటే మేం మెరుగని—ఆ గర్వం. అంతేగాని తమకే అంతా తెలుసునని కాదు.

కె. జె. ఆర్— నరసారావుపేట.

ఒక్కొక్కప్పుడు మీ జవాబులు చదువుతుంటే నాకు నవ్వువస్తుంది. యీ విశ్వ ప్రపంచంలో జరుగు తున్న విషయాలు మీకే తెలిసినట్లు మహ మేధాశక్తి కలవారైనట్టు పాఠకుల ప్రశ్నలకు గర్వాహంకారాలతో జవాబు లిస్తుంటారు. మీ కంటే గొప్పవాడెందరో వున్నారని మాత్రం మరిచి

ఎలా మర్చిపోతాను రావుగారూ మీ రున్నారుగా! !

వి. ఎల్. కె. ఖర్గపూరు.

ఏభయి ఏళ్లు పైబడ్డా ఎప్పుడూ ఆడదాన్ని చూడనట్టు అదో. చూసే మగవాళ్లని ఏమనాలి?

మాన్' బై నేచర్, యీజా ఎ హంటర్! అనుకుని వూరుకోవా దాటిన ప్రతి మగవాడూ పోకిరీ' అని వినలేదా సోదరీ?

జి. ఆర్. ఆర్— విజయవాడ.

చారిటీ షుడ్ బిగిన్ ఎట్ హోమ్ అంటూనే దానధర్మాలు చేయలేదని దెప్పుతారెందుకు?

దయాగుణం ఇంట్లోనే ప్రారంభం కావాలి గాని . . . అక్కడే ముగిసిపోకూడదు! అందుకని అలా అంటారు.

డి. జె. ఆర్— విశాఖపట్నం.

దరిద్రం ఒక శాపం. దానికి పెద్ద హోదా ఇస్తారెందుకు. దీన్ని గురించి నీతులు చెప్పేవాళ్లని చూస్తే నాకు ఒళ్లుమంట.

పొరపాటు బదర్, బెన్‌జ్ కారు ఏ. సి. ఫారిన్ టూరు ఇవన్నీ లేకపోవడం కూడా దరిద్రంగా తోస్తుంది కొందరికి. ఒకపూటైనా పని, అర్ధాకలిగానైనా భోజనం కంటికి నిద్ర — ఇవి వుంటే చాల్లే తరవాత చూసుకోవచ్చుననుకునే సంతృప్తులుంటారు. అంచేత దరిద్రమనేది— ఏమిటి అని అంచనా వేయడం కష్టం—అందుకే అవసరాలని తప్పించుకోవచ్చుననే నమ్మకంపోగొట్టుకున్నవాళ్ళ—వాటిని గెలవాలన్న ఆశపెంచుకోవా లంటారు.

ఎస్. జె. ఆర్— రామరాజుపల్లె.

ఒక వ్యక్తి గౌరవం దేనివల్ల పెరుగుతుంది?

అతని ప్రవర్తన వల్ల.

చేయబోవు పని తప్పు పని అని తెలిసి కూడా మళ్ళీ ఆ దా[illegible] నడు[illegible] చూసా[illegible]దుకు?

ఒకే [illegible] కూడా ధైర్యంగా కొలుగలిగిన.

కె. ఎస్. జి— అర్లగడ్డ.

మీ సమాధానాలు చదువుతూంటే మిమ్మల్నెందుకో చూడాలనిపిస్తుంది. నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా మాట్లాడతారు. మీరంటే నాకెంతో ఇష్టం.

థాంక్యూ శకుంతలా. అయినా ఆడది పొగిడితే జాగ్రత్తగా ఆలోచించాలి! అవునా? . . . చిన్నప్పుడు నానుస్తూ మాట్లాడితె 'ఏమిటా నీళ్ల నమలడం, చెప్పేది క్లుప్తంగా చెప్పిచావు' అనేది మా అత్తయ్య. అంచేత తప్పో ఒప్పో—టపీమని చెప్పడమే అలవాటు.

వి. ఆర్. ఆర్— గుంటూరు.

నా ఇరవై ఏళ్ల జీవితానుభవంలో అసహ్యం వేసింది— తపస్సు చేసుకుందామని ఉంది?

ఎక్కడ?! ఎందుకు? పుణ్యం కోసమా? రంభాదుల సహచర్యం కోసమా?!

సి. వి. ఆర్— కాటూరు.

స్త్రీలనేమన్నా అంటే మగవారి మీద మీరు దుమ్మెత్తి పోస్తారు. వారిని చూసి గర్వపడుతూంటారు. వారిలో అంత స్పెషాలిటీ ఏమిటి?

స్త్రీలు కాదమ్మే— స్పెషాలిటీ.

కె. [illegible]. ఎస్— రాయగడ.

[illegible] మంచి మానవునకు యీ సమాజం అంటే [illegible]ం. లో [illegible] తీరంటే అసూయ, మంచి అంటే [illegible]డి [illegible]ప్పుడు కల్గుతాయి?

[illegible]ారి కెవరేనా అడ్డం అనిపించినప్పుడు ప్రతి మానవుడికీ పుట్టే [illegible] బుద్ధులే ఇవి!

[illegible]మర

[illegible]మని

తుడు—స్నే[illegible]తుడి అమ్మాయిని.

—ఇంకో అమ్మాయిని—బస్!

[illegible]స్. సి. కె. [illegible]మ.

పర పురుషునితో సంబంధం ఉంటే—స్త్రీని కాదంటాడు భర్త. ఎందరో స్త్రీలతో సంపర్కం వున్నా స్త్రీ భర్తను అనుసరిస్తుంది. ఎందు కింత [illegible]సహనత స్త్రీకి?


దిక్కులేక! పిల్లలు సంసారం బాధ్యతలు అనే సంకెళ్లను సడలించు కోలేక—స్త్రీలోలుడైనా భర్త పంచన పొకులాడుతుంది స్త్రీ. అదే ఆర్థికంగా తనకాళ్లమీద తను నిలబడగలనన్న నమ్మకం వుంటే— ఎదురు తిరగ్గలుతుంది. అందుకు భయపడే— మగవాళ్ళు— యీ ఆడవాళ్లకి చదువులెందుకు? ఉద్యోగాలెందుకు? హక్కులెందుకు? అంటూ రంకెలు వేస్తూంటారు.

కె. వి. ఎమ్ బెనారెస్.

మీ కెందుకండీ అంత తలపొగరు? అందం చూసుకునా? తెలివి చూసుకునా?

అందానికి మా అక్క బాగుంటుంది. తెలివికి నా పిల్లలు నిదర్శన. ఇంకెందుకు చెప్మా—యీ తలపొగరు?....బహుశా మా తాత చేసిన దివాన్‌గిరీ కడపటి గుర్తు అయివుంటుంది!





ఎఫ్. సి. ఐ. డీలర్లు మరియు కోపరేటివ్ సొసైటీల ద్వారా
విక్రయించబడును.

మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్
6-10-173, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-500 004

kiron-FCI-2

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!


తలనొప్పి?
తలనొప్పి?

కేవలము ఒక్క
అవేదన్®
ప్లస్

సత్వరమైన, నిశ్చయమైన
నివారణ యిస్తుంది!
SQUIBB®
SARABHAI CHEMICALS PRIVATE LIMITED
®ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు చిహ్నం. దీని లైసెన్సుకు ఉపయోగదారులు ఎస్‌సిపిఎల్.
Shilpi-SC-6A/74 Tel

సూరత్తు వేణుగోపాలరావు

డైవోర్స్-70 నాటకం



(గత సంచిక తరువాయి)


సావిత్రి : (రెచ్చిపోయి) పోవాలిట ! యీ పుణ్య భారత భూమిలో భర్త పొమ్మంటే పోవాలి, రమ్మంటే రావాలి...సరే, పోతాను. కాని ఒక్క సంగతి చెప్పండి. నేను మా వూరు వెళ్ళినప్పుడు పని కట్టుకుని ఆ పంతులమ్మ యింటికి పదేపదే వెళ్ళవలసిన అవసరం ఏమిటీ అంట !

నరహరి : సావిత్రమ్మా, ఎంతమాట ! పురుషోత్తంగారు అపర శ్రీరామ చంద్రుడు. మన వ్యవస్థలో ఆడోళ్ళతో మాట్లాడితేనే ఏదో అంటగట్టేస్తారు. మొన్నటికి మొన్న పని పిల్లతో కాఫీ తెప్పించుకున్నానని మా ఆవిడ రెండురోజులు పెద్ద దుమారం లేపింది.

సావిత్రి : (ఎగిరిపడుతూ) చాల్లేవయ్యా, నువ్వూ నీ పనిమనిషీ ! –ఎవరికి తెలియదంట! పేటంతా కోడై కూస్తుంటే, చెప్పొచ్చావు శ్రీరంగనీతులు ! (విసురుగా వెళ్ళిపోతుంది.)

నరహరి : ఎంతమాట ! ఎంతమాట !! భగ ండా ! ఈ విషయం సావి తను దాకా





వచ్చింది! ఇదంతా మా యింటి పిశాచం చేసే రభస. పేటంతా డప్పు తీసుకుని చాటుతూవుంది కాబోలు! ... అయినా, ఇవాళ పని సామరస్యంగా జరిగేటట్లు లేదు. ఆ పరంధామయ్య యింటికే వెళ్లివుంటే సరిపోయేది. (లేవబోతాడు.)

పురుషోత్తం : మీరు కాస్త కూర్చోండి. నేను సర్దేస్తాను. ఆడవాళ్ల పిచ్చి అనుమానాలకి భయపడిపోతామా ? — సావిత్రీ, సావిత్రీ ...

సావిత్రి : (ప్రవేశిస్తూ) ఈ ఊబిలోకి నన్ను మళ్లీ ఎందుకు లాగుతారు ? వున్నమాటంటే అందరికీ ఉలుకే!

పురుషోత్తం : అందరూ అంటున్న దే నువ్వూ అన్నావు. నువ్వీ మాట నరహరిగారి చెవిలో వేసినందుకాయన చాలా కృతజ్ఞుడుగా వుండాలి. శ్రేయస్సు కోరే నీలాంటివాళ్లు ముఖాముఖీ చెప్పేస్తారు. ముఖస్తుతి పరాయణులు నిజం దాచిపెట్టి చెయ్యి దాటిపోయిం తరవాత తాటాకులు కడతారు. అంతేనా, నరహరిగారూ ?

నరహరి : అంతగాక మరేమిటండి? సావిత్రమ్మ నికార్సైన మనిషి కాబట్టి కుండ బద్దలు గొట్టినట్లు చెప్పేసి నాకు మహోపకారం చేశారు. మనం ఎంత మంచివాళ్లమైనా ఇలాంటి విషయాల్లో లోకం ఏమనుకుంటుందో తెలిసి ఉండటం మంచిది.

సావిత్రి : పాపం, మిమ్మల్ని అనవసరంగా బాధ పెట్టాను.

పురుషోత్తం : ఇంతకీ, మన వ్యవహా —

నరహరి : ఆస్తిలో కొంచె మి)
కోవాలనుకుంటే, నేను చెప్పిన
మిమ్మల్ని మించిన జేజమ్మలు కూడా
త్రొక్కారు.

బయటనుంచి గా
యాభై

పంచ,
కోపంగా

ఈ :
సావిత్రీ ... (నరహరిని చూచి క గతుక్కుమని) ప్రొద్దున్నే ఇక్కడ దాపరించావటయ్యా!

నరహరి : (కొంచెం భయంగా) అబ్బెబ్బే ఏదో సలహా కావాలంటే వచ్చాను.

సావిత్రి : ఏం మావయ్యా, చాలా కోపంగా వున్నావు ?

ఈశ్వరయ్య : (ఉగ్రంగా) కోపమా ! వెధవని ఏం చేసినా పాపంలేదు. ఎంతపని చేశాడు !

నరహరి : (అదిరిపోయి) నేనా! నేనేంచేశానండీ ?

సావిత్రి : ఎవరి సంగతి మామయ్యా ?

నరహరి : ఓహో ! నేను కాదన్నమాట. ఇదేదో సంసార విషయం. మధ్యన నేనెందుకు ? (లేస్తూ) పురుషోత్తంగారూ, మనం మరోరోజు తాపీగా మాట్లాడుకుందాంలెండి.

ఈశ్వరయ్య : (విసుగ్గా) వుండవయ్యా ఎక్కడికెళ్తావు ? అసలిది ప్లీడరు వ్యవహారం.

నరహరి : (సంతోషంగా) అలాగన్నారు. బాగుంది !

సావిత్రి : మామయ్యా సంగతేమిటో చెప్పావు కాదు.

ఈశ్వరయ్య : ఏం చెప్పేది, నా బొంద ! అంతా చెయ్యిజారిపోయింది. నాలుగుముక్కలు చదివి డిగ్రీ ఒకటి తగిలించుకోగానే తనంతటివాడు లేడని మిడిసిపడుతున్నాడు. దొంగ రాస్కెల్ ! నా కడుపున చెడపుట్టాడు.

సావిత్రి : (ఆశ్చర్యంగా) ఎవరూ ? విశ్వమా ?

ఈశ్వరయ్య : వాడే ! కళ్లు నెత్తిమీద కొచ్చాయి. ఎవతెనో ప్రేమించాడట. దాన్నితప్ప ఇంకెవరినీ పెండ్లి చేసుకోడంట. పెంచి పెద్దచేసి ఒక్కడే కొడుకని గారాబాలు చేసినందుకు నాకు తగిన శాస్తి చేశాడు.

పురుషోత్తం : బాబాయిగారు చాలా బాధ పడుతున్నారు. కాని యీ రోజుల్లో ఇది మామూలేగా.

నరహరి : (వెటకారంగా) మీరు భలేవాళ్లండి పిల్లలకి మరీ చనువిచ్చేస్తే, తర్వాత బాధపడవలసిన వాళ్లం మనమే. దేనికైనా ఒక హద్దూ పద్దూ వుండాలి !

ఈశ్వరయ్య : ప్లీడరువైనా బాగా చెప్పావు. ఈ ఈశ్వరయ్య ఇంకా బ్రతికేవున్నాడు. నా కంఠంలో ప్రాణం వుండగా అలా జరగడానికి వీల్లేదని ఘంటాపథంగా చెప్పాను. ధవళేశ్వరంలో ఇరవై ఐదు ఎకరాల కట్నంతో లక్ష్మీదేవిలాంటి పిల్లని చూచి తీర్మానం చేసుకువచ్చాక వీడు నాకెదురు తిరుగుతాడా ? నా పరువు ప్రతిష్ట లేమైపోతవో కొంచెమైనా ఆలోచించాడా ?

సావిత్రి : ఇంతకీ పిల్ల ఎవరూ ?

ఈశ్వర తేనేం వాడినీకాస్త
బుట్టలో వే ప.

య్యా. ం
ఎంతో గౌరవం
అమ్మాయిని ప్రేమిం
కుపోతే అందరికీ

గొప్పగా చెప్పా
ట్టూ పుట్ట
పవర్ని ద్ద నాటకం
మైన త్రం వొప్పు

పురుషోత్తం : మ శ్వం సంగతి ?

ఈశ్వరయ్య : పొగరుమోతు వెధవ ! ఒప్పుకుంటే వొప్పుకోండి లేకపోతేలేదు — నేనా పిల్లని చేసుకోవల్సిందే అని పట్టుపట్టాడు.

సావిత్రి : అంతదాకా వచ్చాక మనం చూచి చూడనట్లు పోతే మంచిది. అనవసరంగా పట్టుదలకి పోతే సంసారంలో చాలా చికాకులు వస్తాయి. పాపం ! అత్తయ్య విశ్వంమీద పంచప్రాణాలు పెట్టుకుంది.

ఈశ్వరయ్య : ఆహా ! విశ్వం వకాల్తా నీవు పుచ్చుకున్నావా ఏమిటి ? వాడొచ్చి నీతో ఏమైనా మొరపెట్టుకున్నాడా ?

సావిత్రి : రామ ! రామ ! ఈ సంగతే నాకు తెలియదు. ఈనాడు పిల్లల పోకడలే వేరు. అన్నీ తెలిసినవాళ్లం మనమే సరిపెట్టుకోవాలిగాని వైషమ్యాలు పెంచుకోవడం మంచిదికాదు.

ఈశ్వరయ్య : అవునవును. చెప్పటం తేలికే. తండ్రి అనేవాడికి ఎంత బాధ వుంటుందో నీకెలా తెలుస్తుంది ?

సావిత్రి : మామయ్యా నా మాట విందూ. తెలిసో తెలియకో తొందరపడ్డాడే అనుకో. నువ్వు కూడా తొందరపడితే ఎట్లా ? నీ చేతులమీదుగానే ఆ పెండ్లి చేసేస్తే అందరికీ ముచ్చటగా ఉంటుంది. అత్తయ్య ముఖమైనా చూడు.

ఈశ్వరయ్య : (కోపంతో) ముఖాలు చూచి అవమానాలు దిగమింగటానికి నేను అల్లాటప్పా మనిషి - ననుకుంటున్నావు కాబోలు. ఒకప్పుడు నా పేరు చెపితే పేటంతా గజగజలాడిపోయేది. పిట్టంత లేడు, నన్నెదిరించి పెండ్లి చేసుకుంటాడా ? అదీ చూస్తాను.

పురుషోత్తం : ఇంతకీ ఏం చెయ్యాలని మీ ఉద్దేశ్యం ?

ఈశ్వరయ్య : చెయ్యడమేమిటి ? చేసేశాను. ఇంట్లోనుంచి బైటికి నడవమన్నాను. నా ఆస్తిలో చిల్లిగవ్వకూడా ముట్టదని ఖచ్చితంగా చెప్పేశాను.

సావిత్రి : (ఆవేదనగా) అయ్యయ్యో ! పిల్లవాడికి నయాన్నో భయాన్నో చెప్పి చేతనైతే మనసు మార్చుకోవాలిగాని కటిపిటీగా తెగ తెంపులు చేసుకుంటారా ? పాపం ! వున్నట్లుండి గడప త్రొక్కద్దంటే ఎక్కడికి పోతాడు ?

ఈశ్వరయ్య : ఎక్కడికి పోతేనేం ? గంగలో దూకమను.

పురుషోత్తం : సావిత్రి చెప్పినట్లు ఇలాంటి విషయాల్లో తొందరపాటు పనికిరాదు బాబాయి. ఎంతైనా విశ్వం నీ కొడుకు.

ఈశ్వరయ్య : (ఎగిరిపడుతూ) నువ్వుకూడా వెనకేసుకొస్తున్నావా ? మీ మద్దతు ఏదో లేకపోతే వాడిలా చేస్తాడా ? నాకంతా అరమయింది. దగ్గరవాళ్లని వస్తే నాకే ఎసరు తున్నారు. (నరహరితో) ఏమయ్యా ప్లీడ నీకు కొంచెం తీరిక చిక్కగానే కనబడు. ఆ మె వెధవకి నా ఆస్తిలో దమ్మిడీకూడా ముట్టకుండా వీలునామా రాసేస్తాను. (లేస్తాడు.)

సావిత్రి : (ఆదుర్దాగా) వుండు మామయ్యా వుండు. విశ్వానికి కబురుచేసి తాపీగా మాట్లాడుకుందాం !

ఈశ్వరయ్య : (మరింత కోపంగా) తాపీగా మాట్లాడాలంటే నువ్వూ నీ మొగుడూ మాట్లాడుకోండి. నేను మాత్రం వాడి మొఖం చూడదల్చుకోలేదు. పిల్లలమీద ఆపేక్షలూ, మమకారాలూ పెంచుకుంటే వాళ్ల తల్లిదండ్రులకి చివరకి చేసే ఉపకారం ఇదే. (విసురుగా వెళ్లిపోతాడు.)

పురుషోత్తం : మనకున్న సమస్యల మధ్యలో ఇదొకటి వచ్చిపడింది. ఎంతైనా తండ్రికొడుకులు—

సావిత్రి : మామయ్యకి ఎంత తోస్తే అంతే. పోనీ ఆ విశ్వానికైనా నచ్చచెపుదామంటే వాడు తండ్రిని మించిన గడుగ్గాయి. అన్నన్నా వదులుకుంటాడుగాని ఆ అమ్మాయిని మాత్రం వదులుకునే రకం కాదు. నాకు బాగా తెలుసు.

నరహరి : (నసుగుతూ) నాకు లైట్ మైపోతోంది. తమ వ్యవహారం —

పురుషోత్తం : అవునవును. విశ్వం గొడవలో మన సంగతి అడుగున పడిపోయింది ఆస్తి అక్కర లేదని త్రోసివెయ్యటం అంత చూలాకైన విషయమా ? చిన్నతనంలో ఇలాంటి త్యాగాలు చేసి తర్వాత పశ్చాత్తాప పడినవాళ్ళు చాలామంది వున్నారు. ఇంతకీ సావిత్రీ, నరహరిగారు చెప్పినట్లు మనం లాంఛన ప్రాయంగా విడాకులు పుచ్చేసుకుంటే బాగుంటుందనుకుంటాను. ఏమంటావ్ ?

సావిత్రి : (బెదురుగా) ఏమోబాబూ, ఇది నరహరిగారు చెప్పినంత తేలిగ్గా కనబడటంలేదు. ఇందులో ఎన్ని తికమకలున్నయ్యో !

పురుషోత్తం : అరుణ కోసం ఏమైనా చేస్తానని ఇంతకుముందేగా అన్నావు ! అప్పుడే మర్చిపోయావా !

సావిత్రి : (దీనంగా) ఎలా మర్చిపోతాను ? దాని సంగతి తలుచుకుంటే నా గుండెలు బ్రద్దలైపోతున్నాయి. అరుణ భవిష్యత్తు కోసం ఏ మాటలైనా పడాల్సిందే (దృఢంగా) సరే, అలాగే పడతాను.

నరహరి : అలాగన్నారు బాగుంది ! ధైర్యే సాహసే లక్ష్మీ ! ఇక కార్యరంగంలో దూకి నాటకం చకాచకీ నడిపించేస్తాను. చూస్తారుగా ?

(విశ్వం ప్రవేశిస్తాడు. పాతికేళ్ళుంటాయి. కొంచెం హిప్పీ వైఖరి. జులపాలు, సైడ్‌బర్న్స్. బిగుతైన టెరిలిన్ లాగూ పువ్వుల బుష్‌షర్టు వేసుకున్నాడు. స్ఫురద్రూపి. చక్కనివాడేగాని ముఖంలో ఉద్వేగం, విచారం గోచరిస్తున్నాయి.)

విశ్వం : ఏమిటో నాటకం అంటున్నారే ?

సావిత్రి : సమయానికే వచ్చావు. నువ్వే పెద్ద (... ం ఆడుతూ ఏమిటని అడుగుతున్నావే? అదుగో, అప్పుడే దేవదాసు పోజు పెట్టేశావు !

విశ్వం : (కూర్చుంటూ) నాన్నగారు ... కి వచ్చారటగా ?

సావిత్రి : రావడమేమిటి ? తుఫానులా గా ...డు. నువ్వందరికీ పెద్ద సమస్యే తెచ్చావు. ...దుగా నాకన్నా చెప్పావా ?

విశ్వం : నాన్న ఇంత కఠినంగా ప్రవర్తిస్తాడని నేను కలలో కూడా అనుకోలేదు.

పురుషోత్తం : మీ నాయన సంగతి నీకే తెలియదంటే ఆశ్చర్యంగా వుంది. పోనీలే, నెమ్మదీ ...మీద అయనే సర్దుకుంటాడు.

విశ్వం : ఆ స్టేజి దాటిపోయిందన్నయ్యగారూ, మా అమ్మ కాళ్ళా వేళ్ళా పడి ఏడుస్తున్నా కట్టుగుడ్డలతోటి నడవమన్నారు. అలాగే అని వచ్చేశాను. నాది తప్పంటారా ?

సావిత్రి : ఇందులో తప్పొప్పులు ఎందుకు ? పోనీ నువ్వైనా పెద్దాయన మనస్సు నొప్పించటం బాగుందా ? ఆ అమ్మాయికి వివరంగా పరిస్థితులు చెప్పి, నీమీద ఆశ పెట్టుకోవద్దని తేల్చేస్తే అందరికీ శ్రేయస్కరం.

విశ్వం : ఇదా, నీ సలహా? నేనుమాత్రం నాన్న కడుపున పుట్టలేదూ ? ఆ అమ్మాయిని ప్రేమించాను. పెళ్లి చేసుకుంటానని వాగ్దానం చేశాను. ఇవాళ నాన్న ఇంట్లోంచి గెంటేశాడని ఆస్తిలో చిల్లిగవ్వయినా ఇవ్వనని బెదిరిస్తున్నాడని లొంగిపోయే వాజమ్మని కాను. నాకూ ఆశలూ, ఆశయాలు వున్నాయి. వాటికోసం త్యాగం చెయ్యగల శక్తికూడా వుంది.

సావిత్రి : (నిర్ఘాంతపోయి) మామయ్య నిన్ను ఇంట్లోంచి నిజంగానే పొమ్మన్నాడా ? ఊరికే భయపెడుతున్నాడేమో అనుకున్నాను.

విశ్వం : అంతా అయిపోయింది. కట్టుబట్టలతో వచ్చేశాను. ఈ విశాల ప్రపంచంలో నాకు నిలవ నీడ లేకుండాపోతుందా ?

సావిత్రి : అదేం మాట ? నీకు నీడ లేకపోవడమేమిటి ? మేమంతా ఏమైపోయాం ? నిశ్చింతగా ఇక్కడుండు.

విశ్వం : ఇక్కడా ?

పురుషోత్తం : ఏం ? మేం పరాయివాళ్ళమా? నువ్వేమీ సందేహించకు. మీ నాయనకి డబ్బు దాహం పట్టింది. కట్నం కోసం అలా గింజుకుపోవడ మేమిటి ? పిల్లవాడిని వున్నపళంగా తరిమివేస్తాడా ? వయస్సు ముదిరినకొందీ బుద్ధి వక్రిస్తుందంటారు. ఆస్తులు పాస్తులూ, మనతో తీసుకుపోతా మనుకుంటున్నాడు కాబోలు. విశ్వం. నువ్వేమీ భయపడకు. నీ కాళ్ళమీద నిలబడేదాకా ఇక్కడే వుండు.

సావిత్రి : అవును, ఏమాత్రం సంకోచించకు... ఇంతకీ అమ్మాయెవరు ?

విశ్వం : నెమ్మదిమీద నీకే తెలుస్తుందిగా— నేను వచ్చేముందు మీరేదో సంప్రదించుకుంటున్నట్లున్నారు. మధ్యలో నేనెందుకు ? (లేవబోతాడు)

సావిత్రి ... కాస్సే... కూ... ఒక ముఖ్య విషయం ని...

విశ్వం : ...

పురుషోత్త...

తృణప్రాయంగా త్యజిం...
చెయ్యడానికి ను...
మానవమాత్రు...
ప్రభుత్వం ఊ...

సావిత్రి ...

విశ్వం ...

దేశమంతా ...

వుందా ? భూము ... ఎక్కా తీసుకుంట... మీద కాలు వేసుకుని ...ల్లో రాజాలాగా ఉన్నాం. మీ క్లబ్బులూ, రమ్మీ పార్టీలు, విస్కీ బుడ్లూ జోరుగా సాగుతున్నాయిగా ఇంకేం బాధలు ?

సావిత్రి : ఎవరికుండే బాధలు వాళ్ళకుంటాయి. ఏదో చట్టం వస్తున్నదటగా ? దాని ప్రకారం మా భూములు కాస్తా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అంటున్నారు. నిజమేనా ?

విశ్వం : ఓహో ! భూ పరిమితి చట్టమా ? నిజంగా చెప్పు, వదినా. ఒకళ్ళకి వందలకొద్దీ భూమి; ఇంకొకరికి తినడానికి తిండి, నిలవడానికి నీడ లేని వ్యవస్థ ఎంత నీచమైనదో ఆలోచించావా ?

సావిత్రి : సరేలే, నువ్వూ నీ రాజకీయాలూ ! ఒకరి నోరు కొట్టకుండా, ఒకరి జోలికి పోకుండా బ్రతుకుతున్నాం. ఇప్పుడు ఈ శాసనం మామీద బ్రహ్మరాక్షసిలా విరుచుకుపడ్డది. ఈ ఆపదలోంచి ఎలా తప్పించుకోవడమాని విన్నప్పటినుంచీ సతమతమైపోతున్నాం.

విశ్వం : సతమతమై మీరు చేసేదేముంది? అందరితోపాటు మీరూనూ !

నరహరి : (అందుకుని) అలా అనుకుని బంగారం లాంటి భూమి వదులుకుంటామటండీ ? ఏదో ఉపాయం చూడాలి.

విశ్వం : (వెగటుగా) ప్లీడరు మహాశయా, మీ తెలివితేటలు వంకర టింకర సందుల్లో అతి వేగంగా పరిగెత్తుతున్నాయి. అమాయకుడు మా పురుషోత్తం అన్నయ్యని ఏమైనా పితలాటకంలో పెడుతున్నావా ? ఏమిటి ? జాగ్రత్త !

నరహరి : (భయపడిపోయి) బాబోయ్ ! నాకెందుకొచ్చిన బెడద ! ఈ వ్యవహారం శృతిమించి రాగాన్ని పడుతోంది. ఇక వస్తా. (మళ్ళీ లేవబోతాడు)

పురుషోత్తం : ఉండవయ్యా, అంత బెదిరిపోతావేమిటి ? నీలాగే విశ్వం కూడా మాకు చాలా ఆప్తుడు. అతని సలహా కూడా తీసుకోవాలిగా !

విశ్వం : ఇంతకీ ప్లీడరుగారి సలహా ఏమిటో?

పురుషోత్తం : ఏముందిలే—లాంఛనప్రాయంగా కోర్టులో విడాకులు పుచ్చేసుకుంటే కొంత ఆస్తయినా దక్కుతుందని అనుకుంటున్నాం. ఇలా చాలామంది చేశారటగా.

విశ్వం : (నిర్ఘాంతపోయి) ఏమిటీ ? వదిన కూ... ...ప్పకుందా ?

సావిత్రి : నాకు నిజంగా ఇష్టంలేదు విశ్వం. ...కోస... ...అన్నాను. ఆస్తులు మనతో వచ్చేవి ని... ...తెలుసు. కాని దాని గతి ఏమిటి ? ...ర్యంలో పుట్టి గారాబంగా పెరిగి చివరికి ...ల్ల అవటం మాత్ర... నేను సహించలేను.

ఎంతలేసి

...వాళ్ళ...

...

విడాకు

...తారా ?

... ...తాం... ఆ కృష్ణమూర్తి... చూడండి చక్కగా విడాకులిచ్చి ఆస్తి దక్కించుకున్నాడు. వాళ్ళకేం తక్కువయింది ? భార్యా భర్తలు చిలకా గోరింకల్లాగా కాపరం చేస్తున్నారు మీకు తెలుసో లేదో, ఆ కేసు నేనే చేశాను.

విశ్వం : (కోపంగా) అఘోరించలేకపోయావ్?

నరహరి : (బిగువుగా) మాటలు కొంచెం జాగ్రత్తగా రానియ్యండి. అతిగాపోతే పరువునష్టం దావా తేవాల్సి వుంటుంది.

విశ్వం : (నరహరి మీదికి వస్తూ) దావా తెస్తావటరా, దొంగరాస్కెల్ ! నిన్నేం చేసినా పాపం లేదు. (చెయ్యి చేసుకోబోతాడు)

పురుషోత్తం : (అడ్డు వచ్చి) సలహా అడిగితే చెప్పాడు. నువ్వు ఆయనమీద చెయ్యి చేసుకోబోటం ఏమీ బాగోలేదు.

విశ్వం : (తగ్గి) ఇంతకీ మీరిద్దరూ ఆయన చెప్పినట్లే చెయ్యడానికి తీర్మానించుకొన్నారన్నమాట. ఇక నా సలహా ఎందుకు ? ఇంత బ్రతుకూ బ్రతికి ఈ నీచానికి వడిగట్టుకుంటున్నారా !

పురుషోత్తం : (చిరుకోపంతో) నీచం నీచ మని చాలాగ్గా అనేస్తున్నావు ? నీచ మెక్కడలేదు. మనం ఒక్కళ్ళం మడికట్టుకుంటే చివరికి మన్నే మిగిలేది. మీరు తెచ్చే చట్టాలు శాసనాలు కాకుల్ని కొట్టి గ్రద్దలకు వేస్తున్నయి.

విశ్వం : సంస్కారం, సాంప్రదాయం ఉన్న వాళ్ళు కాబట్టి నాకు తోచింది చెప్పాను. భారత దేశంలో పౌరుడుగా నీకూ కొన్ని బాధ్యత లున్నయ్యన్న సంగతి మర్చిపోవద్దు. శతాబ్దాలుగా పాతుకుపోయిన దారిద్ర్యాన్ని తొలగించటానికి విప్లవాత్మకమైన సంస్కరణలు చెయ్యవలసిన అవకాశం వచ్చింది. ఇది మనం జారవిడుచుకుంటే మహా ప్రళయమే రావచ్చు.

సావిత్రి : మంచి ఉపన్యాసమే ఇచ్చావు. నీ సిద్ధాంతాలు తెలిసీ కూడా నిన్ను సలహా అడగటం తప్పైపోయింది.

విశ్వం : నా అభిమానంకొద్దీ చెప్పాను. మీరిలా అపార్థం చేసుకుంటా రనుకోలేదు. ఇక నేనేమీ చెప్పను. చెప్పనవసరమూ లేదు. కాని ఒక్క విషయం మాత్రం మనస్సులో ఉంచుకోండి. ఈ బోడి ప్లీడరు గాడి సలహా విని ఏమైనా పిచ్చి వేషాలు వేస్తే ప్రభుత్వం ఊరుకుంటుందా ? (విసురుగా వెళ్ళిపోబోతాడు)

సావిత్రి : విశ్వం, మళ్ళీ వస్తావుగదూ. నీకోసం వేరే గది ఏర్పాటు చేస్తాను. ఇ. మన సులో పెట్టుకోవద్దు సుమా !

డైవోర్స్ - '70

విశ్వం : ఆ, దానికేముంది. అలాగే. (వెళ్ళిపోతాడు.)

నరహరి : అబ్బబ్బ ! ఎంత ఉద్రేకం ! ఎంత కోపం ! నేను గజగజలాడిపోయాను సుమండీ ! నిజంగా చెయ్యి చేసుకున్నాడే అనుకున్నా.

పురుషోత్తం : మా విశ్వం అంతే లెండి. సామ్యవాద సిద్ధాంతాలు అతనిలో పూర్తిగా జీర్ణించుకుపోయాయి. ఆస్తులన్నీ ప్రభుత్వానికి ధారాదత్తం చెయ్యమని ఎంత చక్కగా చెప్పాడు ! ఆ ఈశ్వరయ్య భూములన్నీ అటూ ఇటూ పంచేసి ఆ డబ్బుతో వ్యాపారాలు పెట్టి లక్ష లార్జిస్తున్నాడు. నిజంగా ఆస్తిమీద ఆశ లేనివాడు తండ్రి బయటికి పొమ్మనగానే అంత నీరుకారిపోవడ మెందుకు ? ఏదో సామెత చెప్పినట్లు తనది కాకపోతే కాశీదాకా దేకమన్నట్టు... మరి విడాకులకి తగిన కారణాలు, బలమైన సాక్ష్యం లేకుండా కోర్టువారు వొప్పుకుంటారా ?

నరహరి : (హుషారుగా) మన దేశంలో సాక్ష్యానికేం కొదవ? ఇలా పుట్టించేస్తాం. ఇక కారణాలంటారా ? పందొమ్మిది వందల యాభై ఐదు హిందూ వివాహ చట్టంలో బోలెడన్ని కారణాలు పడివున్నాయి. మనకేది అనుకూలంగా వుంటుందో అదే తీసుకోవచ్చు—

సావిత్రి : అలా నీళ్ళు నములుతారేం ? వివరంగా చెప్పకూడదూ.

నరహరి : చట్టమంతా కూలంకషంగా చెప్పాలంటే చేటభారతం అవుతుంది. సెక్షన్ పదమూడులో మనకి చక్కగా పనికొచ్చేవి రెండు మూడున్నాయి. మొదటిది మీలో ఒకరికి సరైన నిజాయితీ లేకపోవడం.

సావిత్రి : (అదిరిపడి) ఛీ,ఛీ! ఎంతమాటన్నావు?

నరహరి : పోనీ, ఇంకో మతమైనా పుచ్చుకోవాలి; అదీ కాకపోతే మీలో ఒకరికి మతి చలించిందనో, సన్యాసం పుచ్చుకున్నారనో, పెట్టుకోవాలి.

పురుషోత్తం : జబ్బులు గిబ్బులు అంటే డాక్టర్ల సర్టిఫికెట్లు కావాలిగా !

నరహరి : అందుకే సబ్ సెక్షన్ ఒకటే బాగుందన్నాను.

సావిత్రి : (చాలా కోపంగా) చాలుచాల్లే, నీవు నీ సబ్ సెక్షనూ ! నాకు నీతీ నిజాయితీ లేవని కోర్టులో చెప్పమంటారా ?

నరహరి : అబ్బెబ్బే ! అంత మాట మీకు చెప్తానా ? (కొంచెం నసుగుతూ) మన పురుషోత్తం గారూ —

పురుషోత్తం : ఆ ! నేనా ?

సావిత్రి : నరహరిగారి సలహా దివ్యంగా వుంది. మగ మహారాజులు, మీకేం ఒరిగిపోయింది ? అటువంటి పేరు వుంటే గర్వపడేవాళ్ళుకూడా లేకపోలేదు.

[ఇంకా వుంది]



AL-307

డాక్టర్ సలహాలు

డా. కె. వెంకటేశ్వరరావు

ఎం. ఎం. కర్నూల్

నా వయస్సు 18 సం.లు ఎక్కువగా చదివినా చూసినా కళ్లలో నీరు ఉన్నట్లుగా అనిపిస్తుంది.

★ సాధారణంగా కంటి పై రెప్పలో పుత్పత్తి అయ్యే కన్నీరు, రెప్పలలోని సన్నని నాళం ద్వారా, ముక్కులోకి వెళుతుంది. ఈ నాళములు అడ్డు పడినప్పుడు ''ద్రవం'' కంటి గ్రుడ్డు పైనే వుంటుంది. దీనిని ''ఎపీఫోరా'' అంటారు.

ఇలా రాకుండా కొందరికి, దుమ్ము మొదలగునవి పడటంవల్ల, దృష్టి లోపంవల్ల కూడా ఎక్కువ నీరు ఉత్పత్తి అవుతుంది.

నేత్ర వైద్యుల దగ్గర పరిశోధన చేయించుకొని తగిన వైద్యం చేయించుకోవాలి.

కళ్ళు శుభ్రపరచుకోవటానికి ప్రతి రోజూ 'ఆప్టెక్స్' ఐలోషన్ వాడితే మంచిది.

జి. బి. – సి. వి. పాలెం

నేను 2 సం.లుగా జలుబుతో బాధపడుతున్నాను. కొందరు అలర్జిక్ సైనుసైటిస్ అని మరికొందరు లేదని అంటున్నారు. ముక్కు అడ్డు పడటం, తుమ్ములు ఎక్కువగా రావటం జరుగుతుంది...

★ సైనుసైటిస్ వున్నదీ లేనిదీ ఎక్స్‌రే తీసి ఇ. ఎన్. టి. వైద్యులు నిర్ణయించగలరు.

ఇలా సైనుసైటిస్ వున్నవారు తరచూ 'ఆవిరి' పట్టడం, తలమీద, ముక్కు దగ్గర వేడినీళ్లలో తడిపిన గుడ్డతో అద్దటం చేస్తే మంచిది. విటమిన్ 'సి' ప్రతిరోజు 500 మి. గ్రా. వాడటం మంచిది. నెప్పి ఎక్కువగా వున్నప్పుడు మిల్లీ కార్టిన్ 5 మి. గ్రా. మాత్ర రోజుకి ఒకటి, 'మాడ్రిబాన్' మాత్రలు రోజుకి రెండు ఒక వారం వాడాలి.

కె. ఆర్. బ్రాహ్మణపల్లె

మా వూళ్లో చాలామందికి కళ్ల కలక వున్నది. ఇవి ఎందుకు వస్తుంది! నివారణ ఏమిటి ?

★ ఇలా రావటాన్ని ''అక్యూట్ కెటారల్ కంజెక్టివైటిస్'' అంటారు. ఇది ఒక బాక్టీరియా, కొన్ని వైరస్‌ల వల్ల వస్తుంది. ట్రాకోమా–వీటిలో ప్రమాదమైనది.

ఈ రోగం వచ్చినప్పుడు, రోగి ఉపయోగించిన గుడ్డలు, ఇతరులు వాడకూడదు.

అక్రోమైసిన్, టెట్రామైసిన్ ఐ ఆయింట్‌మెంట్లు, కళ్లకి వేస్తే, తొందరగా తగ్గుతుంది.

ఎ. పి. ఎస్. బలరావుపేట

మా ప్రాంతంలో దాదాపు 25 శాతం జనం మలేరియాతో బాధపడుతున్నారు. దీనికి నివారణ ఏమిటి ?

★ మలేరియా అనేది మలేరియల్ పారసైట్‌లు అనే క్రిముల వల్ల వస్తుంది. ఈ రోగ వ్యాప్తికి అనాఫిలిస్ తెగకు చెందిన ఆడదోమలు ముఖ్యం.

మలేరియా ఒక ప్రదేశంలో వున్నప్పుడు ఆ ప్రాంతమంత డి. డి. టి. స్ప్రే చేయించి, (ఇళ్లూ, పరిసరాలూ), ప్రతివారికీ నెత్తురు పరీక్ష చేసి రోగు లందరినీ కనుగొని వైద్యం చెయ్యటం ప్రభుత్వపు బాధ్యత. జాతీయ మలేరియా నిర్మూలన పథకం క్రింద వారు ఇలా చేయవలసి వున్నది. మీరు మీ ప్రాంతంలోని ఆరోగ్య శాఖ వారికి తెలియజేయటం చాలా అవసరం.

.. ఎస్. హైదరాబాద్–37

నా వయస్సు 42 స.లు. 1 సం. క్రితం పక్షవాతం వచ్చింది. చెయ్యి మాత్రం ... వుపయోగంలోకి

...యా'

...

...కారం

వ్యాయా

... ...కులలోను,


..యుర్వేదపు మాత్రాల..ను చేయవచ్చును. నెత్తురు, మూత్ర పరీక్షలు తరచూ చేయించుకోవటం అవసరం.

కె. ఎల్. తిరుపతి


నా వయస్సు 26 సం.లు. 15 వ సం. నుంచీ నడుము, కాళ్లు నొప్పులు ఎక్కువగా ఉన్నాయి. మోకాళ్లు, చేతులు నిద్ర లేవగానే, ఎక్కువగా నొప్పిగా ఉంటున్నాయి.

★ ఈ లక్షణాలు ''రుమటాయిడ్ ఆర్త్రైటిస్'' తెలియ చేస్తున్నాయి. నొప్పులు వున్న కీళ్లు ''దారపుకండె'' ఆకారములో వుంటాయి. ఈ లక్షణాలు వున్నవారు ఓర్పుగా మందులు వాడవలసి వుంటుంది. ''ట్రయామ్సినోలోన్'' మాత్రలు, ''మిల్లీ కార్టిన్'' మాత్రలు రోజుకు రెండు చొప్పున పది రోజులపాటు వాడాలి. వాడిన తరువాత క్రమంగా తగ్గిస్తూ రావాలి. ఒకేసారి మందులు నిలపకూడదు.

వింత కవలలు :



పెన్సిల్వే... రాష్ట్రం... ఇద్దరు కవలలు... పై చిత్రంలో శస్త్ర చికిత్స...



..సుపత్రిలో యిటీవల తల్లి గర్భంనుంచి కలిసిపోయి పుట్టిన ...రా వేరుచేశారు. ఈ ఆడపిల్లల పేర్లు క్లారా, ఆల్టాగ్రాడిజ్. తరువాత వారిద్దర్నీ చూడవచ్చును.



పాతబట్టలకు సరికొత్త రూపం


ఎలా సాధ్యమో సింగర్ చూపిస్తుంది... మెరిట్* కుట్టు మెషీన్‌తో

ఇది నిజంగా తమాషాయే మరి! మీకు ఓ చక్కని తలంపుతోపాటు, ఓ మెరిట్* కుట్టు మెషీన్ కూడా ఉంటే...చూడండి మీరేం చేయగలరో మరి. కొద్దిగా లేస్, ఓ రంగు రంగుల డిజైన్ గుడ్డ లేక వెలిసిపోయిన ప్రింట్స్‌ను సరికొత్త ముదురు రంగు ప్రింట్స్‌తో జతగూర్చండి. ఉన్నట్టే అందాలు చిందే సరికొత్త డ్రెస్ మీ ముందుంటుంది. దాంతోపాటే మీ ఇతర అవసరాల కొరకు డబ్బు కూడా ఆదా అవుతుంది.

మెరిట్ కుట్టు మెషీన్ రకరకాలుగా ఆదా చేసేందుకు తోడ్పడుతుంది. అది మీ దగ్గర లేకపోతే, కొనేందుకు ఇదే మంచి తరుణం. ఒకవేళ మీరు ఒక్క సారిగా కొనలేకపోతే దీని ఖరీదును సులభ వాయిదాలలో చెల్లించవచ్చు కూడా. మీ కుట్టు మెషీన్ ఖరీదును ఎంత త్వరగా తిరిగి రాబట్టుకోవచ్చునో ఆలోచిస్తే మీకే ఆశ్చర్యం వేస్తుంది. ముందు ముందింక అంతా ఆదాయే మరి!

మేము ప్రపంచానికే కుట్టుపని నేర్పాము
ఇది లోకవిదితమే

సింగర్



*సింగర్ కంపెనీవారి ట్రేడ్‌మార్క్.

CHAITRA-SM-53 TEL

రామయతండ్రి

క్యారెక్టర్ నటుడు సత్యనారాయణ నట జీవితంలో మరొక మలుపును తెచ్చే పాత్ర కౌముదీ పిక్చర్స్ వారి "రామయతండ్రి" చిత్రంలో లభించింది. కరుణరస ప్రధానమైన రామయ్యగా సత్యనారాయణ ఆద్యంతం అసాధారణంగా నటించాడు. మన హీరో లెవరికీ తీసిపోడు సత్యనారాయణ అని నిరూపించే పాత్ర యిది. మంచికి ప్రతినిధిగా, మానవత్వానికి పెన్నిధిగా వుండే రామయ్యగా సత్యనారాయణ అద్భుతంగా నటించాడు.

"రామయతండ్రి" చిత్రానికి మల్లెమాల మాటలను, పాటలను రాశారు. మాటలు మధురంగా వున్నట్టు, పాటలు మనోహరంగా వున్నట్టు వస్తున్న వార్తలు నిజాలే. మల్లెమాలకు సహజ కవిత పుట్టుకతో వచ్చిన విద్య. మల్లెమాల కలానికి పదును ఎక్కువ.

"రామయతండ్రి" చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు. వర్త్ వున్న మనిషి అని మరొకసారి నిరూపించే చిత్రం యిది. ఇందులో ప్రభ, రంగ, రాజబాబు, మీనాకుమారి, అపర్ణ, పుష్పకుమారి, ముక్కామల, రావికొండలరావు మరియు జయంతి ముఖ్య పాత్రలను పోషించారు.



"రామ్-రహీం"లో ఒక దృశ్యం

సంగీతానికి సత్యం, ఛాయాగ్రహణానికి కె. ఎస్. ప్రసాద్ అధినేతలై యుండ, ఆ శాఖలు శోభించకుండా వుండగలవా ? నిర్మాత ఎం. ఎస్. రెడ్డికి ధన విజయాన్ని, ఘన విజయాన్ని తెచ్చి పెడుతుంది.

విజయనిర్మలకు రెండు రకాల పాత్రలు

రవిరాజ్ కంబైన్స్ నిర్మిస్తున్న "సంతానం – సౌభాగ్యం" చిత్రం పదమూడు రీళ్ళు తయారైనట్టు, నిర్మాత కేశన జయరామ్ చెప్పారు. ఈ చిత్రానికి డి. ఎస్. ప్రకాశరావు దర్శకుడు. "మరపురాని తల్లి" ద్వారా విషయం వున్న వ్యక్తిగా నిరూపించుకొన్నాడు, ఈ చిత్రం ద్వారా మరింత పెరగడానికి కృషి చేస్తున్నాడు.

"సంతానం – సౌభాగ్యం" చిత్రంలో కృష్ణ ధరిస్తున్న వేషంలో విశిష్టత వున్నదట. రెండు రకాల పాత్రలను విజయనిర్మల విశిష్టంగా పోషిస్తున్నదట.



భాగ్య నగరంలో నటరత్న స్టుడియో

ఆంధ్రుల రాజధాని నగరంలో స్టుడియో నిర్మించడానికి, 'నటరత్న' రామారావు నిర్ణయించారు. మన ప్రభుత్వం యిచ్చిన సదవకాశాన్ని యిప్పుడు వాడుకోకపోతే, మరెప్పుడూ భాగ్య నగరంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి పొందదేమో అనెడి సంశయం నందమూరికి లేకపోలేదు.

కొన్నేళ్ళనాడు హై. ... రామకృష్ణ స్టుడియోకి అ... ...షయం జన ... ప్రశ ... ప్రోత్సాహ పుత్సాహాన్ని ముఖ్య పట్టణంలో ఎప్పుడో వెలసియు... ఇప్పుడు ... కొన్నారు. ఆ ... నందమూరి ...

భీమకవిగ ...

ఈమధ్య ... "రాము... రాముడు" సెట్లో కల... నే వెళ్ళినవేళకు దా... వందమంది అభిమానులు ఆయనచెంత వున్నారు. అందరికీ చిరునవ్వు లొలికించే సౌమ్యంతో, అడిగిన ప్రశ్న లన్నిటికీ వుచితరీతిగా సమాధానం యిచ్చారు.

నందమూరికి మళ్ళీ యవ్వనదశ ప్రారంభమయినదా అనిపించేంతగా ఆయన రూపం కనిపించింది. చాలా స్లిమ్‌గా అగుపించారు. ఆరోజు రామారావు — వాణిశ్రీ పాల్గొన్న పాటను దర్శకుడు గోపీనాథ్ చిత్రీకరించారు. అందులో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చెయ్యడం ప్రత్యేకత.

"దాన వీర శూర కర్ణ" చిత్రం ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని అన్నారు. మొదట షెడ్యూలులో యిరవై పాటలుండగలవనిచెప్పారు. కొండవీటి వెంకటకవిగారి రచనా రమణీయతను శ్లాఘించారు.

అది ఆరంభమయ్యేలోగా చిరంజీవి. బాలకృష్ణ చేత "వేములవాడ భీమకవి" పాత్రను పోషింపచెయ్యడానికి నిశ్చయించారు. కథను, ట్రీట్‌మెంటును తానే సమకూర్చగలనని చెప్పారు.

కొత్తతరహా చిత్రం

ఆంధ్రులు గర్వించదగ్గ కొత్తతరహా చిత్రంగా మారుతీ ప్రొడక్షన్స్‌వారి "బాబు"ను చూచిన ప్రతి వ్యక్తి కొనియాడుతున్నారు. ఇంతవరకు తెలుగులో వచ్చి ...త్రాలన్నిటిసీ యిది తలదన్నే విధంగా వున్న ... వుతున్నా... ఎందులో మించివున్నదో తెలుసు... ...ను.

... నిర్మాణం చూచి స్వర్గలోకమా అనిపిస్తు... ...క కళా దర్శకుడు ఫీల్ అయ్యాడు. పాట ... హాయిగా ... ...యి అని ఒక ...య ...భను పదే ప...

... దంలో, ...బాలం ... అగ్రవటి నటించిం... వండవ స్థానాన్ని లక్ష్మికి యివ్వాలి. తరువాత రాజబాబు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, నిర్మల, మురళీమోహన్ ఎవరి పాత్రలకు వారు పూర్తి న్యాయం చేశారు.

దర్శకుడు రాఘవేంద్రరావుకు పేరు, ప్రతిష్ఠలను, నిర్మాత కుమార్‌కు లక్ష్మీకటాక్షాన్ని యివ్వగల చిత్రం "బాబు"

"రామయ తండ్రి"లో రంగనాథ్, ప్రభ



చిల్లరదేవుళ్లు - కొత్తవాళ్లు !

శ్రీ కాకతీయ పిక్చర్స్ (వరంగల్) వారి ''చిల్లరదేవుళ్లు'' చిత్రం నవంబరు ఒకటిన ప్రారంభమై, డిశంబరు ఒకటినాటికి షూటింగును పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలో నటించడానికి కొత్తవాళ్లు కావాలి అని ప్రకటించినప్పుడు, అందరూ యిలా చేసి, చివరకి పాతవాళ్లతోనే చిత్రాలను పూర్తి చేసేస్తున్నారని వ్యాఖ్యానించాను. ప్రకటన ప్రకారం యిందులో 30 మంది కొత్త కళాకారులను దర్శకుడు శ్రీ టి. మాధవరావు తీసుకొన్నారు. వీరందరూ నాటకానుభవం వున్నవాళ్లు గావడంచేత, యిచ్చిన పాత్రలకు న్యాయం చేకూర్చారని దర్శకుడు చెప్పారు.

''చిల్లరదేవుళ్లు'' చిత్రానికి కథ, మాటలను ~~సి రంగాచార్య రాశారు. సంగీతాన్ని మహ ~~ఛాయను యోగానంద్ నిర్వహించారు. ఈ ~~ కాంచన వనజ పాత్రను అద్భుతంగా ~~షించినట్టు వార్త. ముఖ్య భూమికలను ప్రభాకర రెడ్డి, సావిత్రి, రమాప్రభ, త్యాగరాజు, భానూ ప్రకాశ్, రాజేశ్వరి ధరించారు.

నూతన నటీనటులలో ప్రాధాన్యత వున్న పాత్రలను పోషించినవాళ్లు : వినయకుమార్, ఉమా భారతి, రామకృష్ణారావు, బి. రాజశ్రీ, ఎమ్. ఎమ్. ఖాన్, నరశింహారావు, మీనా, కె. వి. రమే ~~, నిరంజన్,

ఏమయినా మాధవరావు కార్యసి ~~ ~~పించాడు. క్రొత్త ప్రయత్నం జయమగుగ ~~

రెడ్డికి బలే కథ దొరికింది

.వి.ఎస్.ఆర్. ~~

చూడడం

~~

~~స్తారు.

~~డానికి

అక్క ఆ ~~

చెల్లెలు కో~~ ఉంటుంది. ఈ యిద్ద ~~ ఎవరికి బావ దక్కుతాడో, దక్కని వనిత ఏమవుతుందో వనెడి సంశయాలను కథకుడు కిరణ్ ఎలా తీర్చాడో!

నే చూసినంతవరకు ''ఉత్తమురాలు'' చిత్రం గూర్చి రెండు వాక్యాలు వ్రాస్తాను. ఈ చిత్రానికి దర్శకత్వం నెరవుతున్న శ్రీనివాసరెడ్డిది గట్టి బుర్రని, పైకొచ్చే బుర్ర అని చెప్పగలను. మాటల రచయిత కిరణ్ (కొత్తవాడు) కలంలో మంచి సిరా వున్నదని నిరూపించాడు. దేవరాజ్‌కు ఛాయాగ్రహణం, రాఘవులుకు సంగీతం యివ్వబడింది.

''ఉత్తమురాలు'' చిత్రంలో నటిస్తున్న జగ్గయ్య, గుమ్మడి, జయంతి, విజయలలిత గూర్చి ఎంతయినా రాయొచ్చు. సహాయ పాత్రలను ప్రభాకరరెడ్డి, రాజనాల, ముక్కామల, టి. కృష్ణ పోషిస్తున్నారు. హాస్యత్రయం నాగేష్—రమాప్రభ—పద్మనాభం కనిపించినప్పుడల్లా నవ్వులవర్షం కురుస్తుంది. ఇతర పాత్రలకు రాజశ్రీ, సురభి బాల సరస్వతి, నాగమధ వున్నారు.

జమిందారు గుమ్మడి

నవత చిత్రవారి ''జమిందారుగారి అమ్మాయి'' చిత్రం గూర్చి కొంత రాస్తాను. ఈ చిత్రంలో లేదు అనలేని ధర్మదాతగా గుమ్మడి గొప్పగా నటించారు. అడిగినవాడికల్లా దానం చేసి, అయినవాళ్లకు ఏమీ మిగల్చలేక, కన్న కూతురి కష్టార్జితంపై జీవితాన్ని సాగించవలసిన ధర్మ ప్రభువుగా గుమ్మడి ఘనంగా నటించారు. మనకున్న వుత్తమోత్తమ కళాకారులలో గుమ్మడి ఒకరు. ఆయనెన్నో వుత్తమ పాత్రలను పోషించారు. ఇందులోని జమిందారు పాత్రలో కొత్త గుమ్మడి కనిపిస్తారు.

''జమిందారుగారి అమ్మాయి''గా శారద సహనాన్ని, శీలాన్ని తన నటనలో చక్కగా చూపెట్టింది. ముఖ్య పాత్రలను రంగనాథ్, రావి కొండలరావు, గిరిబాబు, అల్లు రామలింగయ్య, మమత, గిరిజారాణి, సారధి, కృష్ణకుమారి, టి. జి. కమల వుచితరీతిగా పోషించారు, రాజబాబు వేషం చిన్నదే అయినా, నవ్వించేదిగా వున్నది. ఈ చిత్రానికి సంగీతం శ్రీనివాసరావు దర్శకుడు. చిత్రీకరణలో గజిబిజి లేకుండా కథను సాఫీగా నడిపించారు. మాటలను



''బాలనాగమ్మ''లో ఒక దృశ్యం

డి. వి. నరసరాజు రాశారు. పవిత్రత, శుభ్రత వుండే మాటలు వినిపించాయి. జి. కె. వెంకటేష్ సంగీతంలో మూడు పాటలు హిట్టవుతాయి. ఈ చిత్రానికి ఎన్. కృష్ణంరాజు నిర్మాత; డి. శ్రీరంగరాజు, ఆర్. విజయరామరాజు సహ నిర్మాతలు.



''దిల్ దీవానా''లో జైబాధురి

ఏ. వి. ఎమ్. నిర్మించే మూడు వర్ణ చిత్రాలు

ఏ. వి. ఎమ్. ప్రొడక్షన్స్ వరుసగా మూడు వర్ణ చిత్రాలను తెలుగులో తలపెట్టింది. ఒక చిత్రం షూటింగు డిశంబరు నాలుగున ప్రారంభమైంది. ఆంధ్రుల అగ్రనటి వాణిశ్రీతో రామకృష్ణ నటిస్తున్న మొదటి చిత్రమగు దీనిని దుర్త — భగవాన్ డైరెక్టు చేస్తున్నారు. సహాయ పాత్రలను సావిత్రి, కాంతారావు, కన్నడ మంజుల పోషిస్తున్నారు. 'నోము' చిత్ర రచయిత నంది దీనికి మాటలను సమకూర్చారు.

పౌరాణిక చిత్రములను ప్రజారంజకంగా రూపొందించగల సి. హెచ్. నారాయణమూర్తి దర్శకత్వంలో వాణిశ్రీ, రామకృష్ణ ప్రధాన జంటగా నటించనున్న జానపద చిత్రం మార్చిలో ప్రారంభమవుతుంది.

పైన పేర్కొన్న రెండు చిత్రాలు పూర్తి కాగానే, గ్లామర్ హీరో శోభన్ నటించే చిత్రం సెట్స్‌కి వెళుతుంది.

"కొల్లేటి కాపురం"

అభ్యుదయగామిగా, నవ్యత వాంఛించే మనిషిగా తిలక్‌ను పేర్కొనవచ్చు. దేశ సంక్షేమాన్ని ఆశించే కథావస్తువు, సామాజిక వికాసాన్ని వాంఛించే విషయం తిలక్ నిర్మించే చిత్రాలలో కనిపిస్తుంది.

ఎస్. ఏ. మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "కొల్లేటి కాపురం" పై నుదహరించిన కోవకు చెందిన వస్తువును గొనియున్నది. ఈ చిత్రం షూటింగు పక్షం రోజులపాటు కొల్లేటిలో నిర్విఘ్నంగా జరిగింది.

ఈ చిత్రంలో పశువుల ... కృష్ణ ... తరువాత పాత్రను పోషిస్తున్నారు. మన నేస్తంగా ప్రథ... నటించే యీ చిత్రంలో ... కరరెడ్డిది అమాయకుడి పాత్ర. ఇతర ముఖ్య భూమికలను సత్యనారాయణ, త్యాగరాజు, మాడా, అపర్ణ ధరిస్తున్నారు. ఈ చిత్రానికి పెండ్యాల సంగీతాన్ని, స్వామి ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. యువ రచయిత శివానంద్ రాసిన సంచలనాత్మక కథ "కొల్లేటి కాపురం"ను బుజ్జి, శ్రీమన్నారాయణ చలన చిత్రంగా నిర్మిస్తున్నారు.



"దేవుడు చేసిన పెళ్లి"లో ఒక దృశ్యం

బలిపీఠంపై పలువురి అభిప్రాయం

... శంకర్ ఆర్ట్ పిక్చర్స్ వారి "బలిపీఠం" చిత్రాన్ని ... చాలామంది చూశారు. అందరికీ నచ్చినట్టు తెలిపింది. నవలకు ఎంత ఆదరణ లభించిదో, దానికి పదింతలు అధికంగా చిత్రానికి అభినందనలు లభిస్తాయని, చిత్రాన్ని చూచిన విమర్శకులు అన్నారు.

గుంటూరు కళాశాలకు చెందిన ఒక విద్యార్థిని బలిపీఠం చిత్రం గూర్చి చాలా గొప్ప అభిప్రాయాన్ని వెల్లడించింది. ఆమెకు శోభన్‌బాబు నటన అద్భుతంగా వున్నదట. దాసరి రా... క డైలాగులు ధనుష్కళ్లా...

ప్రసాద్ ... కార్మికుడు యిలా ... ఎన్నో శోభన్‌బాబు ... ఆయన నటన ... యింట్లో జరి... ఒక ప్ర... దాసరి రచ... కొన్నారు. ... శేషగిరిరావు, ... నందించాడు. ప్రజ... పని చేస్తారు.

అక్కినేని వచ్చారు!

ఆంధ్రుల అగ్రనటుడు అమెరికాలో రెం... మాసాలు మకాం వుండి, డిశంబరు పదిన భాగ్యనగరానికి వచ్చారు. వచ్చినరోజున హైద్రాబాదు విమానాశ్రయం వేలాది అభిమానుల ఆనంద పలకరింపులతో మిన్నుముట్టింది. ఇటీవల యింత పెద్ద స్వాగతం ఎవరికీ జరగలేదేమో అనిపించింది.

హీరో నాగేశ్వరరావుకు ప్రజలలో వున్న అభిమానాన్ని ఎవరూ పంచుకోలేరు అనేది నిజం ...

య... పథకం!

... మార్చి నుండి 'నటసామ్రాట్' తన చిత్రాల షూటింగులో పాల్గొంటారని ... యవ్వనంగా ... రోగా ... మరువ ... దేవదాసు'

పది ... ల హీరో!

శ్రీనివాసుడు పుట్టిన శుభవేళ, రామకృష్ణ జాతకాన్ని మార్చివేసింది. నూతన గృహం రామకృష్ణ ఆంతస్తును అధికం చేసింది. ఈ రోజున రామకృష్ణకు పది చిత్రాలు వున్నాయి. పెద్ద సంస్థల నుండి పిలుపు వస్తున్నది. ఇప్పుడొచ్చిన యీ సదవకాశాన్ని యితగాడు సద్వినియోగం చేసుకుంటే, 1975 నాటికి ప్రజలలో ప్రత్యేక స్థానాన్ని పొందగలడు. అగ్రనటి వాణిశ్రీ, ఎవర్ గ్రీన్ జమున సరసన నటిస్తున్నాడు.

రామకృష్ణ పరిశ్రమకు వచ్చి దశాబ్దం దాటింది. ఎన్నో చిత్రాలలో నటించారు. ఏ పాత్ర ధరించినా, దానిని చెడగొట్టలేదు. మంచితనం వున్న మనిషి. పెద్దరికాన్ని గౌరవించే మనిషి. బాధ్యత తెలిసి ప్రవర్తించే మనిషి. అనవసర ఆర్భాటాలు చెయ్యని మనిషి. ఇన్ని సుగుణాలు వున్నాయి గాబట్టే, యీనాటికైనా ఈతని దయ ఏర్పడింది.



పి.యస్.ఆర్. పిక్చర్స్‌వారి "మాయా మశ్చీంద్ర" షూటింగ్ సందర్భంగా తీసిన చిత్రం

రాఘవ ధైర్యం !

ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అధినేత అగు రాఘవను ధైర్యానికి అగ్రజుడు అని చెప్పడం ఎంతేని సమంజసం. ఇలా అనడానికి కారణం లేకపోలేదు.

కథలు రాసే వ్యక్తిని, మాటలను సమకూర్చే మనిషిని, పాటలను సృష్టించే కవిని అమాంతంగా దర్శకుడ్ని చేశాడు రాఘవ. తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నాడు, రాజశ్రీ.

గత వారం "చదువు—సంస్కారం" చిత్రాన్ని చూశాను. కథ నేటి సమాజానికి కనువిప్పు కలిగించే అంశాలను గొనియున్నది. సంసార పక్షంగా సాగిన యీ కథలో సంఘాన్ని తూర్పార పట్టిన అంశాలు కూడా యిమిడివున్నాయి. దర్శకుడిగా రాజశ్రీ ఎంత

…ో, అతగాడు తీసిన కొన్ని షాట్లు నిరూ

పాత్రధారుల ప్రసక్తి వస్తే, ముందు సత్యనారాయణ గూర్చి చెప్పక తప్పదు. తరువాత గుమ్మడిని పేర్కోనాలి. మూడవ స్థానం రంగనాథ్‌కి యివ్వాలి. కథానాయికగా నటించిన సునందభార్గవికి నాలగవ స్థానాన్ని యివ్వాలి. శుభ తనకిచ్చిన వేషంలో శోభించింది. రమేష్‌నాయుడు సమకూర్చిన సంగీతంలో కొత్త పుంతలు కనిపించాయి.

రాఘవ ధైర్యం కొనియాడదగినది. రాజశ్రీ పనితనం ప్రశంసనీయంగా వున్నది.

"చీకటి వెలుగులు" !

రంజిత్ మూవీస్ నిర్మించే భారీ రంగుల చిత్రం "చీకటి వెలుగులు" నటుడిగా కృష్ణ జీవితంలో కొత్త అధ్యాయాన్ని సృష్టించగలదని విజ్ఞులు వెల్లడించారు. అగ్రనటి వాణిశ్రీ అసాధారణంగా నటించి నట్లు అభిజ్ఞుల అభిప్రాయం. రాజబాబు వేషం ప్రేక్షకులను గిలిగింతలు పెట్టగలదని కొందరన్నారు. సూర్యకాంతం పాత్ర పోషణ ప్రత్యేకంగా వున్నదని మరికొందరన్నారు. సత్యనారాయణ గొప్పగా చేసి నట్లు వార్త.

నిర్మాత రంజిత్ కుమార్ ఎక్కడా కాంప్రమైజు గాకుండా, చిత్రాన్ని సర్వాంగ సుందరంగా రూపొందిస్తున్నట్లు వస్తే వార్త సత్యదూరం కాదని రషస్ చూసిన రసజ్ఞులు చెప్పారు. చక్రవర్తి సంగీతం, ముళ్లపూడి రచన, మోహన కళ, ఆత్రేయ పాటలు ఒకదాంతో మరొకటి పోటీ పడ్డాయి అన్నారు.

ఇందరి మెప్పును బడసిన "చీకటి వెలుగులు" చిత్రానికి దర్శకత్వం నిర్వహించిన దెవరో తెలుసా ? ప్రేమనగర్ ఫేమ్ కె. ఎస్. ప్రకాశరావుగారు. ఆ చిత్రం ఎంత ప్రజాదరణకు పాత్రమైందో, దానంత యీ చిత్రం కూడా అవుతుంది అన్నారు సినిమా చూచిన ప్రేక్షకులు.

([illegible] పేజీ చూడండి)



"వో మై నహీహూం"తో ఒక దృశ్యం

సీరియల్
అహం – అనురాగం
జి. పరిమళాసోమేశ్వర్

(గత సంచిక తరువాయి)

"ఐతే మిమ్మల్ని చూడటానికి వస్తున్నది నేనేనని మీకు తెలుసన్నమాట."

"తెలిసే కలుసుకోమని వ్రాసేను."

"అబ్బ పాపం ! అక్కడికి యింకెవరినన్నా అయితే కలుసుకోమని వ్రాయనట్లు — నామీద అంత అభిమానమా మీకు ?"

"నాకు మీమీద అభిమానం ఉందో లేదో తెలుసుకున్నందువల్ల మీకు ఏం లాభం ?"

"లాభం ఉంది కాబట్టే అడుగుతున్నాను. చెప్పండి."

"ఏమిటో ఆ లాభం ?"

"ముందు మీరు నా ప్రశ్నకు జవాబు చెప్పండి. తరువాత నేను మీ ప్రశ్నకు జవాబు చెప్తాను."

"చెప్పక తప్పదంటారు."

యిమ్మాటికి"

"ఐతే చెప్తున్నాను వినండి. మీరంటే నాకు చాలా అభిమానం."

"నిజంగా ? నమ్మవచ్చునా ?"

"మై గాడ్! నిజం చెప్తున్నా నమ్మకపో నేనేం చేసేది ?"

"సరే. అయితే మరి మీకు నామీద అభిమానం ఉందనటానికి నిదర్శనాలేమిటి చెప్పండి. కేవలం మాటలతో మోసపోయే మనిషిని కాదు నేను. మీ మాటలు నిజమని నమ్మటానికి నిదర్శనాలు కావాలి నాకు."

"నిదర్శనాలా ? చెప్తాను వినండి. మనిద్దరికీ మొట్టమొదట పరిచయం అయింది ఎక్కడ ?"

"జూలాజికల్ పార్కులో"

"కరెక్ట్... ఆ రోజు రాత్రల్లా నాకు నిద్ర పట్టలేదు. ఆ రోజే కాదు. కనీసం పది రోజుల వరకైనా నాకు తిండి రుచించలా. నిద్ర పట్టలా. పట్టినా అన్నీ కలలే ! ప్రతి కలలోనూ యీ అమ్మాయిగారే ప్రత్యక్షం... ! ఇది మొదటి నిదర్శనం !"

ఆమె కళ్ళు ఆనందంతో మిలమిల మెరిసినయ్.

"నిజంగానా ? ఆ సంఘటన... మిమ్మల్నికూడా అంతగా కదిలించిందా ?" అంది.

"'మిమ్మల్నికూడా' అంటే అర్థం ? ఐతే మిమ్మల్నికూడా కదిలించిందన్నమాట !"

ఇద్దరూ నవ్వుకున్నారు.

"మరి రెండవ నిదర్శనం ఏమిటో చెప్పండి" అంది కళ్ళు అందంగా తిప్పుతూ శ్యామల.

"మీ కాలేజీకి నేను వచ్చిందెందుకనుకున్నారు ? ఉద్యోగం కోసం కాదు. మీ కోసమే !"

"రవీ ! నిజమా ?"

"ఔను శ్యామలా ! ఆ రోజు కాలేజీకి వచ్చింది మీకోసమే మీకోసం వచ్చేవరకు ఆ నెలరోజులూ నేను ఎంతగా మధన పడ్డానో, ఎన్ని రకాలుగా ఆలోచించి తల బద్దలు కొట్టుకున్నానో చెప్తే మీకు అర్థం కాదు. మిమ్మల్ని మొట్టమొదటిసారి కలుసుకున్నప్పుడు... మీ శరీరాన్ని తాకినప్పుడు నాలో కలిగిన ఆ అందమైన జలదరింపు... యీనాటికీ నా మనసులో శాశ్వతంగా ఉండిపోయింది. మీ ముఖంలోని వర్చస్సు, నిష్కపటంగా, నిగర్వంగా మీరు మాట్లాడిన తీరు నన్నెంతో ముగ్ధుణ్ణి చేసింది. సాధారణంగా ఎక్కువ చదువుకున్న అమ్మాయిల్లో లేని ఏదో సరళత్వం, వాత్సల్యం మీ ముఖంలో, మాట తీరులో నాకు కనిపించినయ్. నేను పెళ్ళంటూ చేసుకుంటే మీలాంటి అమ్మాయినే చేసుకుందామనుకున్నాను కొన్నాళ్ళు. తరువాత మిమ్మల్నే ఎందుకు చేసుకోకూడదు ? అనుకున్నాను. ఒకానొక ఆవేశంలో, క్షణికమైన దౌర్బల్యంలో ఉచితానుచితాలన్నీ మర్చిపోయి మీతో నా ప్రేమ చెప్పాలని వచ్చేను. కాని ఆ కాలేజీ వాతావరణంలో, మిమ్మల్ని మీ ఉద్యోగపు హోదాలో చూసేక నాకు మీతో యీ విషయాలన్నీ మాట్లాడే ధైర్యం లేకపోయింది. నేను చాలా బీద కుటుంబంలో నుండి వచ్చినవాడిని. బియ్యే ఒక పార్టు పూర్తి చేయనివాడిని. గుమాస్తా ఉద్యోగం చేస్తున్నవాడిని. మీకూ, నాకూ ఏమిటి పొంతన ? అనుకున్నాను. మీరారోజు నాతో మాట్లాడిన 'తీరు' కూడా మిమ్మల్ని నాకు చాలా దూరం చేసింది. మన యిద్దరి మధ్య గల యీ అంతరాలను గురించి ఆలోచిస్తున్న రోజుల్లోనే మీరు చదివిన కథను వ్రాసేను. మీ దగ్గరనుండి ఆ కథను గురించి వ్రాసిన ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరంలోని మీ పేరును, అడ్రెసును చూసేక ఆనందం పట్టలేకపోయేను. కనీసం యీ రకంగానైనా నా మనసులోని కోరికను మీకు వెల్లడి చేసే అవకాశం లభిస్తుందని నన్ను ఇక్కడ కలుసుకోమని వ్రాసేను. నా మనసులో ఉన్న విషయాన్ని స్పష్టంగా చెప్పివేసేను. నా మాటలు మీకేమైనా బాధ కలిగిస్తే క్షమించండి" అంటూ ముగించేడు రవి.

అతని మాటలు వింటుంటే ఎందుకో ఆమె కళ్ళు చెమ్మగిలినయ్.

తల వంచుకుని అతని పాదాలవంకనే చూస్తూ కూర్చుంది శ్యామల.

కొద్ది నిమిషాలు నిశ్శబ్దంగా ఉండిపోయేరిద్దరూ.

రవే మొదట మాట్లాడేడు. "శ్యామలా ! ఏమిటి ఆలోచిస్తున్నారు ?" అనడిగేడు.

"ఏమీలేదు." తల వంచుకునే సమాధానమిచ్చింది శ్యామల.

"నా మాటలు మీకు అప్రియంగా ఉన్నట్లయితే వాటిని మర్చిపొండి. మనం స్నేహితులుగానే విడిపోదాం."

"ఒకవేళ ప్రియంగా వున్నట్లయితే ?" అంది ఓరకంట అతనిని చూస్తూ.

రవి నవ్వేడు.

"ద్వేషం యొక్క ఫలితాలు ఎన్నోరకాలుగా వుండవచ్చు. కాని ప్రేమయొక్క ఫలితం ఎప్పుడూ ఒకేరకంగా వుంటుంది."

"ఏమిటో అది ?"

"అనుబంధాన్ని పెనవేయటం..."

"ఐతే యీ అనుబంధాన్ని యిలాగే వుండనీయండి..." అంటూ అతని చేతికి తన చేతి నందించింది.

"శ్యామలా ! నిజమా ? బాగా ఆలోచించుకునే మాట్లాడుతున్నారా ?" అన్నాడు ఆమె చేతిని తన రెండు చేతులలోకి తీసుకుంటూ రవి.

"మీరు యిన్నాళ్ళూ నాగురించి ఎంతగా ఆలోచించేరో, మీగురించి నేనుకూడా అంతగా ఆలోచించేను. మనం ఒక వ్యక్తిని గురించి మంచిగాని, చెడుగాని గాఢంగా ఆలోచిస్తుంటే, ఆ ఎదుటి వ్యక్తి ఎన్నివందల మైళ్ళ దూరంలోనున్నా మన భావాలను "సైకలాజికల్ వేవ్స్" ద్వారా స్వీకరించి, తిరిగి అదేరకంగా మన గురించి ఆలోచిస్తాడని మనస్తత్వవేత్తలు చెపుతారు. ఆ విషయం నిజమేనని మన యిద్దరి అనుభవాలూ చెప్తున్నయ్."

"మీకు జూవాలజీయేకాక సైకాలజీ కూడా బాగానే వచ్చునన్నమాట !"

"జూవాలజీ వృత్తికోసం నేర్చుకున్న విద్య. సైకాలజీ హాబీకోసం చదువుకున్న పట్టక్కు."

"నాలో ఏముందని మీరు నన్ను అభిమానించేరు ? ఆ రోజు మొదటిసారిగా మనం కలుసుకున్నపుడు మీతో చాలా పెడసరంగా కూడా మాట్లాడేను. అందుకు నిజంగా నేను బాధ పడుతున్నాను."

"అందుకు మీరు బాధపడనవసరం లేదు. సంతోషించాలి. మీరు నా స్త్రీత్వాన్నే గుర్తించినట్లు, నా అందచందాలేవీ పట్టించుకోనట్లు నిర్లక్ష్యంగా, పెళుసుగా మాట్లాడటం వల్లనే నా మనసులో మీకు గౌరవమైన స్థానాన్ని యిచ్చేను. మామూలు మగవాళ్ళయితే ఆ సమయంలో వెకిలి



చూపులు చూడటం, వంకర నవ్వులు నవ్వటం, అతి చొరవ తీసుకుని మాట్లాడటం చేసేవారు, వీరుకూడా అందరిలాగా ప్రవర్తిస్తే వీరిలో నాకు ప్రత్యేకత యేమీ కనపడేది కాదు. మిమ్మల్ని మరు క్షణమే మర్చిపోయేదాన్ని. నన్ను నిర్లక్ష్యం చేయటం వల్లనే ఎలాగైనా 'ఆ మనిషి ప్రేమను పొందాలి' అన్న కోరిక బలంగా నాటుకుంది నా మనసులో'' అంది శ్యామల.

"ఐతే మీరు చాలా చిత్రమైనవారు'' అన్నాడు రవి.

"ఔను. నా స్వభావం నాకే ఒక్కొక్కప్పుడు చిత్రంగా ఉంటుంది. చంద్ర అని చిన్నప్పటి నుండి నాకు తెలిసిన ఫ్రెండు ఒకతనున్నాడు. అతనిమీద నాకు ప్రత్యేకమైన ద్వేషం యేమీ లేదుగాని తనకు నామీద గల ప్రేమను ప్రకటిస్తూ అతను చూసే చూపులు, వేసే వేషాలు చూసేక అతనంటే ఒక ...ౌన చులకన భావం యేర్పడింది నాకు. అందుకే ...కి అతనిని అల్లుడిగా చేసుకోవాలని కోరిక ...అతనిని నా కంఠంలో ప్రాణం ఉండగా ...ల్లాడనని చెప్పేను. మా నాన్న అంతిమ కోరికను తీర్చలేకపోయేను.''

"పాపం. మీరు అతనిని కాదనటంలో తప్పు చేసేరేమో ననిపిస్తోంది. అతనికి మీమీద నిజంగా ప్రేమ ఉండేదేమో...''

"ఉండవచ్చు. కాని నాకు అతనిమీద ప్రేమ ఉండవద్దా?''

"మీకు మాత్రం అతనిమీద ప్రేమ లేదని నమ్మకమేమిటి? బహుశా మీ మనసులోని ప్రేమను మీరే ప్రెజుడిస్‌తో గుర్తించలేకపోతూ వుండివుండవచ్చు.''

"లేదు. నన్ను నేను పరిశీ... చుక...
...రిగింది. వి...
...గు...
కలిగిన ...
నాకెన్నడు...
శరీరాన్ని ఒ...
ఆ భావమే ...ంతో ... ...ప్ప... ...పి.
కుడిచేతి నాలుగువేళ్లను అతను ప...కుంటే తేలు కుట్టినంతగా బాధపడ్డాను. చివరకు ఆ నాలుగువేళ్లనూ నిప్పులోపెట్టి కాల్చుకునేవరకు నా మనసులోని అసహ్యం, బాధ చావలేదు.''

"శ్యామలా! నిజంగానే మీ మనసెంత చిత్రమైనది! మీ మాటలనుబట్టి చూస్తుంటే మీరు ఎంతో పట్టుదలగల మనుష్యులనీ, ఒక వ్యక్తిని ప్రేమించినా ద్వేషించినా ఆ భావాలు మీలో చాలా తీవ్రంగా పనిచేస్తాయనీ తోస్తోంది.''

"ఔను. నిజమే! ప్రేమ, ద్వేషం—రెంటినీ నేను చాలా సిన్సియర్‌గా, తీవ్రంగా ఫీలవుతాను. ఒకసారి మాట యిచ్చేనంటే ఆ మాటమీదనే నిలబడగల శక్తి నాకుంది.''

"ఆ శక్తి మీకేకాదు. నాకూ వుంది'' అన్నాడు రవి అర్థవంతంగా నవ్వుతూ.

"ఐతే ఇంకాయేం? భార్యాభర్త లిద్దరూ ఒక మాటమీద పట్టుదలగా నిలబడితే — ఆ సంసారం మూడు పువ్వులూ, ఆరు కాయల్లా వుంటుంది.''

జరిగిన కథ 4 : స్త్రీల కళాశాల లెక్చరర్ శ్యామల. విద్యార్థినులతో నెహ్రూ జూలాజికల్ పార్కుకు వెళ్లి వచ్చిన శ్యామల అక్కడ తనను ప్రమాదం నుంచి కాపాడిన అపరిచితుడిని మరిచిపోలేకపోతుంది. తనని పెళ్లి చేసుకోవాలనుకుంటున్న చంద్రకి భార్యగా ఊహించుకోవటానికే అసహ్య పడుతుంది శ్యామల. తనను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తి బి. ఎ. తప్పిన పేద నిరుద్యోగని తెలుసుకుంటుంది. చంద్ర ప్రేమను శ్యామల నిరాకరించడంతో వెంకటేశ్వరరావు గారి ఆరోగ్యం చెడి మరణించగా ఒంటరి దవుతుంది శ్యామల. తనను ప్రభావితం చేసిన కథా రచయిత రవి ఆమెను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తే అని శ్యామల తెలుసుకుంటుంది.

"శ్యామలా! నిజంగానా? మనిద్దరం ... భార్యాభర్తలు ... యిది కలకాదుకదా?''

"కలకాదు. కలలాంటి వాస్తవం! తియ్యని నిజం!''

"నాలో యే అర్హతలు చూసి మీరు నన్ను భర్తగా స్వీకరిస్తున్నారో...''

"మీరు నాకు నచ్చేరు. అదే మీ అర్హత!''

"శ్యామలా!''

"ఊఁ?''

"ఏదీ మరొక్కసారి. మరొక్కసారి చెప్పండి...''

"హూష్. '...' కాదు. నువ్వు అనాలి. నేను మీ కాబో... భార్యను...''

...గౌరవ...ం ... కాదుగా.''
...ర్లేదు. ప్రేమించాలి.
...లో దూరం వుంది.''
'రవీ' అని పిలవాలి.
...గిలించవద్దు.''
కాని వది
...న్ని ...లు, మర్యా
...''

...ష్ట...
తరువాత చీకటి... వరకు ఎన్నో కబుర్లు ...ప్పుకున్నారు. ఆ కబుర్లకు ఒక అంతూ పొంతూ లేదు. అర్థంపర్థం కూడా లేదు.

ఎన్నో సంవత్సరాలుగా ఒకరినొకరు ఎరిగి వున్నట్లు, మధ్యలో కారణాంతరాలవల్ల కొంత కాలం విడిపోయి తిరిగి కలుసుకున్నట్లు ఫీలయ్యేరు.

కొన్ని జన్మలుగా తామిద్దరూ భార్యాభర్తలుగా ఉన్నట్లు, ఆ జన్మలలోని జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నట్లు అనుభూతి కలిగింది వారిద్దరికీ.

చివరకు వీడ్కోలు తీసుకునేముందు ఆమెను దగ్గరకు తీసుకుని చిరుచీకటిలో తళతళ మెరిసి పోతున్న ఆమె కళ్లలోకి చూస్తూ ఆమె పెదవుల మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు రవి. "శ్యామలా! ఈరోజే మన ప్రథమం. దానికి గుర్తుగా యీ తియ్యని ముద్రను స్వీకరించు'' అంటూ.

శ్యామల మధురపారవశ్యంలో అతని చేతిని తీసుకుని తన గుండెకు హత్తుకుంది.

మర్నాడు సాయంత్రం రవి శ్యామల యింటికి వచ్చి కలుసుకునేటట్లు ఆమె అతనినుండి మాట తీసుకుంది.

"అన్నట్టు. నా ఆటోగ్రాఫ్ కావాలని ఉత్తరంలో వ్రాసేవుగా మరి తీసుకోకుండానే వెళ్లిపోతున్నావే?'' అన్నాడు రవి కొంటెగా.

"అంతకన్న చెరగని ముద్రను నా పెదవులమీద, నా మనసులోను వేసేరుగా. ఇంక మీ ఆటోగ్రాఫ్‌తో పని యేముంది రచయితగారూ?'' అంది శ్యామల.

అనుకున్నట్లే రవి మర్నాడు ఆరు గంటల ప్రాంతంలో శ్యామల యిల్లు వెతుక్కుంటూ అడ్రెసు చేతబట్టుకుని వచ్చేడు.

అతను వచ్చే సమయానికి రతీదేవిలా అలంకరించుకుని అతనికోసం ఎదురుచూస్తూ కూర్చుంది శ్యామల.

రవి వచ్చిన దగ్గరనుండీ తనవంకనే రెప్ప వాల్చకుండా చూడటం గమనించిన శ్యామల తృప్తిగా, గర్వంగా నవ్వుకుంది.

"ఏమిటలా చూస్తున్నారు?'' అంది మధురంగా నవ్వుతూ.

"ఏ అందాన్ని చూడటానికి నాకు భయంగా ఉంది శ్యామలా! యు ఆర్ టెర్రిబ్లీ బ్యూటిఫుల్'' అన్నాడు.

"అబ్బ. ఏం పొగడ్తలు! కథల్లోలా మాట్లాడకండి బాబూ!'' అంది మూతిని అందంగా విరుస్తూ.

"కథలు వాస్తవ జీవితానికి ప్రతిబింబాలేకదా! వాస్తవంగా ఫీలవని భావాలను కథలలో ఎలా వ్రాస్తాను?'' అన్నాడు రవి.

"అంటే కథలలోని పాత్రల భావాలన్నీ రచయిత 'ఫీ' లయినప్పుడే వ్రాయగలడంటారా? అనగా రచయిత అనుభవంలోకి వచ్చిన విషయాలనే కథలలో వ్రాయగలడని మీ అభిప్రాయమా?'' అంది శ్యా...

"ఆ భావాలు వాస్తవమైనవి అని అన్నాను కాని, రచయిత భావాలే అయి ఉండాలని అనటం లేదు. ఆ భావాలు ఎవరివో అయినా, తనవైనంతగా రచయిత ఫీలయి వ్రాసినప్పుడు కథలలో వాస్తవికత ఉట్టిపడుతుంది.'' అన్నాడు రవి.

"ఒక రచయిత ఎన్ని కథలు వ్రాసినా తన కథను లేదా, తన అనుభవంలోకి వచ్చిన విషయాలను వ్రాసినంత గొప్పగా మిగతా విషయాలను వ్రాయలేడనీ, ఒక రచయిత యొక్క "మాస్టర్ పీస్''లో తప్పక అతని స్వీయ చరిత్ర ఉంటుందనీ అంటారు. నిజమేనా?'' అంది శ్యామల.

"ఏం? ఇప్పుడా సందేహం నీకెందుకు వచ్చింది?'' అనడిగేడు రవి నవ్వుతూ.

"ఏంలేదు. మీ కథలో మీరు వ్రాసింది మనిద్దరిని గురించే అనుకుంటాను.''

రవి సమాధానంగా చిరునవ్వు నవ్వేడు.

"అంతకుముందు కూడా మీ కథలు కొన్నిటిని చదివేను. కాని యీ కథలో మీరు చూపినంత 'సిన్సియారిటీ', ఆ 'ఫీలింగు', కథలోని 'పటుత్వం' అవేవీ మిగతా కథలలో నాకు కనపడ

రేదు. నేను మిమ్మల్ని తిరస్కరిస్తే ఏమవుతుందో ఊహించుకుని ఆ కథ వ్రాసేరు కదూ ?'' అంది.

"నిజమే! మనిద్దరిమధ్యా వున్న సమస్య చాలా చిత్రమైనది. కులాలను, మతాలను అధిగమించి వివాహం చేసుకోవటం ఈనాటి యువతీ యువకులకు కొత్తేం కాదు. కాని- ఒక విద్యాధికురాలైన స్త్రీ తనకంటె తక్కువ చదువుకున్న యువకుడిని, తనకంటే తక్కువ సంపాదిస్తున్న యువకుడిని వివాహం చేసుకోవటం యిప్పటికీ విడ్డూరమే!'' అన్నాడు రవి.

"ఆ విడ్డూరం ఎక్కువరోజు లుండటానికి వీల్లేదు. మీరు బియ్యే పూర్తిచేసి తరువాత ఎమ్మే కూడా చదవండి. వీలైతే పిహెచ్చిడీ కూడా చెయ్యండి. అప్పుడు నాకంటె ఎక్కువ హోదాలోనే వుండవచ్చు మీరు.''

"అమ్మో! ఈ వయసులో మళ్లీ విద్యార్థిని కావటమా? నావల్లకాదు.''

"ఏం? మీకేమంత వయసుందని? పాతికేళ్లు. అంతేగా.''

"ఔననుకో. నేను బియ్యే వదిలి యిప్పటికి ఆరు సంవత్సరా లయింది. ఈ గుమాస్తా ఉద్యోగం న్యామా అని బియ్యేలో నేర్చుకున్న నాలుగు ముక్కలూ మర్చిపోయేను. ఇప్పుడు నేను బియ్యే పుస్తకాలన్నీ చదవాలంటే అది నాతరంకాదు.''

"మరి మీ కథలోని నాయకుడిని గురించి అలా ఎలా వ్రాయగలిగేరు ?''

"అది కథ. ఇది వాస్తవం.''

"ఇప్పుడేకదా మీరన్నారు. కథలు కేవలం ... జీవితాలకి ప్రతిబింబాలని ?''

"అబ్బబ్బ! నీ ఆర్గ్యుమెంట్లతో నేను పోటీ పడలేను శ్యామలా! కథలు వాస్తవిక ...కి ప్రతిబింబాలన్న మాట నిజమే! కాని వాస్తవిక జీవితంలోకూడా రకరకాల మనుష్యులు వుంటారు ...నా. కొందరు అనాయాసంగా చెయ్యగల పనులను ...ందరు ఎంత కష్టపడినా సాధించలేకపోవచ్చు. నామటుకు నాకు యింత నేర్చుకుని, యింత అనుభవం సంపాదించేక స్టూడెంటులా పాఠ్యగ్రంధాలు చదివి పరీక్షలు ప్యాసవ్వాలంటే మహా బాధగా వుంటుంది. ఈ గుమాస్తా వుద్యోగంవల్ల నా తెలివితేటలు సన్నగిల్లిపోవటమేకాదు దానికి కారణం. నాకు రచనా వ్యాసంగంమీద ఉన్నంత శ్రద్ధ పాఠ్యగ్రంధాలమీద, పరీక్షలమీద లేదు. నేనేం చేసేది చెప్పు?'' అన్నాడు.

"ఇంతవరకూ మీకు వాటిమీద శ్రద్ధ లేకపోవటానికి కారణం వాటివల్ల అవసరం మీకంతగా లేకపోవటమే! ఇప్పుడు నన్ను వివాహం చేసుకోబోతున్నారు కాబట్టి మీరు తప్పక చదవాలి. ప్లీజ్! నాకోసం...''

"సరే. చూద్దాం'' అంటూ అయిష్టంగానే అంగీకరించేడు రవి.

అప్పటికి ఆ సమాధానం చాలుననుకుని తృప్తిపడింది శ్యామల.

"ఉండండి. ఇప్పుడే వస్తాను.'' అంటూ లోపలికి వెళ్లి రెండు ప్లేట్లలో ఉప్మా, మంచినీళ్ల గ్లాసులు తెచ్చింది శ్యామల.

అహం - అనురాగం

ఒక ప్లేటు తీసి అతని కందిస్తుంటే "యిద్దరం ఒకటయ్యేక యింకా రెండు ప్లేట్లెందుకు? ఒక్కటి చాలదా ?'' అన్నాడు.

శ్యామల సిగ్గుగా నవ్వింది.

"చూడండి మేడమ్! నేను వట్టి మొద్దబ్బాయిని. అట్లా చేతికందిస్తే చాలదు, నాకు నోట్లో పెట్టాలి మరి'' అన్నాడు ముద్దుగా గారాబం చేస్తూ!

"సరే. నోరుతెరవండి మొద్దబ్బాయిగారూ!'' అంటూ కుర్చీ చేతిమీద కూర్చుని అతనిమీదుగా వంగి చెమ్చాతో ఉప్మాతీసి అతని నోట్లో పెట్టింది.

ఎడమ చేతిని ఆమె నడుముచుట్టూ వేసి కుడిచేత్తో అదే చెమ్చాతో ఉప్మాతీసి ఆమె నోటి కందించేడు రవి.

సరిగ్గా అదే సమయానికి గుమ్మం దగ్గర బూట్ల చప్పుడయ్యేసరికి యిద్దరూ ఉలికిపడ్డారు.

ఎదురుగా చంద్ర!

శ్యామల చటుక్కున రవి చేతినుండి విడి

> **రాజకీయవేత్తల మాటేమిటి ?**
>
> అమెరికాలో యీ మధ్య ఒక రీసెర్చి స్కాలర్ ఒక కొత్తరకం పరిశోధన జరిపాట్ట. ఆడవాళ్లు రోజుకి ఎన్ని మాటలు మాట్లాడతారూ అని. సగటున ప్రతి స్త్రీ రోజుకి 12,620 మాట్లాడుతుందని నిర్ధారణకువచ్చాట్ట. వ్యాపారస్థులు 11,580 మాటలు, పోలీసు 10,660 మాటలు, మతాధికారి 3,243 మాటలు, సన్యాసి 860 ... లుమాట్లాడతారని కూడా అంచ...

హించుకుని, ... నరు కుంటూ లేని నవ్వు తెచ్చుకుంటూ ...రా!'' అంటూ ఆహ్వా... శ్యామలను ... దగ్గరకు తీసు... పరిచయం చేస్తు... రవి ఏ ... ్లు ఉ... రించేడు.

"ఈ... ...యన ప్రఖ్యాత రచయిత!'' అంటూ పరిచయం... శ్యామల.

"రవీ! ఇతనే నా చిన్ననాటి స్నేహితుడు చంద్ర!''

"ఓ, మీరా! మీ గురించి చెప్పింది శ్యామల'' అంటూ ఉప్మా ప్లేటును టీపాయ్‌మీద పెట్టేడు రవి.

"శ్యామల నాగురించి చెప్పిందా? ఏమని ?'' అని కుతూహలంగా అడిగేడు చంద్ర.

"మీరు చాలా మంచివారనీ, శ్యామలమీద మీకు ఎంతో ప్రేమనీ...'' అంటూ తనవంకే కోపంగా చూస్తున్న శ్యామల కళ్లలోకి చూసి ఆగిపోయేడు రవి. "అలాగే యింకా చాలా విషయాలు చెప్పింది...'' అన్నాడు తరువాత.

చంద్ర అతని మాటలను అంత శ్రద్ధగా వినటంలేదు. రవివంకనే పరిశీలనగా చూస్తున్నాడు. రవియొక్క వేషధారణ, తలకట్టూ, కాళ్లకున్న సాదా చెప్పులూ అన్నిటినీ నిరసనగా చూస్తూ "మీరు ఏం ఉద్యోగం చేస్తున్నారు ?'' అనడిగేడు.

"క్లర్కుగా పని చేస్తున్నాను.'' అని సమాధాన మిచ్చేడు రవి.

"ఐసీ!'' అన్నాడు చంద్ర.

అతని కళ్లలోని క్రూరమైన ఆనందాన్ని శ్యామల గ్రహించకపోలేదు.

ఎందుకో గుండెలో సూదులు గుచ్చుకున్నట్లు బాధపడింది.

"ఐతే మీరు రచయితలుకూడా నన్నమాట! శ్యామల మంచి స్నేహితుడినే ఎన్నుకున్నది'' అన్నాడు. ఆ మాటలలోని వ్యంగ్యం శ్యామల కొక్కదానికే అర్థమయింది.

రవికి మాత్రం అతని మాటలలో ఏదో లోతైన అర్థం వుండివుండవచ్చునన్న ఆలోచన రానేరాలేదు.

"ఓ! అన్నట్లు మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్లున్నాను. క్షమించండి. శ్యామలా! ఏ... అవసరం వుందేమో కనుక్కుపోదామని అంతే! మీరు టిఫిన్ తీసుకోండి. వస్తా'' అంటూ లేవబోయేడు.

"వద్దు. కూర్చోండి. ఆ ప్లేటులోని ఉప్మా తీసుకోండి'' అన్నాడు రవి.

"మీరిద్దరూ కలసి ఆ ఒక్క ప్లేటులోని ఉప్మానే పంచుకుని తింటారన్నమాట'' అన్నాడు విషంగా నవ్వుతూ చంద్ర.

రవికి అతని మాటలలోని అంతరార్థం అప్పుడు బోధపడింది. వెంటనే సమాధానమిచ్చేడు. "ఔను. మేమిద్దరం త్వరలోనే భార్యాభర్తలం కాబోతున్నాం'' అన్నాడు.

"ఓ! వెరీ గ్లాడ్ టు హియర్. శ్యామలా! ... కంగ్రాట్యులేషన్స్'' ... కృతజ్ఞ...

... తెస్తాను.

లోపలికి

... దగ్గరికి కాఫీ తెచ్చింది.

...తాగటం అయిన తరువాత చంద్ర లేచి నిలబడ్డాడు. "మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు మరోకసారి క్షమాపణ వేడుకుంటున్నాను మిస్టర్ రవీ! త్వరలోనే శుభలేఖను అందుకుంటానని ఆశిస్తాను'' అంటూ వెళ్లిపోయేడు.

అతని వెనకనే శ్యామలకూడా వెళ్లింది తలుపు వేసి రావటానికి.

గడపదాటేక వెనక్కుతిరిగి శ్యామల ముఖంలోకి చూస్తూ "చూడు శ్యామలా! నిన్నుచూసి ఎలా జాలిపడకుండా ఉండాలో నాకర్థం కావటంలేదు. నన్ను తిరస్కరించినవాడు నాకంటె అందగాడినీ, విద్యాధికుడినీ, గొప్పహోదాలో ఉన్నవాడినీ చేసుకుంటా వనుకున్నాను. కాని చివరికి ఒక గుమస్తాను పెళ్లి చేసుకుంటావని కల్లోకూడా ఊహించుకోలేదు. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. కాస్త బాగా ఆలోచించుకో. క్షణికమైన ఆవేశంలో యిప్పుడు పెళ్లిచేసుకున్నందుకు తరువాత జీవితాంతం బాధపడవలసి ఉంటుంది'' అన్నాడు.

(ఇంకా వుంది)

ఎన్నికల్లో నిలబడతారా? అయితే ఇది చదవండి!

మ్యునిసిపల్ ఎలక్షన్స్ వాయిదా పడ్డాయి. వచ్చే ఎన్నికలలో మీరు పోటీ చేయాలనుకుంటే కావలసిన గడుసుదనం మీకెంతవరకూ ఉన్నదీ మీరే పరీక్షించుకోండి.

క్రింద పది ప్రశ్నలున్నాయ్. ఒక్కొక్కదానికి నాలుగేసి జవాబులు క్రింద ఇవ్వబడ్డాయ్. ప్రతి ప్రశ్నకీ మీకు ఉత్తమమైనదనిపించిన జవాబు ఎన్నుకోండి. వాటన్నిటినీ వోదగ్గర రాసుకోండి.

ప్రశ్నలన్నిటికీ సమాధానాలు ఎంపిక చేసుకున్నాక యీ సంచికలోనే ఇవ్వబడిన సమాధానాలు చూసుకోండి.

మీకునచ్చిన సరియైన సమాధానాల సంఖ్యను బట్టి మీకు వో ఉచిత సూచన ఇవ్వబడుతుంది. చిరునవ్వుతో స్వీకరించండి.

ప్రశ్నలు :

1) మీరు పోటీ చేయాలనుకుంటున్నారు. మీ నే పక్కవీధిలో ఒకాయన ఫలానావ్యక్తి మీకు నిలబడుతున్నాడట, నిజమేనా అని అడిగితే ఏఁం చెబుతారు ?

అ) నాకు తెలియదు

ఆ) నాకు చెప్పలేదే !

ఇ) ఛ, ఛ, ఊరికే అంటున్నారు.

ఈ) అతని ఓట్లు అతనివి. నావి, నావి.

2) మీరు ఛైర్మన్ పదవికి పోటీ చేస్తారా అని అడిగితే ఏం చెబుతారు ?

అ) గెలిచినప్పుడు మాట !

ఆ) మనకంత పెద్ద పరుగులెందుకు ?

ఇ) దైవేచ్ఛ.

ఈ) మీ అభిమ

మీ ప్రత్యర్థి

గతంగా మీకు "ఎగినె


చేస్తున్నాడ

యనకు మీరు

అ) తప్పు, అలా చెయ్యకూడ


ఆ) నేనూ నీలాంటి వాడిని మీ అభ్యర్థికి ప్రతిగాబెట్టాయిస్తా !

ఇ) నిన్ను ఎలక్షను ఏజంటుగా నియమిస్తా !



ఈ) నువ్వో నామినేషన్ పడేయ్ వోయ్, ఖర్చు నేనిస్తా !

4) మీతరపున పనిచేసేవారు మీకృషి నిరాశాజనకంగా ఉండేటట్టుందని చెప్పినప్పుడు మీరేంచేస్తారు ?



రం చేస్తాను.

కాను.

కుని గంట

స్తు ఉ హరించు

కుంట

5) ఎదువెలిస్తే మీ వార్డులో యాభై శాతం వోట్లు మీకు పడేటట్టు చేస్తానంటాడు వో పెద్ద మనిషి. అప్పుడు మీరేమంటారు ?

అ) నువ్వడుగుతున్నది చాలా ఎక్కువ.

ఆ) నీకంత పలుకుబడి ఎక్కడుందీ ?

ఇ) నా ప్రత్యర్థి ఎంత ఇస్తానన్నాడు ?

ఈ) పనిచేస్తూ ఉండు. పైకం గురించి తాపీగా మాటాడుకుందాం.

6) 'వోటమి నిశ్చయం' అంటారు మీ అనుయాయులు. అప్పుడు మీరు

అ) వారిని తిడతారు.

ఆ) వారు చెప్పినట్టు చేస్తారు.

ఇ) విత్ డ్రా అవుతారు.

ఈ) ప్రత్యర్థి విత్ డ్రా అవుతున్నాడని ప్రచారం చేస్తారు.

7) బయటికి తియ్యగా మాటాడుతున్నా వో వ్యక్తి మీకు వోటు వేస్తాడా అనే అపనమ్మకం మీకుంది. ఆవ్యక్తి వోటును మీరు సాధ్యమైనంత వెనిచేసి సంపాదించాలి. దీనికోసం మీరు

అ) అతని వాగ్దానాన్ని పొందుతారు.

ఆ) అతనిచేత ఓ నామినేషన్ ఫారంమీద సంతకం చేయిస్తారు.

ఇ) అతనికి ఇష్టమైన హీరోయిన్ ఉన్న సినిమాకి తీసుకెళతారు.

ఈ) మీభార్యచేత అతనిభార్యకి పువ్వులు పంపిస్తారు.

8) మీరుగెలిస్తే మాయింటిముందు వోలైట్ వేయించమని ఒకాయన మిమ్మల్ని అడుగుతాడు. అప్పుడు మీరుఇచ్చే సమాధానం :

అ) మొదట మా ఇంటిముందు ఒకటి రానివ్వండి !

ఆ) అవును అక్కడవేయిస్తే వీధంతటికీ కనపడుతుంది.

ఇ) మీ ఇంటిముందు లైటెందుకండీ ?

ఈ) మరి లైట్లు వెయ్యడం వీలుకాదు.


9) 'మావాడు బి.కాం. పాసయి తిరుగుతున్నాడు' ఒకాయన చెప్పుకున్నాడు. మీ సమాధానం:


అ) మ్యునిసిపల్ ఆఫీసులో వేయిస్తా.

చేస్తాడా ?

ఆ) ఉద్యోగాలు దొరకడం కష్టం !

(46 వ పేజీ చూడండి)





తలుపుమీద 'టక్ టక్' మని కొట్టిన చప్పుడు వినగానే శార[illegible]హం ముడుచుకుంది. ఆమె కను బొమలు చికాగ్గా ముడిపడ్డాయి. కాలింగ్‌బెల్ స్విచ్చి ఎదురుగుండా కనిపిస్తుంటె ఇలా తలుపు కొట్టేదెవరబ్బా? అనుకుంటూ చదువుతున్న పుస్తకాన్ని పక్కన పడేసి సోఫాలోంచి లేచింది. అంతలో మరొకసారి తలుపు చప్పుడయింది.

విసుగ్గా వెళ్లి తలుపు తీసింది శారద. ఏ మోటు మనిషో వచ్చి కాలింగ్‌బెల్ స్విచ్చిను చూసేంత ఓపికలేక తలుపును బాదుతున్నాడేమో అనుకున్న శారద గుమ్మంలో నిలబడి వున్న ఒక చిన్న అమ్మాయిని చూసి గతుక్కుమంది.

ఎండలో వచ్చినందువల్ల కాబోలు ఆ అమ్మాయి మొహం కందిపోయి బుగ్గలు ఎరుపెక్కాయి. నుదుటి మీద చెమట పట్టింది. శారద ఆ అమ్మాయి కేసి ప్రశ్నార్థకంగా చూస్తూ "ఎవరమ్మా నువ్వు? ఏంకావాలి?" అని అడిగింది మృదువుగా.

ఆ అమ్మాయి భయం భయంగా చూస్తూ "గులాబీ పూలు తీసుకుంటారాండి?" అంది బిడియంగా.

ఆమె చేతిలోని చిన్న బుట్టకేసి చూస్తూ "ఏవీ చూపించు..." అంది శారద.

"తాజా పూలండీ... మా ఇంట్లో నే పూశాయి. మీరు, మీ పిల్లలు అందరూ పెట్టుకోవచ్చు..." అంటూ బుట్టలో తడి గుడ్డ చాటున వున్న పూలను చూపించింది ఆ అమ్మాయి.

శారద నిట్టూర్పు విడిచింది 'తనకంతటి అదృష్టం లేదని పాపం ఆ అమ్మాయి కేం తెలుసు?' అనుకుని పువ్వులకేసి చూసింది. తెల్లని, ఎర్రని, పసుపు పచ్చని గులాబీ పూలు ముచ్చటగా విచ్చుకుని నవ్వుతున్నట్టున్నాయి.

''పువ్వులు చాలా బాగున్నాయి పాపా, లోపలికి రా. అంటూ ఆ అమ్మాయిని హాల్లోకి తీసుకెళ్లింది. 'కూర్చో' మనగానే ఆ అమ్మాయి క్రింద పరచి వున్న తివాసీ మీద కూర్చుంది.

బిత్తరచూపులు చూస్తూ మొహమాటపడుతూ కూర్చున్న ఆ అమ్మాయిని తదేకంగా చూస్తున్న శారద ''నీపేరేంటి పాపా?'' అని అడిగింది చిరునవ్వుతో.

''మంజుల'' సిగ్గుపడుతూ జవాబిచ్చింది ఆ అమ్మాయి.

మంజులకేసే నిశితంగా చూడసాగింది శారద. పూలమ్ముకుని బతికే మామూలు పూల పిల్లలా లేదా అమ్మాయి. ఎవరో బాగా బతికి చెడినవారింటి పిల్లలాగా వుంది. ఆమె ్కున్న బట్టలు పాతబడి, చిరగడానికి గా వున్నా ఎక్కడా మురికి లేకుండా ్భ్రంగా వున్నాయి. మొహం అమాయకంగా వున్నా కళగావుంది. నల్లగా, విశాలంగా వున్న ఆమె కళ్లు వింతకాంతితో మెరిసిపోతున్నాయి. చూడగానే ఇట్టే ఆకర్షించేలా వుంది ఆ అమ్మాయి అందం.

తన వైపే తదేకంగా చూస్తూ మైమరచిపోయిన శారద వంక ఇబ్బందిగా చూస్తూ ''పూలు తీసుకోరా''అని అడిగింది మంజుల. ఇంతవరకూ ఊరు ... వద్దనేస్తుం దేమో అని భయం ...

''తీసుకుంటా న ... ాలధర చెప్పలేదే. ...'' అంది శారద.

''ఇడిగా తీసు కు ... ుడు కొకటి. మొత్తంగా ... సుం ... ఇవన్నీ ... రూపాయకే ఇచ్చేస్తా!'' ఉత్సాహ ... అంది.

అన్నిపూలు తనకు అవసరం లేకపోయినా మంజులను నిరుత్సాహ పరచడం ఇష్టంలేక ''అన్నీ తీసుకుంటాలే!''అంది. శారద అలా అనగానే మంజుల మొహం వికసించింది.

''రేపుకూడా తేనాండి? రోజాపూస్తాయి మా యింట్లో!''అంది సంతోషంతో.

శారద ''రోజా తీసుకురా...తప్పక కొంటాను''అంది. మళ్లీ అంతలోనే ఏదో జ్ఞాపకం వచ్చి ''పూలు అమ్ముకురమ్మని ఎవరు పంపించారు?''అని అడిగింది.

''మా అమ్మండీ'' అంది మంజుల.

డబ్బులు తీసుకుని మంజుల ఆనందంగా ఇంటికి వెళ్లిపోయింది. ఆమె వెళ్లిపోయినా ఆ రోజంతా శారదకు అమాయకంగా వున్న మంజుల లేతమొహమూ, మెరిసే కళ్లూ మనసులో మెదులుతూనే వున్నాయి.

మర్నాటి నుంచీ మధ్యాహ్నం మూడు గంటలు కాగానే మంజుల రాకకోసం ఎదురు చూడడం అలవాటయి పోయింది శారదకు. ఆమె అంటె ఒక విధమయిన అభిమానమూ, ఆప్యాయతా ఏర్పడ్డాయి. పూలు కొనడమన్నది ఒక సాకు మాత్రమే. రోజా మంజులను చూస్తూ వుండొచ్చుకదా అన్న ఆలోచనతోనే ఆమె రోజా పూలు కొంటుంది. ప్రతి రోజా ఆమె వచ్చినప్పుడల్లా అరగంటో గంటో కూర్చోపెట్టుకుని ఏవేవో కబుర్లు చెబుతూ మెల్లిగా వాళ్లింటి సంగతులన్నీ అడిగి తెలుసుకుంది శారద. ఆ సంగతులు విని ఆమె హృదయం కరిగిపోయింది.

మంజుల తండ్రి ఏదో ఫాక్టరీలో పని చేస్తూ ప్రమాదవశాత్తూ ఏదో ఆక్సిడెంటులో మరణించాడు. అతని భార్య ఎక్కువగా చదువుకున్నది కాకపోవడంవల్ల భర్త పోయాక కుటుంబాన్ని పోషించే మార్గం తెలియక ఇంట్లో అప్పడాలూ, వడియాలూ, ఊరగాయాలూ తయారుచేసి అమ్మడం మొదలుపెట్టింది. వాళ్లకు అయిదుగురు పిల్లలు, నలుగురు ఆడపిల్లలు, మగపిల్లవాడు ఒక్కడే!

మంజుల ... ష్షన్‌కుట్టి తనకు చేతనయినంత ... కి ఇస్తుంది. ... యిస్తుంటోంది ... నే ఇంటింటికీ ... అందించి అంతో ... జులకేమో పూల వ్యాపారం. మం ... చిన్నపిల్ల మరీ చిన్నది కావడంతో ఏపనీ చెయ్యలేదు. ఇదీ వాళ్ల కుటుంబ గాథ.

ఒకరోజు భర్తతో మంజుల ఇంటి సంగతులన్నీ చెప్పింది శారద. ఈమధ్య మంజుల పేరు వినీ వినీ ఆమెను చూడకపోయినా చూసినట్టే అనిపించేది కృష్ణమూర్తికి. ఇప్పుడు ఆమె కుటుంబంగురించి విని అతనూ బాధపడ్డాడు. ''పాపం! ఆ అమ్మాయి కేదయినా సాయం చేస్తూండు.'' అన్నాడు భార్యతో.

శారద మంజులదగ్గర పూలుకొనడమే కాకుండా వాళ్లింట్లోంచి అప్పడాలూ, వడియాలూ, ఊరగాయలు అన్నీ తెప్పించుకునేది. తనబట్టలన్నీ కుట్టడానికి మంజుల అక్క సరోజకే పంపించడం కాకుండా ఇరుగుపొరుగు వారికంతా చెప్పి, వాళ్ల బట్టలనుకూడా ఆమెకే ఇప్పిస్తూండేది. ఆమె చేస్తున్న ఈ సహాయమంతా చూస్తూంటే మంజుల కామెమీద ఎనలేని ప్రేమ ఏర్పడింది. రోజా వచ్చి రెండు గంటలకు తక్కువ కాకుండా కూర్చుని కళ్లు తమాషాగా తిప్పుతూ ఎన్నో కబుర్లు చెబుతుంది. ఆమె ఎప్పుడుచూసినా మాఅమ్మ, మా అన్నయ్య, మా అక్కయ్య—అంటూ ఎంతో అభిమానంతో తనవాళ్ల గురించి చెబుతుంటె శారదకు ఆమె కుటుంబంమీద ఒక్కోసారి ఈర్ష్యకూడా కలుగుతుంది. డబ్బుకు ఇబ్బందయినా పరస్పరప్రేమను, ఆపేక్షలకు వాళ్ళింట్లో లోటులేదు అనుకుంటూ వుంటుం దప్పుడప్పుడు.

ఇదివరకు రోజంతా ఏం తోచక బాధపడే శారదకు ఇప్పుడు తోచకపోవడమంటూ లేదు. మంజుల వున్నంతసేపూ ఆమెతో కబుర్లు చెప్పడం, ఆమెవెళ్లాక ఆమెగురించి ఆలోచిస్తూ కాలం గడపడం, ఆమె దినచర్యగా మారిపోయింది.

భారతి

డిసెంబరు 1974

కథ

కథకుని జ్వరం

పి. ఎస్. శాస్త్రి.

* * *

విజయనగర చరిత్ర

డా. నేలటూరి వేంకట రమణయ్య

శ్రీ రాజరాజేశ్వర స్వామిక్షేత్రం

పి. ఆర్.

మొహంజొదారో—

శ్రీకృష్ణుని ద్వారకయే!

జి. వెంకటేశ్వరరావు.

ఇంకా బెళ్లూరి శ్రీనివాసమూర్తి, కొండముది శ్రీరామచంద్రమూర్తి, ముదివేడు ప్రభాకరరావు, నెల్లుట్ల వేంకటేశ్వరరావు, గాదంశెట్టి శ్రీరాములు, డా. సి. నారాయణరెడ్డి, డా. తిమ్మావజ్ఝల కోదండరామయ్యల రచనలు, గ్రంథ విమర్శలు, కలగూరగంప.

వెల రూ. 1-50

మీకు సంతానం లేదా ?



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్య పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నిపుణులు.

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి, తెనాలి – 2.

WHEN NATURE FAILS

New Super Height మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ) For Super Heightness

మీరు పొడుగు పెరగ దలచినచో ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హై టెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. వెల: బుడ్డి 1 కి (20 Tabs) Rs 3-75. పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs. 11-25. Postage free

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్న వారైనట్లేమీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్ల నుంచి నల్లబడేట్లు చేస్తుంది. వెల: బుడ్డి 1కి Rs. 3 only. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 7-50 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

M/S. VICTORIA COMMERCIAL COY, A.M.W. (1/75) Flat Door No. 3883X, Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

కన్నప్రేమ – కొన్నప్రేమ

ఈ అతి సన్నిహితత్వాన్నిచూసి కృష్ణమూర్తికి లోలోపల భార్యగురించి భయంగా వున్నా 'పోన్లె ఇలాగయినా ఆమె సంతోషంగా వుంటె అంతేచాలు' అనుకుని వూరుకునేవాడు.

శారదకూ, మంజులకూ ఎంతటి మైత్రి ఏర్పడిందంటె ఒక్కరోజు గనుక మంజుల రాకపోతె శారదకేంతోచక కాలుగాలిన పిల్లిలా ఇంట్లోకీ వాకిట్లోకీ తిరగడం. వరండాలో నిలబడి ఆమె వచ్చేదారిని మళ్లీ మళ్లీ చూడడం అలవాటయిపోయింది.

భర్త రాగానే అతనితో చెప్పుకుని ఎంతో బాధపడేది. భార్య అవస్థచూసి జాలిపడి "మరీ అంతగా మమతను పెంచుకో కూడదు శారదా... ఆ అమ్మాయి ఎంతైనా పరాయిపిల్ల. వాళ్లకెన్ని ఇబ్బందులుంటాయో ఏమో! ఒక్కోరోజు రావడానికి వీలుపడక పోవచ్చు అందుకని నువ్వింతగా బాధపడ కూడదు." అంటూ ఆమెను ఓదార్చేవాడు.

మర్నాడు మంజుల రాగానే ఆమెను ప్రేమగా దగ్గరికి తీసుకుని నిన్న ఎందుకు రాలేదని అడిగి తెలుసుకుని ఆమెను మరి కొంచెంసేపు ఎక్కువగా కూర్చోపెట్టుకుని, తినడానికి ఏమైనా [illegible] ఆపేక్షనంతా ఒలకబోసేది శారద.

మంజుల ఇవన్నీ [illegible] కాకపోవడంతో అ[illegible] ఎప్పటిలా కబుర్లు చె[illegible]

నెలరోజులు ఇలే [illegible]యాయి. కాలెండర్ చూసి ఈ విషయాన్ని తెలుసుకున్న శారద ఎంతో ఆశ్చర్య పడిపోయింది. ఇది వరకు భారంగా కదిలే రోజులు ఇప్పుడు క్షణాల్లా గడచిపోతున్నాయి. తనలో అప్పుడున్న చిరాకూ, విసుగుదలా మాయమయి అన్నిటి లోనూ ఆసక్తి పెరిగింది.

క్రమంగా మంజులను చూడకుండా ఒక్క రోజుకూడా వుండలేని పరిస్థితికొచ్చింది శారద. ఒకరోజు ఎందుకో మంజుల రాలేదు. ఆ మర్నాడూ రాలేదు. మూడోరోజూ రాలేదు. నాల్గవనాడూ రాలేదు. వరసగా నాలుగు రోజులు మంజులను చూడకపోయే సరికి శారదకు పిచ్చెక్కి నట్టయిపోయింది. అన్నంకూడా సరిగ్గా సహించలేదు. అయిదవ రోజు ఇహ వుండబట్టలేక తనే వాళ్లిల్లు వెతుక్కుంటూ వెళ్లి చూసిరావాలని నిశ్చయించుకుంది శారద.

మధ్యాహ్నం భోజనం, పనీ ముగించుకుని ఇంటికి తాళంవేసి బయలుదేరింది. వాళ్లిల్లు అక్కడికి దగ్గరే అని చెప్పింది మంజుల. ఆమె చెప్పిన గుర్తుల ప్రకారం వెళ్లి సులభంగానే ఇల్లు కనుక్కోగలిగింది శారద. కాని మురికిపేటలోని ఇల్లు అనగానే ఇంటిముందు మురుగుకాలువా, పెంటకుప్పలూ వుంటాయనీ, ఇంట్లోకెళ్లగానే మాసిన చిరిగిన బట్టలు దండెంమీద వేళ్లాడుతుంటాయనీ, గోడలకు వేసిన వెల్లలు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి ఇల్లంతా మసిబారిపోయి వుంటుందనీ ఏవేవో ఊహించుకుంటూ వచ్చిన శారద ఆ చిన్న ఇంటిని చూసి ఒక్కక్షణం అలాగే నిలబడిపోయింది. అది చిన్న పెంకుటి ఇంటిముందు చక్కగా పేడనీళ్లు [illegible] ముగ్గులుపెట్టి వున్నాయి. వెదురుగేటు [illegible]కుని లోపలికి వెళ్లగానే పువ్వులతో నవ్వుతున్న గులాబీ మొక్కలు ఒకవైపునా, కాయగూర పాదులు మరొకవైపునా కనిపించాయి. గుమ్మం దగ్గరికివెళ్లి "ఎవరండీ ఇంట్లో?" అంటూ తలుపుమీద చిన్నగా తట్టింది శారద.

"ఎవరు కావాలం[illegible]" అంటూ వచ్చింది ఒక పన్నెండి[illegible]ు.

ఆమె [illegible] అని సులభంగా [illegible]ద.

[illegible]న్నాను" అంది.

"ఓ! మీ[illegible]రదగారు కదూ ?" [illegible] "లోపలికి రండి ..." అని ఆహ్వానించింది ఆ అమ్మాయి. "మా మంజుల ఎప్పుడూ మీ గురించి చెబుతూనే ఉంటుంది లెండి. అందుకనే మిమ్మల్ని చూడగానే గుర్తుపట్టాను." అని నవ్వుతూ లోపలి గదిలోకి వెళ్లి "అమ్మా ఎవరో వచ్చారు చూడు." అంటూ తల్లిని తీసుకొచ్చింది.

తైల సంస్కారం లేక చెదరిన జుట్టుతో, చిరుగులుపడ్డ, పాతచీర కట్టుకుని దైన్యమే మూర్తీభవించినట్లుంటుందనుకున్న మంజుల తల్లి చక్కగా తల దువ్వుకుని పాతదైనా పరిశుభ్రంగా వున్న చీర కట్టుకుని నవ్వుతూ లోపలి నుంచొచ్చేసరికి శారద తన ఊహకు తనే సిగ్గుపడిపోయి ఆమె వంక చూసింది.

"నమస్కారమండీ!" అంటూ శారద దగ్గరికి వచ్చి నిలబడింది ఆమె.

ఆమె మొహం చూడగానే చటుక్కున

లేచి నిలబడి "మీరు...నువ్వు సుశీలవుకదూ?" అంది ఒక్కసారిగా శారద.

"శారదా నువ్వా?" అంటూ ఆప్యాయంగా శారద చేతులు పట్టుకుంది సుశీల. కాసేప టికి ఆశ్చర్యంలో నుంచి తేరుకున్న శారద "అయితే మంజుల నీ కూతురన్నమాట" అంది.

వాళ్లిద్దర్నీ తెల్లబోయి చూస్తున్న సరోజతో "ఈమె ఎవరో కాదు సరూ... నా చిన్ననాటి స్నేహితురాలు." అంది సుశీల.

ఆమె వంకే రెప్ప వేయకుండా చూస్తున్న శారదకు చిన్నప్పటి సుశీల జ్ఞాపకం వచ్చింది. డబ్బుగల వారింటి పిల్లనని ...పడి పోయేది సుశీల అప్పుడు. ...్లా, సాధారణంగా వున్న వాళ్లా ...కంటికే ఆనే వాళ్లకాదు. అలాంటి సుశీల ఈ నాడు అప్పడాలమ్ముకుని బతికే పరిస్థితి కొచ్చిందన్నమాట! అనుకుంది. అప్పుడు అతి సాధారణంగా వున్న తనేమో ఇప్పుడు పెద్ద ఆఫీసరుగారి భార్య. చేతినిండా డబ్బు. వుండ డానికి ఆధునిక సౌకర్యాలన్నీ వున్న పెద్ద ఇల్లు, కారు, అన్నీవున్నాయి తనకిప్పు...

"ఏమిటి ఆలో ... ?
అసలు మా ఇల్లు ...
ఆశ్చర్యంగా అడిగిం...
"మంజుల చక్కగా ...
అన్నట్టు మంజులేదీ? ...ట్టు
వచ్చాను నేనసలు" అంట... ...్యా పరీక్ష
చూడసాగింది శారద.

"లోపలిగదిలో పడుకుంది. దానికి నాలుగు రోజులనుంచీ ఒకటే జ్వరం. ఈ రోజే కాస్త తగ్గింది. రా చూద్దువు గాని" అని శారదను లోపలిగదిలోకి తీసుకెళ్లింది సుశీల. "మంజూ, ఎవరొచ్చారో చూడు" అంటూ నిద్రపోతున్న మంజులను లేపింది. జ్వరంతో బాగా నీరసించి పోయిన మంజుల మెల్లిగా ఇటు తిరిగి "మీరా..." అంటూ పక్కమీద లేచి కూర్చుంది. ఆమె కళ్లు ఆశ్చర్యంతో మెరిశాయి. శారద తను తెచ్చిన ఆపిల్ పళ్లను మంజుల చేతికిచ్చి ఆమె తలా ఒళ్లూ ఓసారి ఆప్యాయంగా నిమిరి "ఎలా అయిపోయావు మంజులా!" అంది.

"నా కోసం మా యిల్లు వెతుక్కుంటూ వచ్చారా? మీరెంత మంచివారండీ ...!" అని మంజుల అంటుంటె "ఇహనుంచీ నన్ను 'పిన్నీ' అని పిలవాలి తెలిసిందా? నేనూ మీ అమ్మ చిన్నప్పుడు ఒకే క్లాసులో చదివేవాళ్లం." అంది శారద.

"నిజంగానా? బలే... బలే" సంతోషంతో చప్పట్లు కొట్టింది మంజుల.

ఆ తరువాత మళ్లీ ఇవతలి గదిలోకొచ్చి కూర్చుని ఎన్నెన్నో కబుర్లు చెప్పుకున్నారు స్నేహితురాళ్లిద్దరూ. తండ్రిని ఎదిరించి తనొక మామూలు గుమాస్తాని ప్రేమించి పెళ్లిచేసుకున్నాననీ, అతను ధనానికి పేద వాడయినా గుణానికి పేదవాడుకాడనీ తన నెంతో ప్రేమగా చూసుకుంటూ, వున్నంతలో సుఖపెట్టేవాడనీ చెప్పింది సుశీల. అయిదు గురు పిల్లలుపుట్టాక తన భర్త హఠాత్తుగా చనిపోవడంతో సంసారభారం పూర్తిగా తన మీదే పడిందనీ, మళ్లీ తండ్రి దగ్గరికి వెళ్ల డానికి తన మనసు అంగీకరించలేదనీ, తన కొడుకు చేతికందివచ్చేదాకా తనకీ తిప్పలు తప్పవనీ — ఇంకా ఏమేమో చెప్పింది.

ఆమెలో అంత ఓర్పూ, సహనం ఎలా వచ్చాయా అని ఆశ్చర్యపోతూ తన కథను కూడా ఆమెకు చెప్పింది శారద. సాయం కాలంవరకూ అలా కబుర్లలో గడిపాక ఇంటికి వెళ్లాలంటూ లేచింది శారద.


"ఇవ్వాళ ని... ...తో సంతోషంగా వుంది శారదా.. ...ంజులకు జ్వరం రావడం ... " అంటు... ఆమెన ... ...డా రావాలి." అని ... ఇం... ...చ్చి శారద. సుశీల ఇంట్లో డబ్బుకు ... ఆప్యాయతకూ, అనురాగాలకూ లోటులేదు అనుకుంది దోవలో నడుస్తూ.

ఆ తరువాత రెండిళ్లమధ్య రాకపోకలు ఎక్కువయ్యాయి. మంజుల ఇప్పుడు శారదను 'పిన్నీ' అని పిలవడం మొదలెట్టింది. శారద కూడా మంజులను ఇదివరక్కంటె ఎక్కువ ప్రేమతో చూస్తూ, మధ్య మధ్యలో ఒక్కో రోజు ఆమెను తన ఇంట్లోనే ఉంచేసు కుంటోంది. పిల్లలకోసం తహతహలాడిపోయే శారద మనసుకు సంతృప్తి కలిగించాలని సుశీల ఈ విషయంలో ఏమాత్రం అభ్యంతరం చెప్పలేదు.

మంజులతో మాట్లాడుతున్నప్పుడూ, ఆమెకు నీళ్లుపోసి అన్నం పెట్టి అన్నీ చేస్తు న్నప్పుడూ శారద ఏదో మానసికానందాన్ని పొందుతూండేది. ఆ ఆనందం శాశ్వతంగా తనదయిపోతే ఎంత బాగుంటుంది అన్న ఆలోచన ఈమధ్య ఆమెను ఎక్కువగా బాధిస్తోంది.

ఎన్నోరోజులు తనలో తనే తర్జన భర్జనలు చేసుకున్న శారద చివరికి ఒక నిర్ణయాని కొచ్చింది. 'ఏమైనాసరే, తన మనసులోని మాటను సుశీలతో చెప్పేయాలి. సుశీల తన స్నేహితురాలు. పైగా ఇప్పుడు తను ఎన్నో విధాలుగా వాళ్ల కుటుంబాన్ని ఆదుకుంటోంది కూడా. అడిగితే తనమాట కాదనదు. ఇప్పుడు వాళ్లున్న పరిస్థితుల్లో ఒక్కరు తగ్గినా ఆమెకెంతో భారం తగ్గుతుంది.' అనుకుని ఓరోజు అదేపనిగా సుశీల ఇంటికి బయలు దేరింది శారద.

మామూలు కబుర్లన్నీ అయ్యాక తన మనసులోని మాటను మెల్లిగా బయట



ఇక నిముస్తాబు చాలించు నేసినిమా చూసొచ్చా—

పెట్టింది. "మంజుల నా ప్రాణం అయి పోయింది సుశీలా దాన్ని వదలి నేనుండలేను. పిల్లలులేక కళావిహీనంగావున్న మా ఇంట్లో నువ్వు దీపం వెలిగించాలి. నాకు డబ్బున్న దన్న అహంకారంతో గానీ, నీకు లేదన్నకారణం చేత గాని నిన్నీ కోరిక కోరడంలేదు. స్నేహితు రాలిగా నా బాధను అర్థంచేసుకుని దాన్ని నాకు ప్రసాదించాలని వేడుకుంటున్నాను." అంది.

మొదట్లో ఆమె వేళాకోళాని కంటున్న దని భావించిన సుశీల శారద కళ్లనీళ్లతో అర్థించడం చూసి ఆమె నిజంగానే తన నా మాట అడుగుతున్నదని గ్రహించుకున్న తరువాత చకితురాలయి పోయింది. ఆమె

అభిమానం దెబ్బతిన్నట్టయి శారదమీద ఎక్కడలేని కోపంకూడా వచ్చింది.

"తనదగ్గరున్న ఏ విలువైన వస్తువునైనా మనిషి ఇవ్వగలడేమోగాని కన్నబిడ్డను మాత్రం ఇవ్వలేడు తెలుసా ?" అంది ఆవేశంగా.

"ఏం... ఇస్తే ఏం? నేను నీ కూతురును బాగా చూసుకోలేననా ? నీకంటె బాగా, సుఖంగా, ఆమెకేలోటూ రాకుండా చూసుకోగలను. ఆమె కోరినవి కొనిపెట్టి, అడిగినవి అమర్చి, అన్నీ ఆమె ఇష్టప్రకారమే జరిపించే స్తోమత నాకుంది. ఆమెను నా కంటిపాపలా కాపాడుకుంటాను..." అని ఇంకా ఏమేమో చెప్పుకుంటూ పోయింది శారద.

సుశీల తనలో ఉప్పొంగుతున్న ఆగ్రహావేశాలను అదుపులోకి తెచ్చుకుంటూ, "నేను నీలాగా పిల్లలకు అన్ని సౌకర్యాలూ అమర్చలేనేమోగాని కనీసం వాళ్లకుతిండికూడా పెట్టలేక మరొకరికి ఇచ్చేసేంత దైన్యస్థితికి ఇంకా దిగజారలేదు" అంది.

శారద తన మాటల్లో దొర్లిన పొరపాటును గ్రహించి నొచ్చుకుని "ఛ! నేనావిధంగా అనలేదు సుశీలా... నీ లేమిని ఎత్తిపొడవడంగాని, నిన్ను అవమానించడంగాని నా ఉద్దేశం ...యి. దేవుడు నీకు వెలలేని రత్నాల్లాంటి బిడ్డల్ని ప్రసాదించాడు. నాకన్న ను...ంతో భాగ్యవంతురాలివి. అందుకనే ఈరోజు నీ గుమ్మంలోకి భిక్షకు వచ్చాను నేను ... ..." అంటూ కంటతడి పెట్టుకుంది.

ఆమె కన్నీరుచూసి సుశీల కోపం కరిగిపోయింది. "క్షమించు శారదా నీమనసు కష్టపెట్టినట్టున్నాను. నువ్వు మా మంజులను ఎంతగానో ప్రేమిస్తున్నావు... మా కుటుంబానికి ఎన్నో విధాలుగా సహాయ పడుతున్నావు. నేను తొందరపడి ఆవేశంలో ఏదేదో అనేసినందుకు నాకే బాధగావుంది ... ఇకనుంచీ రోజూ మీఇంటికి పంపిస్తాను. ఎంతసేపు కావాలంటే అంతసేపు దాన్ని మీఇంట్లో వుంచుకో ... కాని ... కాని ... పూర్తిగా బంధాలన్నీ తెంచుకుని దాన్ని నీకే ఇచ్చేయమంటె మాత్రం అది సాధ్యమయ్యే పనికాదు"అంది చివరికి.

శారదకు తీరని ఆశాభంగం కలిగింది. అయినా దాన్ని పైకి కనిపించనీయకుండాసుశీల దగ్గర సెలవు తీసుకుని ఇంటికి వచ్చేసింది. భర్తతో ఈ విషయాలేవీ చెప్పకూడదని మౌనంగానే వుండిపోయిందిగాని కృష్ణమూర్తి

కన్నప్రేమ–కొన్నప్రేమ

మాత్రం ఆమెలోనిమార్పును ఇట్టేకనిపెట్టేసి భార్యని తరచి తరచి అడిగాడు. ఇక చెప్పక తప్పదని తెలిసి, తను సుశీలను అడిగినసంగతీ. దానికి ఆమె జవాబూ అన్నీ చెప్పేసిందిశారద. అలా అడిగినందుకు భర్త తనను కోప్పడతాడేమో అనుకుంది శారద. కాని కృష్ణమూర్తి భార్యను దగ్గరికి తీసుకుని ఆమె వీపు నిమురుతూ "పిచ్చి శారూ... ఏవేవో కలలు కంటావు. ఆ కలలు నిజం అవుతాయని భ్రమ పడతావు. ఎప్పుడైతె ఆ కలలు నిజం కావో అప్పుడు నిరాశతో కుంగిపోతావు. ఎంతైనా

> ## నా పేరు నిత్యానందం
>
> — భాగవతుల ఉదయశంకర్.
>
> నా పేరు నిరుద్యోగి నిత్యానందం
> మరి నా దరికి రాదు ఆనందం
> మాది చాల పెద్ద కుటుంబం
> మరి అందరికి నేనే ఆధారం
> ఉద్యోగాలవేటలో తరిగింది నాఅరికాలి మందం
> అయినా మానలేదు ఉద్యోగ ప్రయత్నం
> ఆ రోజు శీతాకాలపు శనివారం
> ఉదయాన్నె బయలుదేరాను ఉద్యోగం కోసం
> అయ్యింది మిట్ట మధ్యాహ్నం
> నాకు దొరకలేదు ... ఉద్యోగం
> నాకు వేసింది చా...మ ...గాం
> దూ... కనపడింది
> దన్ను చూడగానే
> నామీద నాకే
> నేనెప్పుడవుతాను
> మరి ఎప్పుడు ...తుంది నా జీవితం.

నువ్వు కోరిన కోరిక మరీ అసాధ్యమయినది. ఎవరు మాత్రం చూస్తూచూస్తూ తమ బిడ్డను మరొకరికిస్తారు నువ్వేచెప్పు ..." అంటూ ఆమెను ఊరడించాడు.

భర్త మాటలతో శారద మనసుకు కాస్త ఊరట కలిగింది.

మంజుల ఎప్పటిలా రోజూ శారద ఇంటికి వస్తూనే వుంది. శారద ఆమెకు అవీ ఇవీ పెట్టి ముద్దు చేస్తూనే వుంది. అయితె ఆమె మనసులో నిజమైన ప్రేమ పొంగి రావడం లేదిప్పుడు. ఒక వేళ వచ్చినా దాన్ని ఆమె అదుపులో పెట్టేస్తుంది. అతిగా మమతలు పెంచుకోవడం మంచిది కాదన్న అభిప్రాయం ఏర్పడిపోయింది ఆమెలో.

రోజులు వాటంతటవి దొర్లిపోతున్నాయి. ఒకరోజు ఉన్నట్టుండి సుశీల శారద ఇంటికి వచ్చింది. ఆమె చాలా అరుదుగా వస్తూంటుంది వాళ్లింటికి. లోపలికొచ్చి కూర్చోగానే శారద చేతులు రెండూ పట్టుకుంది సుశీల. "కన్నానన్న పిచ్చి ప్రేమతో ఆ రోజు మంజులను నీకివ్వనన్నాను. ఈ రోజు మనస్ఫూర్తిగా దాన్ని నీకు ఇచ్చేయడానికి సిద్ధపడి వచ్చాను ... శారదా నువ్వారోజు అన్నమాట ఎంతో విలువైనది. నేనే దాన్ని సరిగ్గా అర్థంచేసుకోలేక నీకు డబ్బు గర్వం వుందని అపోహ పడ్డాను. నేను నా పిల్లలకు ప్రేమతప్ప మరింకేమీ ఇవ్వలేను. ఆ ప్రేమతో వాళ్ల పెళ్లిళ్లుకావు. నిదానంగా ఆలోచిస్తే నేను చేసింది చాలా పొరపాటని నాకే తెలిసింది. మంజును నీకిస్తె అదయినా సుఖపడుతు... కనీసం ఒక పిల్లయినా కష్టాల బా... విముక్తురాలయిందికదా అని సంతో... దానికి బదులు ఆ సుఖాన్ని దానికి లేకుండా చెయ్యడానికి నాకేం హక్కుంది చెప్పు. ఇప్పుడు సరోజ పెళ్లే పెద్ద సమస్య అయి కూర్చుంది నాకు. అప్పోసొప్పో చేసి దానికి పెళ్లిచేసే తాహతుకూడా నాకులేదు. అప్పుచేస్తె తీర్చేదెవరు ... బు యింకా చిన్నవాడు. వాడు ఎదిగి ... స్తాడంటె అప్పటి వా... ఇవన్నీ ఆలోచించి నే... నేను ఆవేళ అన్న ...క్షో...క మంజులను నువ్వెలా పెంచినా, ...సినా ... భ్యంతరం లేదు ..." ...అ చెప్పింది. అప్పటికే ఆమె కళ్లవెంట నీళ్లు కారుతున్నాయి, గొంతు దుఃఖంతో జీరపోయింది.

శారద కూడా కళ్లు తుడుచుకుని "వద్దు సుశీలా...నువ్వు దుఃఖా వేగంలో ఇప్పుడిలా అంటున్నావు. ఆ తరువాత పశ్చాత్తాప పడతావేమో..." అంది.

సుశీల గొంతు సవరించుకొని దృఢ స్వరంతో అంది. "లేదు శారదా...నిజంగానే చెబుతున్నాను. పశ్చాత్తాప పడవలసిన అవసరం నాకు రానే రాదు. నా మంజును నువ్వు కంటికి రెప్పలా చూసుకుంటావన్న నమ్మకం నాకుంది. ఇక నే వెళ్తా ఇంట్లో చాలా పనుంది." అని చెప్పి గబగబా లేచి వెళ్లిపోయింది.

శారద మనసు ఆ రోజంతా ఆనంద తరంగాలపై తేలిపోయింది. భర్త ఆఫీసు నుంచి రాగానే అతనికీ సంగతి ఎంతో ఉత్సా

హంతో చెప్పింది. అతను మాత్రం ఆమె అంతగా సంతోషించలేదు. పైగా "ఏమో శారూ...తన వారందరి నుంచి బలవంతంగా దూరంచేసి మనం పెంచుకుంటె ఆఅమ్మాయి నిజమైన సుఖసంతోషాలతో వుంటుందని నాకు నమ్మకంలేదు." అన్నాడు సాలోచనగా.

శారద "వుండగలదని నాకు నమ్మకం వుంది. తల్లిని మరిపించి నేనే తల్లి అనిపించేలా చేస్తాను." అంది గంభీరంగా.

"సరే నీ ఇష్టం." అని వూరుకున్నాడు కృష్ణమూర్తి.

మర్నాడే వెళ్లి ఇహనుంచీ మంజులను పూర్తిగా తానే ఉంచేసుకుంటానని చెప్పి ఇంటికి తీసుకొచ్చింది శారద. కాని మనసంతా తమ ఇంటిమీదే వుండేది ...మా. మా టి మా టి కీ మా ఇల్లు, ...గా అమ్మ, మా అక్కయ్య మా అన్నయ్య అంటూ తనవాళ్ల గురించే చెబుతూండేది. మూడురోజులకోసారి 'మా ఇంటికి వెళతా, మా అమ్మ దగ్గరికి వెళతా' అంటూ మారాం చేసేది. శా...కిది ...మనిపించింది. ఎంత ముద్దు... ఆమె మనసు అటే... చూసి లోలోపల నా... అని పిలు మంజూ... చెప్పినా వినక 'ఇది మీ... తవుతుంది? నువ్వు పిని... అమ్మవుకావు.' అంటూ ...ండికెళ్తేది. శారద కొక్కోసారి కోపం వచ్చినా తమాయించుకుని ఓర్పుతో వుండడం చాలా అవసరమని తనను తనే హెచ్చరించుకునేది. ఒకసారి మంజులను బజారుకు తీసుకెళ్లి రకరకాల బట్టలూ, బొమ్మలూ, మిఠాయిలూ కొనిపెట్టింది. అవన్నీ చూసి మురిసిపోయి మంజుల తన ఇంటినీ, తన వాళ్లనూ మరచిపోతుందేమో అని ఆమె ఊహ! కాని ఏ ఒక్కటీ ముట్టుకోకపోవడం చూసి ఆశ్చర్యంతో "ఇవన్నీ నీకే మంజూ, తీసుకో" అంది. మంజుల విచారంగా "మా చెల్లికి ఒక్క గౌను కూడా లేదు. మా అక్కయ్యలెవరికీ మంచి బట్టలు లేవు. మరి నేను మాత్రం ఇంత మంచిబట్టలు ఎలా కట్టుకోను?" అనేసింది. ఆ లేతమనసులో తనవారిపట్ల వున్నప్రేమను చూసి శారదకు ఆశ్చర్యమేసింది: తన వాళ్లందరూ దగ్గర్లోనే వుండగా ఆమె మనసును తన వైపుకు తిప్పుకోవడం కష్టమని ఆలోచించి, భర్తను అక్కడినుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకోమని పోరు పెట్టసాగింది. ఆమె పోరు పడలేక అతను దూరంగా వున్న మరొక ఊరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. సుశీలకు ఈ విషయం తెలిసినప్పుడు ఆమె అభ్యంతరమేమీ చెప్పలేదు.


ప్రయాణం రోజు దగ్గర పడుతున్నకొద్దీ సుశీల–శారదలిద్దరికీ గుండెల్లో ఆరాటంగానే వుంది. మంజులను చివరిసారిగా కొన్నాళ్ళుంచుకుంటానని చెప్పి తీసుకెళ్లింది సుశీల. మంజులకు తానిహ ఎక్కువరోజులు అక్కడ వుండబోదనీ, శారద పిన్నితో ఎక్కడికో దూరంగా వెళ్లిపోవాలనీ తెలిసినా ఎప్పుడూ పరాయి ఊళ్లకు వెళ్లి వుండక పోవడం చేత రైల్వుప్రయాణమంటే సరదాపడుతూ అసలు విషయాన్ని గురించి ఆలోచించలేదు.

శారద రోజూవెళ్లి మంజులను చూసి వస్తోంది. ఆ రోజుకూడా అలాగేవెళ్లి కాసేపు సుశీల ఇంట్లో కూర్చుని ఇంటికి బయులుదేరింది శారద. ఆమెను వీధి చివరిదాకా దిగపెట్టడం సుశీలకూ, మంజులకూ అలవాటయిపోయింది.

స్నేహితురాళ్లిద్దరూ ఏవో కబుర్లు చెప్పుకుంటూ ముందు నడుస్తున్నారు. మంజుల కాస్త వెనకగా న... ...వాళ్లు వీధి చివరికొచ్చేసరికి ఒక కా... ...స్త్రున మలుపు తిరిగి ...శీల, శారదలిద్దరూ చటుక్కున పక్క... ...వెనక్కి తిరిగి ...చూశారు. ...స్తు మధ్యన కారు కెదురుగా వస్తోంది. ...ఉన్నచోటినుంచే "పక్కకు తప్పుకో మంజూ" అంటూ గట్టిగా కేక పెట్టింది. సుశీలమాత్రం ఒక్క అంగలో దూకి వెళ్లి మంజులను ఇవతలికి లాగేసింది. కూతురునయితే రక్షించగలిగింది గాని తాను మాత్రం కారు క్రింద పడిపోయింది సుశీల.

ఇదంతాఒక్కక్షణంలో జరిగిపోయింది. అయితే సడన్ బ్రేకుతో కారు ఆగిపోవడం వల్ల సుశీలకు అట్టే దెబ్బలేమీ తగల్లేదు. వీధిలోని జనమంతా పరుగెత్తుకొచ్చి సుశీలను పైకి లేపారు. కారు డ్రైవరు దిగి కంగారుగా చూశాడు సుశీలను. జనమంతా ఇప్పుడు సుశీలను వదిలేసి డ్రైవర్‌చుట్టూ మూగారు. ఈ హఠాత్సంఘటన చూసి దిగ్భ్రాంతురాలయి నిలబడిపోయిన శారద అప్పటికి తేరుకుని సుశీలదగ్గరికి చేరుకుంది. తనకు ఎక్కువ దెబ్బలేమీ తగల్లేదనీ డ్రైవరును వదిలేయమనీ సుశీల చెప్పిన తరువాత అతన్ని వదిలారు. అతను కృతజ్ఞతగా సుశీలకు నమస్కారం చేసి కారు తీసుకుని వెళ్లిపోయాడు. భుజంమీది నుంచి కొద్దిగా రక్తం కారుతూండడంతో ఆమెను దగ్గరేవున్న డాక్టరుదగ్గరికి బలవంతంగా తీసుకెళ్లి కట్టు కట్టించింది శారద. సుశీల మొహంలోకి చూడాలంటేనే సిగ్గుగా వుంది ఆమెకిప్పుడు. ఆమెను ఇంట్లో వదిలేసి ఇహ అక్కడుండలేక గబగబా తన ఇంటికి వచ్చేసింది.

ఇంటికి రాగానే రకరకాల ఆలోచనలు ఆమెను చుట్టుముట్టాయి. 'తను ఎంత పొరపాటుచేసింది నిజంగా? మంజులను కన్నతల్లికంటె ఎక్కువగా చూసుకుంటా... ఎన్నో ...ప్పాలు పలికింది. పసిపిల్లలకు ...వలసినది నిజమైన ఆప్యాయతా, అనురాగాలేకాని డబ్బుతో కొనిపెట్టిన వస్తువులు కావని తనుగ్రహించలేక పోయింది. కన్న కడుపుతీపి ఎరుగని తను కన్నతల్లికి సాటి రాదని ఎన్నడూ ఆలోచించ లేకపోయింది. కడుపుతీపి అంటె ఏమిటో తనకిప్పుడే అవగాహన అయింది. తాను మంజులకు ఎన్నటికీ తల్లికాలేదు. కన్నప్రేమకు కొన్నప్రేమ సాటి రాగలదా?



35 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్లు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ క్రా ఆసుపత్రి
గౌరిగూడ నయ బస్ డిపో ఎదుటు,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

దేహపుష్టికి.
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17.

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగంచిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, పోన్:551, మార్వాడి గుడివద్ద, తెనాలి,
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

మహాగారడి జాల రహస్యం

ఆశ్చర్యం అద్భుతం! ఇందులో మాయంచేయుట మొదలగు జాల విద్యలు, చీట్లపేక ట్రిక్కులు ఇంకనూ సుమారు 500 రహస్యాలు గలవు. పోస్టు ఖర్చుతో రు. 5—00.

కుట్టుపని స్వబోధిని: రకరకాల దుస్తులు, స్వయంగా కత్తిరించి, కుట్టు నేర్చుకోవచ్చును. చిత్రపటములతో పోస్టు ఖర్చుతో రూ. 6—50.

వర్తక రహస్యములు: స్నో, సిరాదినుసులు, అగరవత్తులు, పళ్లపొడి, హేరాయిలు, అత్తరు, తయారు చేయు రహస్యాలు ఉన్నాయి. పోస్టు ఖర్చుతో రూ. 6—50.

MEENA & Co.
P. B. No. 297. Madras-1.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

శ్రీ పి.వి. కి కొత్త పదవి :

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును అఖిలభారత కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శిగా నియమించడం తెలుగు వారికి గర్వకారణమయింది. ఎప్పుడో న్యాపతి సుబ్బారావుగారు, కళావెంకటరావుగారు ప్రధాన కార్యదర్శులుగా పని చేయడం నిజమే. కాని దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న నేటి క్లిష్ట పరిస్థితిలో కాంగ్రెస్ నిర్వహించవలసిన బాధ్యతలను బట్టి శ్రీ పి. వి. నరసింహారావు కర్తవ్యంకూడ గురుతరం. ఎన్నికలుత్వరలో రానున్నాయి కాబట్టి, అభ్యర్థుల ఎన్నికలో ఆంధ్రప్రదేశ్‌లో ఏ వర్గానికీ అన్యాయం జరిగే ప్రమాదం వుండదు శ్రీ పి. వి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాబట్టి.

యువ భారతి—శ్రీ శ్రీ :

యువభారతి సమావేశాలకు [illegible]స్తున్న జనాన్ని ఆ సంస్థ ఇదివరకు ప్రచురించి[illegible] పుస్తకాల రెండు లక్షల పై చిలుకు [illegible] [illegible]గాస్తున్నప్పుడు సాహిత్యం పై ప్రజ[illegible] [illegible]ఆసక్తి [illegible]ందనే భావం డిసెంబర్ మొదట[illegible] ఉపన్యాస మంజరిలో [illegible]వేశంలో నాకు మరింత ధ్రువపడింది. [illegible]ప్రధానంగా ప్రసంగం జరిగిన ఈ [illegible]వేశానికి [illegible]పు నాలుగు వేల మంది జనం కిటకిటగా వచ్చి జనగణమన వరకూ దాదాపు నాలుగు గంటల పాటు ఓపికతో ఉండి వినడం సాహిత్య పిపాసకు మరొకతార్కాణం. స్వాగతం తర్వాత శ్రీ వంగపల్లి విశ్వనాథం నివేదిక చదివి తమ సంస్థ భావి కార్యక్రమాన్ని విశదీకరించిన మీదట అధ్యక్షుడు శ్రీకె. వి. గోపాలస్వామి 'నూతన సాహితీ మిత్ర పథకం' ఆవిష్కరించి, యువభారతి సాహిత్య ప్రచార కార్యక్రమాన్ని ప్రశంసించారు. ముఖ్య అతిథి మంత్రి శ్రీ మండలి కృష్ణారావు ప్రతిభా లహరిని ఆవిష్కరిస్తూ, యువభారతి ముసలి భారతిగా మార రాదని చలోక్తి విసిరారు. ఆగ్రా హింద్ సంస్థాన్ అధ్యక్షులు శ్రీ పద్మభూషణ శ్రీ మోటూరి సత్య నారాయణ ప్రసంగిస్తూ యువభారతి సమీకరిస్తున్న జనార్ణవాన్ని చూచి ఆనందిస్తూ, ఇతర రాష్ట్రాలలో కోటి మంది తెలుగు వారున్నారని పంజాబులో తెలంగీ అంటే పహల్వాను. యు. పి. లో తెలంగా అంటే పోలీసు. మహారాష్ట్రలో తెలంగాలంటే జ్యోతిష్కులు. "ప్రాణహితా నదినుంచి పాలార్ వరకు బర్మా నుంచి బళ్లారి వరకు తెలుగు ప్రాంతం" అని అంటూ, సాహిత్యం ఆత్మానందం కోసమన్నది పాత మాట అని, ఆత్మానందంకోసం మనభాష, వ్యావహారానికి ఇంగ్లీషు అనే అపోహ పూర్వం వుండేదని ఇప్పుడు తెలుగు అధికార భాష గనుక తెలుగు సాహిత్యం ఆత్మానందం కోసమే కాక, ప్రజోపయోగకరం పరిపాలనోపయోగం కావాలని అన్నారు. సింధూరం మొదలయిన పుస్తకాలను ఆవిష్కరించిన అధికార భాషా అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రస[illegible] యువభారతి జనసముదాయం తెలుగు తల్లి[illegible] మందహాసం విరియజేసినట్లు ఎడారి మధ్యన తెలుగు పుష్పరాశి పోసినట్లు వుందన్నారు. తెలుగులోకి ప్రతి వర్గం, ప్రతి ప్రాంతం మాట చేరాలని సూచించారు. డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం శ్రీశ్రీ కవితను గురించి విపులంగా ప్రసంగించారు. శ్రీ వేంకటేశ్వరరావు వందన సమర్పణతో [illegible]వేశం [illegible]ప్తమయింది.

[illegible] [illegible]ంగీత, నాట్యకళాశాల [illegible]త్సవం డిసెంబర్ 2వ [illegible]భవంగా జరిగింది. [illegible]వార్షి ప్రారంభోత్సవం జరి[illegible] [illegible]ద్యాంసులు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నూకల చిన[illegible]రాయణ అధ్యక్షతన కొనసాగిస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు. ఈ వారంరోజుల పాటు శ్రీయుతులు నూకల చినసత్యనారాయణ, పప్పు సోమేశ్వరరావు, శ్రీమతి మాలతీ పద్మనాభరావు, సి. వి. కిట్టప్ప, శ్రీమతి వసుమతీదంతావే, సి. కపాలీశ్వరరావు, శ్రీమతి విశాలాక్షి శివరాం, సి. హెచ్. భీమశంకరరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి విజయలక్ష్మి, కుమార్ పిస్సే, మొదలయిన వారు తమ మధుర గాత్రంతో, జంత్ర వాద్యాలతో శ్రోతలను తన్మయులను చేశారు. చివరి నాడు శ్రీమతి మోహినీదిల్‌సుక్‌రాం బహుమతులు పంచిపెట్టారు. ఇంతటి శ్రవణపేయమైన వుత్సవాన్ని ఎంతో సమర్థంగా ఏర్పాటు చేసిన శ్రీ నూకల చినసత్యనారాయణ అభినందనీయులు.

ప్రపంచ తెలుగు మహాసభకు విదేశప్రతినిధులు:


వచ్చే ఉగాదికి మహావైభవంగాజరుగనున్న ప్రపంచ తెలుగు మహాసభకు విదేశాలలోని తెలుగువారు, ఇతర ప్రతినిధులు దాదాపు 70 మందిరానున్నారని, అక్కడి తెలుగువారి స్థితి గతులను తెలియజేస్తారని మహాసభ ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఎస్. వి. ఎస్.

ప్రసాదరావుగారు తెలియజేశారు. ఈ ప్రతినిధులంతా విదేశాలలో తరతరాలు నివాసం ఏర్పరచుకొన్న వారి సంతతివారో లేదా రెండు తరాలుగా వున్నవారోనని ఆయన తెలిపారు. మారిషస్‌నుంచి శ్రీ సీతాస్వామి పంగారు, రామయ్య మొదలయిన పదిమంది, మలేషియా నుంచి అప్పారావు మొదలయిన పదిమంది, బర్మానుంచి కొండయ్య, అప్పారావు మొదలయిన ఐదుగురు, శ్రీ లంకనుంచి శ్రీమతి మీనాక్షిసుబ్బలక్ష్మి, శ్రీమతి గాయత్రమ్మ మొదలైన నలుగురు, సోవియట్ యూనియన్ నుంచి ప్రముఖ విద్యావేత్త కోలంక సీతారామయ్య, స్మిత్ మొదలైన ఐదుగురు అమెరికానుంచి డాక్టర్ మాలకొండయ్య మొదలైన ఐదుగురు, ఫిజీనుంచి శ్రీమతి లంగాయిజానకి సూర్య సి. టి. ఎస్. రెడ్డి మొదలైన ఐదుగురు, హాంగ్ కాంగ్ నుంచి, [illegible] మొదలైన నలుగురు, [illegible] నుంచి [illegible] [illegible] మొదలయిన నలుగురు, ఇండోనేషియా నుంచి [illegible] [illegible] సింగపూర్ నుంచి టి. ఎస్. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వస్తున్నారు. వీరంతా [illegible] [illegible].

ఇప్పటంతో పాల్గొని [illegible]
వారికి అందజేస్తారు [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

అధికార భాషగా తెలుగు

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]



మద్రాసులోని తెలుగు సాంస్కృతిక సంఘం 'కళాభారతి' తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కె.వి. మహాదేవన్ సంగీత విభావరిలో శ్రోతలను రస సాగరాభూర్ణంతో ముగ్ధులను చేసిన శ్రీ రామకృష్ణ, శ్రీమతి పి. సుశీల. సంగీతదర్శకుడు శ్రీ మహాదేవన్‌ని, సహాయకుడు శ్రీ పుహళేందిని కూడా చిత్రంలో చూడవచ్చు. శ్రీ బాలసుబ్రహ్మణ్యం, కుమారి ఎల్. ఆర్. ఈశ్వరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రోతలని ఆనందింపచేశారు.

లతో అన్నారు. "అధికారిక పత్రికలు పత్రికలు పత్రికల [illegible] [illegible] భారత భాషలు సామర్థ్య [illegible] ఉండాలని, పబ్లిక్ సర్వీసు పరీక్షలు [illegible] [illegible] తర్వాతలో ఆయన [illegible] [illegible] [illegible]" అని ఆయన తెలిపారు. [illegible] [illegible] ప్రతినిధి అధికారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. పబ్లిక్ సర్వీసులలో ఆయా రాష్ట్ర ప్రయోజనం [illegible].

ఇప్పటి ప్రకృతి చిత్రకారుడు

ఇప్పటి యువ ప్రకృతి చిత్రకారుడు శ్రీ [illegible], శ్రీ [illegible] పవర్ నడుపుతున్నాను వారితో కళాభవన్‌లో ఏర్పాటుచేసిన ప్రకృతి చిత్రాల ప్రదర్శన [illegible] పలువురి ప్రశంసలందుకుంది. ప్రముఖ శ్రీనివాసులు శ్రీ ఎం. ఎస్. [illegible] ప్రారంభించారు. శ్రీ [illegible] [illegible] గత [illegible] సంవత్సరాలు [illegible] [illegible] మద్రాసులోని లలిత కళా మహా విద్యాలయంలో నాలుగేళ్ళు కమర్షియల్ ఆర్ట్స్ అధ్యయనం, [illegible], నవ్యాంకనం చేసి, [illegible] మద్రాసులోని [illegible] కళా మహా విద్యాలయంలో అధ్యాపకుడు. [illegible] నవంబర్ 1953 లో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రశంసాపత్రాలు [illegible] [illegible] కొన్నారు. [illegible] కళాకారులుగా మిత్రుడు ప్రదర్శనలు జరిపి ప్రముఖులు ఎస్. ఎ. స్కాలర్ సంవత్సరం [illegible].

ఉపశ్రుతి :

"ఖైదుకు [illegible] [illegible] [illegible]" అన్నారు ఒక [illegible] నాయకునితో, "అలాగు [illegible] నాయకులు ప్రజలనుంచి దూరముప్పుడు [illegible] ఆ [illegible] తెలిసింది" అన్నారు ఆ [illegible] నాయకుడు.


ములగ కాడల పాలోళి

— టి. రామలక్ష్మి.

లక్ష్మీన స్త్రీ సగం పాలు [illegible] వెళ్ళుగా [illegible] [illegible] [illegible] [illegible] ఎలా [illegible] పోసి, [illegible] [illegible] [illegible] [illegible], ఉప్పు, మిరపకాయ (అంటే చెప్పే వేయనవసరంలేని) వేసి, [illegible] తెలుసుకుని, వేయించి అందులో యూ తరుగుడుని పోసిన ముక్కలు నేను, [illegible] [illegible] [illegible] ఉడకనివ్వాలి. ముందు కాడల ముక్కలు మెత్తగా ఉడికిన తర్వాత (నెమ్మదిగా చెయ్యాలి) [illegible] ఉంచుకున్న [illegible] పిండిని, [illegible] కొంచెం ఉప్పు పోసి, బాగా కలిపి, [illegible] ఉడికించాలి. [illegible] [illegible] [illegible] ఉండాలి. (ఎందుకంటే మాడిపోకుండా) కొంచెం నెయ్యికి కూర ఉడికి, పాలోళిగా బాగా [illegible] [illegible]. ములగ కాడల ములగపులుసు సరిపోయినంతగా యూ కూర తినడానికి చాలా రుచిగా ఉంటుంది.

పాలవంచి [illegible] — [illegible] — [illegible], [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].



గంట రెండు సార్లు మ్రోగింది. చివరంటా కాలిన సి   యటకు విసిరి హారన్ ... మూడు సార్లు వాయించి
వాచీ వంక చూసుకున్నాను. ఎనిమిదీ నలభయి ఐ

ఇంజను స్టార్ట్ చేసి వెనక్కి తిరిగి చూసేను. ప్రయాణీకులు ఇరవయికి పయిన ఉండరు. పెదకూరపాడుకు అది చివరి బస్సు. ఊరు దాటుతున్నప్పుడు నాకు బస్సు హెడ్ లయిట్ల మీద నాకు అనుమానం కలిగింది. ఆ పూట డిపోలో నాకు ఇచ్చిన బండి మంచిది కాదు. దారి మంచిది కాదు. వెనక టయిర్లలో గాలి నిండుగా లేదు. అన్నిటికీ మించి ఆ రూటుకు నేను కొత్త. కండక్టరు ఆంజనేయులు కొత్త.

పెదకూరపాడు దాటి బస్సు నాలుగయిదు మయిళ్ళు నడిచిందో లేదో గుడ్డిగా వెలుగుతూన్న హెడ్ లయిట్లు కుదుపులకు కనక్షన్ తెగిపోయినట్లు ఆరిపోయేయి. అవి కృష్ణ పక్షమి రోజులు. చీకటి చిక్కగా ఉంది. నాకు రాత్రుళ్లు కళ్లు సరిగా కనిపించవు. పరిచయమున్న దారి అయితే కళ్లు మూసుకుని బస్సును నడపవచ్చు. ఆ రూటులో రావటం నా కది ప్రథమం. హెడ్ లయిట్ల స్విచ్‌తో తంటాలు పడుతూ కష్టం మీద గుడ్డిగా బస్సును ఓ ఫర్లాంగు నడిపి ఆ పయిన నడపటం తెలిక అనిపించక రోడ్డు మీద నిలిపివేసేను.

"ఏటయింది గురో ?" అడిగేడు ఆంజనేయులు.

"హెడ్ లయిట్లు వెలగటం లేదురా అబ్బాయ్" అన్నాను.

ఆంజనేయులు తన సీటులోంచి లేచి ముందుకు వచ్చి, "బేటరీ వీక్‌గా ఉందా ?" అడిగేడు.

"బేటరీకేం నిక్షేపంగా ఉంది. ఎటొచ్చీ కనక్షను సరిగా లేనట్టుంది."

"ఏటి చేయడం ?"

నవ్వి "భజనరా బాబూ భజన. నాకా దారి కొత్త. బండిని ఇక్కడాపకపోతే డిపో చేరదు" అని జేబులోంచి సిగిరెట్ తీసి వెలిగించాను. సిగిరెట్ ఖరీదు ఎక్కువయ్యే సరికి పొగ రుచిగా ఉండటం లేదు. గుండె నిండా పొగ పీల్చి వదిలి, అద్దంలోంచి బయటకు చూస్తూ "ఆ లయిట్లు కనిపిస్తున్నాయే. అదేవూరు ?" అడిగేను.

"నాకూ తెలవదు గురూ."

"నా ఖర్మకొద్దీ దొరికేవు కదరా బ్రదర్" అని వెనక్కి తిరిగి ఆడవాళ్లకయి నిర్దేశింప బడిన సీటులో ఠీవిగా కూర్చున్న ఒక కళ్ల జోడాయనను నుద్దేశించి, "మీదేఊరు సార్?" అని అడిగేను.

"అమరావతి మా స్వగ్రామం" అన్నాడు

"మీకు ఈ రూటు బాగా తెలిసే ఉండాలి" అన్నాను.

తెలుసన్నట్లు అతను తలూపుతోంటే కళ్ల జోడు జారి ముక్కు చివరికంటూ వచ్చింది.

"కొద్దిగా ఇలా వస్తారూ ?" అన్నాను

అతను కళ్లజోడు సవరించుకుని ఇబ్బందిగా లేచివచ్చి ఆంజనేయులు ప్రక్కన నిలబడి ఏమిటన్నట్లు చూసేడు.

"అదో ఆ కనిపిస్తుంది ఏ ఊరు?" అడిగేను.

చెప్పేడు.

"అక్కడికి సత్తెనపల్లి ఎంత దూరం ఉంటుంది?

చెప్పేడు.

నేను చటుక్కున ఆంజనేయుల వంక చూసి, "అబ్బాయ్! నువ్వాపని ఎందుకు చేయకూడదూ?" అన్నాను.

"ఏమిటి?"

"సత్తెనపల్లి వెళ్లి రాకూడదూ?"

"నేనా?"

"నువ్వే"

"వెళ్లి?"

"సత్తెనపల్లి డిపోనుండి ఏ మెకానిక్కు యినా కొట్టుకువస్తేనే మనకు మోక్షం. ...మా రాత్రంతా నీకూ, నాకూ ఈ ప్రయాణీకులకు ఈ ... ...ప్పదు"

"గురో —

... ...లన కాదు. ...

... ...ు ఆ...

నాకు దా... ...

కుని సత్తెనపల్లి చేరుకుందమంటే ఇది ట్రంకురోడ్డా ఏమిటి?" అన్నాడు.

అతని మాటలకు నాకు ఒళ్లు మండు కొచ్చింది. అదేం పాపమోగాని నాకు దొరికే కండక్టర్లెవరూ నా మాట వినిపించుకోరు. "ఇప్పుడేమిటీ చేయడం?" అడిగేను.

"నేను బస్సు చూస్తుంటాను గాని, నువ్వు సత్తెనపల్లి ఎందుకు వెళ్లిరాకూడదు? రూల్సు ప్రకారం..."అని అంటుంటే అతని మాటలకు అడ్డువచ్చి, "నువ్వు నాకు రూల్సు చెప్పక. వెళ్ళకపోతే మానెయ్‌గాని పోయి నీ సీటులో కూర్చో"అని విసురుగా సీటు మీంచి లేచి క్రిందకు దిగేను. రోడ్డుమీదగాలి చల్లగా ఉంది. పయికి చూసేను.చుక్కలు కనబడటం లేదు. వర్షం రావొచ్చేమో. ఆకాశం ఉండుండి మెరుస్తోంది. వర్షం వస్తే బస్సు ఇక్కడే దిగబడిపోతే పరిస్థితి అధ్వాన్నంగా ఉంటుంది. ఆరు నూరయినా నూరు ఆరయినా నేనీరాత్రి ఇంటికి చేరుకోవాలి. చిన్న పిల్లలకిద్దరికీ ఒంట్లో బావుండలేదు. పిల్లల్ని హాస్పిటలుకు తీసుకు వెళ్లమని సరస్వతికి చెప్పేను. తీసుకు వెళ్లిందో, లేదో? సిగరెట్ రోడ్డు ప్రక్కకు విసిరి బస్ ముందుకు వచ్చేను. చెరొక ఇద్దరు ప్రయాణీకులు హెడ్‌లయిట్లను పంచుకుని పరీక్షగా చూస్తున్న వాళ్లల్లా నేను ముందుకు రాగానే లయిట్లమీంచి చేతులు తీసేసేరు.

"బస్సు ఎప్పుడు కదులుతుందండీ?" అడిగేడొకతను.

"హెడ్‌లయిట్లు వెలగకపోతే ఎట్లాగయ్యా నడపటం?"అన్నాను.

"ఎందుకు వెలగటం లేదో మీరు విప్పదీసి చూడవచ్చు కదా!"

"చూడటానికి రూల్సు ప్రకారం మాకు అధికారం లేదు. మీరన్నట్లు విప్పదీసి చూడొచ్చు. ఏదయినా పార్టు పోయిందంటే నా నెత్తిన రుద్దుతారు" అన్నాను.

అనిబస్సు ఎక్కి నా సీటులో కూర్చున్నాను. ఈ దర్బీసు రూటులో చెత్తబండిని ఇచ్చినందుకు డిపోవాళ్లమీద కోపం వస్తోంది. ఒహాటే పనిగా కూర్చోవటం వలన నడుం నొప్పిగా ఉంది. సిగిరెట్లు ఎక్కువ తాగటంవలన నోరు ... ఉంది. సీటుకు చేరగిలబడి కూర్చుం... ...సు అసామీ నాదగ్గరకువచ్చి.

... ...ది..."అన్నాడు.

...

...గా తెలును. ...ను మీ ప్రక్కన నిల... ...ఉంటాను. మీరు (డ... ...డండి చిన్నగానే వెడదాం. ఏమంటారు ...న్నాడు.

అతని సలహా నాకు నచ్చింది.

"మీ పేరేమిటి?" అడిగేను.

"అచ్యుతరామయ్య" అన్నాడు.

"అట్లానే కానిద్దాం" అని వెనక్కి తిరిగి "ఆంజనేయులూ క్రిందున్న వాళ్లను బస్సు ఎక్కమను." అని అరిచి ఇంజను స్టార్ట్ చేసేను.

అందరూ ఎక్కేక ఆంజనేయులు తలుపు వేసి "రయిటో" అని అరిచేడు.

బస్సు కదిలింది. హెడ్‌లయిట్లు వెలుగుతాయేమోనని మరోసారి ప్రయత్నించి చూసేను గాని వెలగక పోయేసరికి స్విచ్‌లను ఆన్‌లోనే ఉంచి అచ్యుతరామయ్య వంక చూసేను. అతని అభయ హస్తం నాకు ధయిర్యంగా నిలిచింది.

పావుగంట పాటు బస్సును చిన్నగా నడిపేసరికి నా మీద నాకు నమ్మకం గట్టి పడింది. ఉండుండి మెరిసే మెరుపుల్లో కనిపిస్తున్న దారిని పట్టుకుని సీదా పోనీయటం, బయల్దేర బోయే ముందు నేను భయపడి నంత ఇబ్బందిగా లేదు. కూడలి వచ్చినప్పుడు, దారి చీలుతున్నప్పుడు అచ్యుతరామయ్య మార్గదర్శకత్వం ఉండనే ఉంది.

ఏకబిగిన గంటన్నర ప్రయాణం చేసేక నాకు అచ్యుతరామయ్య మార్గ దర్శకత్వం మీద సమ్మకం పుటుక్కున సడలింది. నా అంచనా ప్రకారం సత్తెనపల్లి ఎప్పుడో ఎదురయి ఉండాలి. రాలేదు. అతగాడు మమ్మల్ని ఎక్కడికి నడిపిస్తున్నాడో అర్థం కాలేదు. ఆ మాటే డయిరెక్టుగా అంటే అతగాడి మనస్సు చివుక్కుమంటుందని, "సత్తెనపల్లికి మరో గంట ప్రయాణముంటుందా?" అని అడిగేను.

"గంటా, భలేవారే – మరో పదినిమిషాల ప్రయాణమండీ అదో ఆ కనిపిస్తుందే అదే సత్తెనపల్లి – నేను మీకు చెప్పలేదు గాని మనం షార్ట్‌కట్‌లో వచ్చేం ..." అంటూ హిస్టీరియా ఫిట్ వచ్చిన వాడికి మల్లె "హోల్డాన్" అని నా చెవులు చిల్లులు

టైపిస్టుల మనస్తత్వం

ఒక వ్యక్తి చేతి వ్రాతను చూసి అతని గుణగణాలను నిర్ణయించడాన్ని గ్రాఫాలజీ అంటారు. సాంకేతిక విప్లవం మూలంగా టైప్‌రైటర్ల యుగం ఆరంభం కావడంతో యీ గ్రాఫాలజీ దెబ్బతిందట. ఇప్పుడు దీని స్థానే పశ్చిమ దేశాల్లో టైప్ స్క్రిప్ట్ నిపుణులు బయలుదేరారట. టైప్‌రైటర్ అక్షరాల మీద వేలితో కొట్టిన దెబ్బ, బలంగా, వేగంగా, నెమ్మదిగా, లేక అస్తవ్యస్తంగా వుంటే అవి బలానికి, ఉదాసీనతకి,నిస్పృహకి, దయకి, గర్వానికి, వంచనకి చిహ్నమట. పంక్చుయేషన్‌లో (వాక్యం విరామ చిహ్నాలు) తప్పులు కొడితే బాధ్యతా రాహిత్యానికి, లోభిత్వానికి చిహ్నమట. ఒక అక్షరానికి బదులు మరొక అక్షరం కొడితే అహంకారానికి, కపట మనస్తత్వానికి నిదర్శనమట. ఉత్తరం మీద సంతకం పెట్టకపోతే పిరికితనానికి నిదర్శనమట.

పడేలా, బస్సు దద్దరిల్లిపోయేలా అరిచాడు.

అతని అరుపుకు నా మెదడు బిగుసుకుపోయింది. ఆలోచించకుండా, ఏం జరిగిందో తెలుసుకోకుండా సడన్ బ్రేక్ వేసేను. ఆ ఊపుకు ఏ సిమెంటు రోడ్డో అయితే బస్సు పడిపోయేదే. రాళ్ల రోడ్డు కావటం వలన నిలదొక్కుకుంది. నా కాళ్లు, చేతులు చిన్నగా వణకటం మొదలెట్టేయి. నా గుండె వేగంగా కొట్టుకుంటోంది. నా గొంతులో తడారిపోయి ఏ మాటా వెంటనే బయటకు రాలేదు. నుదుటికి పట్టిన చెమట అరచేత్తో తుడుచుకుని అతనివయిపు చూసేను. అతను చలిజ్వరం వచ్చిన వాడికి మల్లె విపరీతంగా ఒణుకుతున్నాడు.

"ఏమయింది ?" అడిగేను చిన్నగా.

"బస్సు కిందఎవరో పడ్డారు..." అన్నాడు

నాగుండెలో రాయిపడింది. నేనుకూర్చున్న సీటుమీద బస్సు విడివడి నేను క్రిందకు జారిపోతున్నట్లనిపించ సాగింది.

అతనే తిరిగి అన్నాడు. "మీరు నావయిపు తిరిగి మాట్లాడుతున్నారు కదా...తెల్లటి గుడ్డలు వేసుకున్నతను... భగవంతుడా, అతను చచ్చిపోయి ఉంటాడు... అందుకనే [illegible]ాన్ అని అరిచేను..." అన్నాడు.

అతని ఒణుకు చూసిన తరవాత నాకూ దడ ఎక్కువయింది. ఈ ఏక్సిడెం[illegible]లాన డ్రయివింగ్ లయిసెన్సు అయిదారు నెలలపాటు రద్దు అవకమానదు. హెడ్‌లయిట్లు లేకుండా

హోల్డాన్

బస్సు నడపటం చిన్న అపరాధం కాదు గనుక ఈ ఆర్. టి. సి. లో కాదు, నాకు ఏ మంచి కంపెనీలోనూ ఉద్యోగం దొరకదు. నా జీవితం మళ్లీ మొదటికి వస్తుంది. హెడ్‌లయిట్లు పని చేయనప్పుడు బస్సు నడపకుండా ఉండవలసింది. జనం వచ్చినన్ను పట్టుకుని కొట్టక ముందు పోలీసు స్టేషనుకు వెళ్ళటం మంచి దనిపించి వణుకుతున్న చేతితో నా కుడివయిపు నున్న తలుపు హేండిల్‌ను పట్టుకున్నాను.

"ఏటయిందిగురో" అడిగేడు ఆంజనేయులు

"ఆంజనేయులూ, ఒక్క నిమిషం ఇలా వస్తావూ" అన్నాను.

"వస్తున్నా" అని మాట వెనకే వచ్చి. "ఏమిటి గురో ?" అన్నాడు.

"బస్సు క్రింద ఎవరో పడ్డారట. వెళ్లి చూడు" అన్నాను చిన్నగా. నా కంఠస్వరం నాకే కొత్తగా ధ్వనించింది.

ఆంజనేయులు రెండుక్షణాలపాటు ఒణుకుతున్న నా పెదవులవంక చూసి ఏదో అ[illegible] తూంటే. "ముందు చూసి[illegible] పంతులూ" అన్నాను విసుగ[illegible]

మారు మా[illegible] కుని క్రి[illegible]కు దిగేడు [illegible] మోచేతులుంచి [illegible] కళ్ళు మూసుకు[illegible] ఆంజనేయులు ఏం

చెబుతాడో నేనూహించగలను. బస్సు క్రింద చావు ఎంత ఘోరంగా ఉంటుందో నాకు తెలుసు. పడిన మనిషి శరీరం నుజ్జు నుజ్జు అయిఉంటుంది. ఆంజనేయులి మాట వినిపించటం తరువాయి నేను ఉండకూడదు. కళ్లు తెరిచి తలుపు తీసి పట్టుకున్నాను.

"గురో" అన్నాడు ఆంజనేయులు

"... ... ..."

"బస్సుక్రింద ఎవరూ పడలేదు గురో" అన్నాడు మళ్లీ.

నీళ్లలో మునిగిపోతున్న నన్ను ఎవరో పయికి లాగినట్లనిపించింది. అయినా ఆంజనేయులి మాట వెంటనే నమ్మబుద్ధి కాలేదు.

"వెనక్కి వెళ్లి చూడు" అన్నా[illegible]

"అదీ అయ్యింది. ఎవడూ నా మనిషి పడ్డాడని ఎవరు నీతో అంది ?.. అని వెంటనే సంతోషంగా. "గురో సడన్‌బ్రె[illegible] మహిమకేమో హెడ్‌లయిట్లు వెలుగుతున్నాయి ..." అరిచేడు ఆంజనేయులు

అతని మాటలకు ఒళ్లు పులకరి[illegible] నట్లయి [illegible] బరుగుకు చూసేను. [illegible] కనిపించ[illegible]దు.

[illegible]శ్వర్యం కలి[illegible]

[illegible] వెనక్కు [illegible] ట్రిప్పులో అచ్యుత రామయ్య బస్సు ఎక్కలేదు.

కన్నాను. నా దగ్గర కాకపోతే ఇంకెవరిదగ్గర చెప్పుకుంటావ్ నీ బాధ ? " అంది.

ఆప్యాయతతో ఆమె మెడచుట్టూ చేతులు వేసి లతలా ఆమెను అల్లుకుపోతూ డు "అమ్మా!" అని మరింత సిగ్గుపడిపోయిన శారదా మిల్స్ ప్రొప్రయిటర్ శేఖర్. నుదుటి మీద పడ్డ ఉంగరాలజుట్టు సవరిస్తూ "చెప్పు బాబూ" అందా మాతృమూర్తి. (ఇదేవిధంగా ఎంత రాసుకుపోయినా నవలా రూపానికిభంగం కలగదు.)

చివరికెలా ఐతేయేం అతను తన మనసులోని మాట వెల్లడించాడు.

"ఈ విషయానికేనా బాబూ ఇంత కంగారు పడ్డావ్?" అంది శారదమ్మ అతని నుదుటి మీద ముద్దు పెట్టుకొని. శేఖర్ చటుక్కున ఆమె పాదాలమీద వాలి "నీలాంటి తల్లిని పొందగల్గిన (?) నేను నిజంగా అదృష్ట

క. హృదయాలు మా. గా.

(13వ పేజీ తరువాయి)

వంతుణ్ణమ్మా !" అన్నాడు గాద్గదికంగా.

"నువ్వీ విషయం గురించి ఏమీ కంగారు పడకు. నువ్వు కోరుకున్న అమ్మాయితో నీ వివాహం జరిపించే బాధ్యత నాది" అని శారదమ్మగారు అంటుండగానే—

"అసంభవం !" అన్న రంగనాథంగారి గంభీర కంఠం గుమ్మం దగ్గర్నుంచి వినబడింది. ఇద్దరూ చటుక్కున అటు తిరిగారు.

"శేఖర్ ! నీ మాటలన్నీ విన్నాను. నువ్వు ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోడం అసంభవం! అలాంటి పిచ్చి ఆలోచన్లు ఏమీ పెట్టుకోకు! లండన్లో చదువుకుంటున్న శేషుమావయ్య కూతురు లతతో నీ వివాహం జరపటానికి నిశ్చయించుకున్నాను. ఇంక యీ నిర్ణయంలో ఏ మార్పు వుండదు!" అనేసి వెళ్లిపోయారు.

* * *

కిటికీ ఊచల్ని పట్టుకుని శూన్యంలోకి చూస్తూ నిలబడే శేఖర్ని చూస్తుంటే గుండె తరుక్కుపోయేది శారదమ్మగారికి. అతనిగెడ్డం బాగా మాసిపోయింది. కళ్లలో జీవం లేదు. అన్నపానాదులు కూడా...(అనుకుంటూ అతని దీనావస్థని మరో రెండు పేజీలైనా వర్ణించేసుకోందే నవలా స్వరూపం రాదు.)

నిద్రాహారాలు మానేసి రోజు రోజుకి కృశించిపోతున్న కూతురు బాధ చూడలేక ఒక నిర్ణయానికొచ్చి పరంధామయ్య రంగనాధం గారింటికి వెళ్లాడు. తన కూతుర్ని శేఖర్‌కిచ్చి పెళ్లి చెయ్యమని కాళ్లావేళ్లా పడి బతిమాలాడు. రంగనాధంగారు ఒప్పుకోలేదు. విసిగిపోయిన పరంధామయ్య లేచి కండువా భుజాన వేసుకుంటూ "రంగనాధంగారూ


HONEY BEE
మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది
ఏరికోరిన ఫ్రెంచి,
భారతదేశపు
ద్రాక్షపళ్ళ
బ్రాందీలలోంచి
ఉత్కృష్టంగా
హనీ బీ బ్రాందీ చవిచూడండి
ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి
హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!
"మార్కెట్ చేయువారు హెర్బర్ట్ సన్స్ లిమిటెడ్"
"బాటిల్ చేయువారు మేక్‌డొవెల్ డిస్టిలరీస్"

డా. సి.వి.కె రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్త ప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్రనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశి యంత్రముల తో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

SUVARNA

క. హృదయాలు మా. గా.


మేం కూటికి పేదలైతే అయ్యాంకానీ అభిమానానికి కాము. అంతగా అయితే నా కూతురు పీక నా చేతులో నేనే నులిమేసి ప్రేమకి దాన్ని బలిచేసి పారేస్తాను, ఇదే నా ఆఖరి నిర్ణయం!" అంటూ వడివడిగా బైటికి వెళ్లబోయాడు.

ఆయన గుమ్మం దాటబోతుంటే "అన్నయ్యా!" అనే పిలుపు ఆయన్ని ఆపు చేసింది. ఆయన వెనక్కి తిరగ్గానే అప్పటి వరకూ గుమ్మం దగ్గరే నిలబడివున్న శారదమ్మ పరిగెత్తుకుంటూ వచ్చి ఆయన కాళ్లమీద పడిపోయింది. ఆనంద భాష్పాలు తుడుచుకుంటూ "చెల్లెమ్మా" అంటూ ఆమెను లేవనెత్తాడాయన.

"ఏమిటి శారదా, ఈయన మీ అన్నయ్యా?" అని విస్తుపోతూ అడిగారు రంగనాథంగారు.

"అవునండీ! చిన్నప్పుడే విడిపోయిన మేము ఈ విధంగా కల్సుకోగలమనుకోలేదు!" అంటూ అమితానందంతో అన్నది శారదమ్మ!

"అసలు మీ రిద్దరూ ఎలా విడిపోయారూ?" అని ఎవరూ అడగకుం
"అవి నేను రెండోక్లాసు చదువు రోజులు ...!" అంటూ ఫ్లాష్‌బాక్ ... నారంభించింది శారదమ్మ. (ఈ గత చరిత్ర పరిమాణం ఇంతని నిర్ణయించగల శక్తి గాని, హక్కుగానీ ఏ నవలా రచయితకీ లేవు గనుక అసలు ... భాగాన్నే ... వూహించు

ఋతుక్రమం ఆలస్యమైతే ?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి
'దేవి పిల్సు' ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును


1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును....
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు
FULL COURSE 28 ...
HALF COUR...
(ప...టదొరకును
Mfrs:- SEENU & CO., MADR...
Avilable at all leadin... Chem...s & D...

... పరిమళంతో నిండిన గదిలో సిగ్గులమొగ్గ... రాధ నిలబడివుంది. "రాధా!" అంటూ దగ్గరికి తీసుకున్నాడు శేఖర్.

"నేను అదృష్టవంతురాలిని శేఖర్!" అంది అనూరాధ.

"కాదు! నిజానికి నేనే అదృష్టవంతుణ్ని!" అన్నాడు శేఖర్...

(ఈ పంథాలో ఇక్కణ్నుంచి పాఠకులు తమ ఓపిక వున్నంత నిడివైన సన్నివేశాన్ని సంభాషణ పరంపరని సృష్టించుకోవచ్చు. కానీ చివరిలో యీ క్రింది భాగం చదువుకోందే నవలకి పూర్తిన్యాయం జరిగినట్టు కాదని గ్రహించాలి.)

శేఖర్ ఆమె భుజాలచుట్టూ చెయ్యివేసి, గోడకి తగిలించిన ఫోటోదగ్గరికి తీసికెళ్లి — విప్లవ పోరాటంలో తన నిండు జీవితాన్ని బలిపెట్టుకున్న "చిన్నా" ఆత్మశాంతి కోసం మౌనంగా నిలబడ్డాడు. ఆ నవదంపతులవైపు ఆశీర్వదిస్తున్నట్లు ఆ ఫోటోమీద నుంచి పువ్వొకటి రాలి పడింది.

ఢిల్లీ సందర్శించు యాత్రికులకొక మంచి శుభ వార్త!

ఢిల్లీ విచ్చేయు విద్యార్థి, తదితర యాత్రిక బృందముల వారు, తమ ప్రయాణ సౌకర్యములను గురించి కొత్తఢిల్లీలోని "సదరన్ ట్రావెల్సు" వారిని సంప్రదించండి!

"సదరన్ ట్రావెల్సు" వారి టూరిస్టు బస్సులు, కార్లు సరసమైన రేట్లతో, ఈ క్రింది యాత్రా స్థలాలకు నిర్ణీత రోజులలో మిమ్ముల్ని సుఖంగా తీసికొని వెళ్లి వస్తాయి!

(1) మధుర—ఆగ్రా—ఫతేపూర్ సిక్రీ. (2) భాక్రానంగల్—నంగల్—చండీఘర్—సిమ్లా. (3) ముస్సోరి—హరిద్వార్—ఋషికేష్—బదరీనాద్. (4) ఢిల్లీ సందర్శన (ప్రతిరోజూ)

* కోరిన పక్షంలో "సదరన్ ట్రావెల్సు" వారు మీ భోజన, వసతి తదితర సౌకర్యములను ఏర్పాటు చేయగలరు. భారతదేశంలో ఎక్కడకయినా సరే రైళ్లలో బెర్తులు, సీట్లు రిజర్వు చేయించగలరు.

మీరు ఢిల్లీ వచ్చినప్పుడు మాత్రం — మీ సౌకర్యం కోసం "సదరన్ ట్రావెల్సు" వారిని తప్పక సంప్రదించండి! "సదరన్ ట్రావెల్సు" నమ్మకమైన "ట్రావెలు ఏజంట్లు" అని మరచి పోకండి! మీ రాకపోకలను టెలిగ్రాం లేదా ఉత్తరం లేదా ఫోను ద్వారా తెలియ పరచి సహాయం పొందండి!! (సదరన్ ట్రావెల్సు ఢిల్లీలోని ఆంధ్రుల ఏకైక వాణిజ్య సంస్థ)

SOUTHERN TRAVELS,
Gurudwara Road,
W. E. A. Karol Bagh,
NEW DELHI-5,
Phone : 564085.

NAVARANG

ఉత్తరాలు

సినిమా భాష

13—12—74 తేదీ సంచికలోని వేముల వేణు గోపాల్ గౌడు (రాయికల్) గారి లేఖ చదివాక యీ ఉత్తరం వ్రాయాలనిపించినది. 'చిల్లరదేవుళ్లు' అనే నవలను అదే పేరుతో చిత్రంగా తీయాలని జీవ భాషను కల్తీ చేయవద్దని వ్రాశారుతెలుగు చిత్ర నిర్మాతలు 95 శాతం ఆంధ్రప్రాంతంవాళ్లు. మిగిలిన 5 శాతం వారు చిత్రాలు నిర్మించినా యింతవరకు కోస్తా జిల్లాలైన గుంటూరు, కృష్ణాజిల్లాల వాడుక భాష మాత్రమే చిత్రాలలో ఉపయోగిస్తున్నారు. ...భాషకలవాటు పడిపోయిన యీ ప్రాంత ప్రజలు ...నా భాషలో నిర్మించబడే 'చిల్లర దేవుళ్ళ'ను ...యాసతో నిర్మించబడే 'స్వతంత్ర్యం వచ్చింది' ...తాలనంతగా ఆదరించలేరు. అర్థం చేసుకోనూలేరు. ...లుగు అగ్రశ్రేణి నటులు తలుచుకుంటే చిత్ర పరిశ్రమను మద్రాసునుండి తరలించి, హైదరాబాదులో ...కొల్పి తెలంగాణా వారికి కట్టబెట్టే బదులు ...విజయ... ...కు తర... చ... తెలుసు ...ఎ 'చిల్లర ...

...నా ...క విస్తృతను ... ...లోనో మద్రాసు నుండి హైదరాబాద్‌కు తరలించడం లాంటిదిగాదు చిత్ర పరిశ్రమను తరలించటమనేది.

కొత్త శివరామకృష్ణప్రసాద్ (తెనాలి)

ముఖచిత్రం

జయంతి ముఖ చిత్రంతో ఈ వారం పత్రిక అందముగ ఉన్నది. 'ఇద్దరమ్మాయిల కథ' సీరియల్ బాగానే ఉన్నది. కానీ, ఈ వారం సీరియల్‌లో 'టీన్ రహ్' అడల్ట్ పిక్చర్ అంటూ వ్రాశారు. 'దోరహా' పిక్చర్ అనుకుంటా! తీన్‌రహా పిక్చర్ వచ్చినట్లు లేదు. జి. ప్రభావతి, (పేనుమదం)

కథలు

జి. పరిమళాసోమేశ్వర్ గారి 'అహం—అనురాగం' సీరియల్ చాలా బాగుంది. చదువుతూంటే వాస్తవానికి సన్నిహితంగా ఉంది. నిజంగా ఇలాంటి కథలు ఈ రోజుల్లో అరుదు.

బికుమళ్ళ కృష్ణమూర్తి (హైదరాబాదు)

6—12—74 సంచికలో "గుర్ర్రు" కథ నన్ను హాస్యసంద్రంలో ముంచిందంటే నమ్మండి. రచయిత ఎమ్. కామేశ్వరరావు సీత పాత్రను నిరాశజీవిగా సృష్టించారు. మరోలా ఊహిస్తే మరి బావుండేది.

దర్శనం ప్రకాశరావు, (మిర్యాలగూడ.)

సుఖదాంపత్య జీవితం పొందండి



నపుంసకత్వము, శుక్ల నష్టము, శీఘ్రస్కలనము, ప్రత్యేక సుఖ వ్యాధులకు ఉత్తమ చికిత్స.

సంప్రదించండి.

డా॥ రాయ్

(Govet Regd) Sex Specialist

ఉదయం 8 నుండి 1—00 వరకు, సాయంత్రం 4 నుండి రాత్రి 9—30వరకు.

రాయ్ మెడికల్ హాల్,

గాంధినగర్, అలంకార్ టాకీస్ ఎదుట,

విజయవాడ-3, Phone : 74658.

స్థాపితం: 1964 ఫోన్: 21702

1971నుండి కోరుకొండ ప్రవేశ పరీక్షలకు అత్యంత విజయవంతముగా శిక్షణ ఇచ్చుచున్న ఏకైక విద్యాసంస్థ

నేతాజీ ట్యుటోరియల్ కాలేజీ

కొరిటపాడురోడ్డు. గుంటూరు-2

1వ తరగతినుండి మెట్రిక్, ఇంటర్ వరకు.

హాస్టల్ వసతి. మీడియం ఇంగ్లీషు, తెలుగు.

వివరములకు: ప్రిన్సిపాల్ పి.శివయ్య B·A.

సైనిక్ స్కూలు-కోరుకొండ.

1975 సెషన్‌లో VI వ క్లాసులో ప్రవేశము

...గతిలో ...వేశము...కు ... 1975 ఫిబ్రవరి 22 మరియు 23వ తేదీలలో ...బడును. బాలురు ఈ ప... తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ లేక గుర్తింప... వ్రాయవచ్చును. ఆంధ్రప్రదేశ్‌లో కోరుకొండ, ఏలూరు, గుంటూ... ...దరాబాద్, నిజామాబాద్ కేంద్రము... ఈ పరీక్షలు జరుగును. 1964 ... 1965 ... 1తే... ముందుగాను జన్మించిన బాలురు మాత్రమేఅర్హులు. ...గడ 1... ...నకు ...క్షలకు హాజరైన బాలురుకూడా ఈ పరీక్షలకు హాజరగుటకు అర్హులగు.

లభించు స్కాలర్‌షి...లు (ఎ) ఆంధ్రప్రాంతమునకు చెందిన బాలురకు రాష్ట్రప్రభుత్వము యొక్క ఉదార ఉపకారవేతనములు లభించును.

తల్లితండ్రులు వారి నెలసరి ఆదాయమునుబట్టి చెల్లించవలసిన సుమారు వార్షిక రుసుము:—

(1) రు. 0—300: రు. 25 (2) రు. 301—600: రు 350 (3) రు. 601—1000 రు. 1085 (4) రు. 1001—1600 : రు.1675 (5) మెరిట్‌స్కాలర్‌షిప్పులు (1) మొదటి ఐదు గురు బాలురకు వారితల్లిదండ్రుల ఆదాయముతో నిమిత్తం లేకుండగను (బి) రక్షణ దళములకు చెందిన (మాజీ సైనికులతో సహా) వ్యక్తుల పిల్లలకు డిఫెన్స్ మరియు యు.టి. స్కాలర్‌షిప్పులు పరిమితసంఖ్య లోనూ, కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నివాసులైన బాలురకు స్కాలర్‌షిప్‌ల లభించును. స్కాలర్‌షిప్పులు తీసుకొనే బాలురు ఎన్నికైనచో నేషనల్‌డిఫెన్స్ అకాడెమీలో చేరవలెను.

సీట్ల సంఖ్య:—సుమారు 50 షెడ్యూలు కులములు తెగల బాలురకు, రెండుపేపర్లలో ఒక్కొక్క దానిలో 25శాతంకు తగ్గకుండాను, మిగతా రెండు పేపర్లలో ఒక్కొక్కదానిలో 32 శాతంకు తగ్గకుండాను సగటున అన్ని పేపర్లలో కలుపుకొని 32 శాతంకు తగ్గకుండాను మార్కులు పొందినయెడల మెరిట్‌లిస్టులో వారుపొందిన రాంకులో నిమిత్తం లేకుండా ప్రవేశము కల్పించబడును.

ప్రాస్పెక్టసు మరియు దరకాస్తు ఫారమునకు, నమూనా ప్రశ్నపత్రములకు రు 3—00 లను మనిఆర్డరు ద్వారా ప్రిన్సిపాల్ సైనిక్‌స్కూల్ (కోరుకొండ), ఎస్. ఒ., పిన్‌కోడ్ : 531214 వారికిపంపవలెను. అందులో నమూనా ప్రశ్న పత్రములు ఇంగ్లీషులో కావలెనా లేక తెలుగులో కావలెనా అనునది స్పష్టంగా తెలియజేయవలెను. ప్రవేశ పరీక్షా విధానము ముందు నోటీసు లేకుండగనే మార్పు చేయవచ్చును. పూర్తి చేసిన దరకాస్తులు రు 5—00 లను క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరును జతపర్చి (రిజిస్ట్రేషన్ ఫీజు నిమిత్తం) ఈ స్కూలుకు 25 జనవరి 1975 లోపు అందవలెను.

ఎన్నికల్లో నిలబడతారా ? అయితే ఇది చదవండి !

(31వ పేజీ తరువాయి)

ఇ) ఎంత మాట, ఎప్పుడూ చెప్పారు కారేం ?

ఈ) ఎన్నికల తర్వాత చూద్దాం, పరేనా !

10) మీరు విత్‌డ్రా అయిపోయారని ప్రత్యర్థులు వదంతి లేవదీస్తారు. అప్పుడు మీరు

అ) ప్రచారం ముమ్మరం చేస్తారు.

ఆ) నిజంగా విత్‌డ్రా అయిపోతారు.

ఇ) ఓ రెండ్రోజులపాటు బయటికిరారు.

ఈ) ఓ ప్రత్యర్థితో ముఖాముఖి భేటీ పడతారు.

(జవాబులు ఇదే సంచికలో)

అవీ ఇవీ అన్నీ

గాయత్రి

విజయవాడ ఫిలిం సొసైటీ వారు నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా చలన చిత్రోత్సవంలో రెండవ చిత్రంగా డిసెంబరు 8న "గాయత్రి"(మలయాళం) చిత్రాన్ని ప్రదర్శించారు.

సనాతన సాంప్రదాయాలకీ, ఆధునిక భావాలకీ మధ్యజరిగే సంఘర్షణని ప్రతిబింబించే ఈ చిత్రంలో జయభారతి, రాఘవన్‌లు ముఖ్య పాత్రలని పోషించారు.

హృదయాలని కదిలించే సంఘటనలతో సహజంగా చక్కగా చిత్రీకరింపబడిన ఈ చిత్రానికి 1973జాతీయ అవార్డు వచ్చింది. నేపథ్యగాయకుడు జేసుదాసు కూడా ఈ చిత్రం ద్వారానే ఉత్తమ గాయకుడిగా 1973కి అవార్డు అందుకున్నాడు. —ఎం.

గీతా చంద్రిక

శ్రీమద్భగవద్గీతకు ఆంధ్రానువాదం. రచన శ్రీ వెనిగళ్ల పూర్ణచంద్రరావు (బి. ఎ. లిట్) 350 పేజీలు వెల 20 రూపాయలు. ప్రతులకు శ్రీమతి వెనిగళ్ల ధనలక్ష్మి, w/o వెనిగళ్ల పూర్ణచంద్రరావు, 6 వ వార్డు, రేపల్లె.

పార్వతీ సుప్రభాతం

బాలకవి శ్రీ బూర్గుల మురళీకృష్ణ విరచిత "పార్వతీ సుప్రభాతం" మా కార్యాలయం చేరింది. 16 పేజీలు గల ఈ పుస్తకం వెల 50 పైసలు. ప్రతులకు : బాలకవి శ్రీ బి. మురళీకృష్ణ హెడ్ మాస్టర్, పి. ఎస్. ఎలిమెంటరీ స్కూల్, కోడిగూడెం (వయా) లక్కవరం, ఏలూరు తాలూకా.

ఆంధ్ర ప్రదేశ్ టూరిస్ట్ గైడ్

ఆంధ్రప్రదేశ్ సంగ్రహ స్వరూపం! చరిత్ర, ప్రముఖ నగరాల విశేషాలు, చూడ స్థలాలు మున్నగు వివరాలు తీర్థయాత్ర సౌకర్యాలు గల ఆంధ్ర ప్రదేశ్ టూరిస్ట్ గైడ్ మా కార్యాలయం చేరింది. దీని సంపాదకుడు శ్రీ డి. [illegible] ప్రతులకు [illegible]

మూడు వందలు లేక నాలుగు వందలతో కుటీర పరిశ్రమ

జీవితానికి కావలసిన అత్యవసరమైన వస్తువుల ధరలు పెరుగుదల మూలంగా బీద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత [illegible] సహాయకారిగా మరోపని ప్రారంభం చేయనిదే జీవితాన్ని నెట్టుకురావడం కష్టం. [illegible] పుస్తకం [illegible] చేసి [illegible] కుటీరపరిశ్రమ [illegible] విధంగా లాభం [illegible] స్త్రీలు, పిల్లలు ఈ పరిశ్రమలను తేలికగా నడపగలరు. [illegible] రములున్నవి. పుస్తకం పేరు "[illegible] కుటీర పరిశ్రమలు" [illegible] "అన్ని చేతిపనులు" పేజీలు 4[illegible] : రూ 20/- [illegible] 20/— డిటర్జంట్ పౌడరుతో కలిపిన [illegible] 4—00

Cottage Industry (P.W.[illegible]) P.B. 1262, Ne[illegible] ed Fort and Subhash Marg. Behind Recruiting office, **DELHI** Phone: 262835.

మజాగా, హుషారుగా, కసిగా యవ్వనాన్ని జుర్రుకోండి!

కసిగా దూకవలసి వచ్చినప్పుడు చచ్చుబడిపోయి ఊరుకుంటారా ! మీ కోసం కాసుకున్న యవ్వనాన్ని జుర్రుకోండి. మీరు మాత్రం ఎందుకు వదులుకోవాలి ? వేలునొక్కితే చాలు వెండి పూత గల మెరిసే బిళ్ళలు. నేటి టానిక్ రసగుళికలు. కాలం చేజారినా, మీరు బేజారు కాకండి. ఎడతెరిపిలేకుండా, శక్తితో, నిండుగా యవ్వనంతో కులకండి.


శక్తివంతమైన జీవనానికి


ఒకాసా

హార్మో-ఫార్మా లిమిటెడ్ లండన్-బెర్లిన్ వారి ఉత్పత్తి

(పురుషుల కోసం వెండి పూత గల బిళ్ళలు) పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాల్లోనూ దొరుకుతుంది.

OKASA CO.PVT.LTD., 12K Gunbow Street, P. B. No. 396 Bombay-400001





శృంగార, హాస్య, స్టంటు భయానక వ్యంగ్య రంగు చిత్రాలను మరియు తమంత తామే కదలుచూ నాట్యము చేయు మీ అభిమాన సినీతారలను మీరు చూచి ఇతరులకు చూపించి ఆనందించండి. 4'×3' సైజు తెరపైన ఎలక్ట్రిక్ లేదా టార్చి సహాయంతో సంతలలో, ప్రదర్శనాలలో సినిమావేసి లాభార్జన చేయవచ్చు. లేదా ఇంటిలోపలనే ప్రదర్శించి బంధుమిత్రులను ఆనంద భరితులను చేయవచ్చు. సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ వెల రూ. 45/— దీనితో 65 అడుగుల ఫిలిమ్ స్క్రీను ఫిలిముల జాబితా ఉచితం (పోస్టేజి మరియు ప్యాకింగ్ ఖర్చులు రు. 8/—) ప్రత్యేకం ఇంకా అదనపు ఫిలిమ్ కావలిస్తే 65 అడుగులు వెల రు. 10/— త్వరపడండి. నేడే ఆర్డరివ్వండి.

AMERICAN HOME CINEMAS
K. Purashah Abbul Kher, DELHI-6.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna